సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com /leaderramanamurthy/
www.twitter.com /leaderramanamurthy/

ఆదివారం • 11 మార్చి 2018 । సంపుటి : 20 సంచిక : 223 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

మెగా వాక్...



స్వచ్ఛ సర్వేక్షణ్ సిటిజన్ ఫీడ్ బ్యాక్‌లో జీవీఎంసీ నెంబర్ వన్‌గా నిలిచిన సందర్భంగా అంబాసిడర్లు ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఆర్కేబీచ్‌లో "మెగా వాక్" నిర్వహించారు. కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్‌తో పాటు అంబాసిడర్లు పాల్గొన్నారు. -విశాఖపట్నం,న్యూస్‌లీడర్

సినిమా చూపిస్తారట!



జీవీఎంసీ భూములు కూడా ధారాదత్తం
నిన్న 'లూలూ' నేడు 'స్పై' సినిమా
ప్రభుత్వం అడ్డగోలు జీవో

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :
విశాఖ నగరంలోని అత్యంత ఖరీదైన భూములన్నిటినీ బడా వ్యాపారుల చేతుల్లో పెట్టే విషయంలో తెలుగుదేశం ప్రభుత్వం పరుగులు పెడుతోంది. విశాఖలో ఇప్పటి వరకూ ఒక పరిశ్రమా రాలేదు. ఒక్క ఉద్యోగం రాలేదు. కానీ పరిశ్రమల్ని తెచ్చేస్తున్నాం, ఉద్యోగాలు వచ్చేస్తున్నాయి అంటూ విస్తృత ప్రచారం చేసుకుంటున్న టీడీపీ సంపత్ వినాయక్ టెంపుల్ ఎదురుగా వున్న జీవీఎంసీ క్వార్టర్స్ స్థలం 2.70 ఎకరాలనూ చెన్నైకి చెందిన బడా వ్యాపారి చేతుల్లో పెట్టడానికి ఏకంగా జీవో విడుదల చేసేసింది. నిన్న గాక మొన్న హార్బర్ పార్క్ ఎదురుగా వున్న అత్యంత ఖరీదైన ఏ.పి.ఐ.ఐ.సికి చెందిన దాదాపు తొమ్మిది ఎకరాల భూమిని లూలూ గ్రూపునకు దారాదత్తం చేసేస్తూ నిర్ణయం తీసేసుకుంది. దీనితో ఆగకుండా పక్కనున్న సీఎంఆర్ గ్రూపు స్థలం 3.4 ఎకరాలను కూడా లూలూ గ్రూపు కావాలంటే దాన్ని కూడా బలవంతంగా లాక్కొని లూలూ గ్రూపు సీఎంఆర్ స్థలం తీసుకున్నందుకు గాను ప్రత్యామ్నాయంగా నగరంలో వున్న అత్యంత ఖరీదైన, విలువైన భూములన్నిటినీ ఇవ్వడానికి ఏర్పాట్లు జరిగిపోయాయి.

ఇక మిగిలిన ఒకే ఒక్క జీవీఎంసీ 2.7 ఎకరాల స్థలాన్ని కూడా చెన్నైకి చెందిన ఎస్.పి.ఐ సినిమాస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు గుట్టుచప్పుడు కాకుండా అప్పగించే ఏర్పాటు చేసేసింది. దీనికి ప్రభుత్వం పెట్టిన పేరేమిటంటే 'టూరిజం అభివృద్ధి ప్రాజెక్టు' ల్యాండ్ -లీజ్ కమ్ డవలప్‌మెంట్ మోడల్‌లో 33 సంవత్సరాల పాటు ఈ 2.7 ఎకరాల స్థలాన్ని ఎస్.పి.ఐ. సినిమాస్‌కు లీజ్‌కు ఇస్తుంది. ఇందులో ఫ్యామిలీ ఎంటర్‌టైన్ మెంట్ సెంటర్‌ను నిర్మిస్తారట. ఐ-మాక్స్, మల్టీఫ్లెక్స్ థియేటర్లను నెలకొల్పుతారట. ఈ మేరకు ఈ సంస్థ 2015 లోనే విశాఖలో జరిగిన ఇన్వెస్టర్ మీట్‌లో ప్రాజెక్టును సమర్పించారట. అప్పుడు జీవీఎంసీ ఈ ప్రాజెక్టుకు సంపత్ వినాయక్ టెంపుల్ వెనుక వున్న ఈ 2.70 ఎకరాల స్థలం అనువైనదని తేల్చిందట. అప్పుడు ఈ సంస్థ డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టును సమర్పించింది. అయితే భూమి విస్తీర్ణం పది ఎకరాల లోపు వున్నందువల్ల ల్యాండ్ లీజు కమ్ డెవలప్‌మెంటు కింద పరిగణించినట్టు ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వెల్లడించారు. దీనికి ఇన్‌హౌస్ కన్సల్‌టెంట్స్ కెపీఎంజీ సంస్థ ఎస్.పి.ఐ. సంస్థ ఇచ్చిన రిపోర్టును అధ్యయనం చేసి వారు ఇస్తానన్న ఆర్థిక ప్రతిపాదనను పరిశీలించి లీజు పొందడానికి వీరు తగిన వారు అని,


సంపత్‌వినాయగర్ గుడి ఎదురుగా వున్న మున్సిపల్ క్వార్టర్స్

అందువల్ల వీరిని సక్సెస్‌ఫుల్ బిడ్డర్‌గా పరిగణించి ఈ 2.70 ఎకరాల భూమిని లీజుకి అప్పగించేయొచ్చు అని కెపిఎంజి రికమెండ్ చేసింది. దీనికి అనుగుణంగా జీవీఎంసీ 2017 మే 11 వ తేదీన 747/2017 నెంబర్‌తో తీర్మానం చేసి దీనిపై ప్రభుత్వాన్ని నిర్ణయం తీసుకోమంది. ప్రభుత్వం దీనిని జాగ్రత్తగా పరిశీలించి ఎస్‌పిఐ సినిమాస్‌తో 2.70 ఎకరాల భూమి అభివృద్ధిని అగ్రిమెంట్ కావలిసిందిగా జీవీఎంసీ కమిషనర్‌కు పర్మిషన్ ఇచ్చిపారేసింది. దీని కోసం ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్.నెం.

మిగతా 2లో ▶


రొటొమ్యాక్ సంస్థలు మూత..?



ముంబై : రొటొమ్యాక్ సంస్థలు మూత పడబోతున్నాయి. బ్యాంకులకు దాదాపు రూ.4000 కోట్లు బకాయి పడిన రెండు రొటొమ్యాక్ గ్రూప్ కంపెనీలకు బ్యాంకులు ఇచ్చిన సమయం ముగియడంతో, ప్రస్తుతం ఆ కంపెనీలను దివాలా కోర్టు వేలం వేయబోతుంది. రొటొమ్యాక్ గ్రూప్ కంపెనీలు 90 రోజుల అదనపు సమయం కోరగా.. మరింత సమయం ఇచ్చేందుకు బ్యాంకులు తిరస్కరించాయి. ముందస్తు ఇచ్చిన డెడ్‌లైన్ మార్చి 19తో ముగియబోతుంది. దీంతో విక్రమ్ కొఠారికి చెందిన రొటొమ్యాక్ ఎక్స్‌పోర్ట్స్, రొటొమ్యాక్ గ్లోబల్ సంస్థలను దివాలా కోర్టు వేలం వేయబోతున్నట్టు తెలిసింది. మరో రెజుల్యూషన్ ప్లాన్ లేకపోవడంతో, ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడైంది. రొటొమ్యాక్ కంపెనీల రెజుల్యూషన్ ప్రొఫిషనల్ అనిల్ గోయల్ ఈ విషయాన్ని ధృవీకరించారు. బ్యాంకులు ముందస్తు ఇచ్చిన గడువును పొడగించడానికి తిరస్కరించినట్టు ఆయన తెలిపారు. శుక్రవారం తుది గడువు పొడిగింపుపై ఓటింగ్ కోసం సమావేశమైన క్రెడిటార్ల కమిటీ, ఈ సందర్భంగా ఏకగ్రీవంగా

మిగతా 2లో ▶

భారత్, ఫ్రాన్స్‌కు చారిత్రక
సత్సంబంధాలున్నాయి
ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్



న్యూఢిల్లీ : భారత్ పర్యటనకు విచ్చేసిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ దంపతులకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధికారిక స్వాగతం పలికారు. శనివారం ఉదయం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి కోవింద్ వారిని స్వాగతించారు. అనంతరం మెక్రాన్ త్రివిధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మెక్రాన్ మాట్లాడుతూ.. భారత్, ఫ్రాన్స్ మధ్య మంచి కెమిస్ట్రీ ఉందన్నారు. ఈ రెండు ప్రజాస్వామ్య

మిగతా 3లో ▶

వైసీపీ నుంచి ఇద్దరు రండి
మంత్రి పదవులు గ్యారెంటీ
టీడీపీ బంపరాఫర్!


- రాజ్యసభ సీట్లపై టీడీపీ కసరత్తు
- మూడు స్థానాల్లో విజయమే లక్ష్యంగా టీడీపీ పావులు
- మద్దతిస్తే మంత్రి పదవులంటూ ఆఫర్
- కనీసం ఇద్దరు ఎమ్మెల్యేలపై వల!




విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : మరో వారంలో జరిగే రాజ్యసభ ఎన్నికల్లో ఏపీలో ఎన్నిక జరిగే మూడు స్థానాల్లోనూ విజయమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు బహిరంగ బంపరాఫర్ ఇచ్చినట్టు సోషల్ మీడియాలో శనివారం ఉదయం నుంచి విస్తృతంగా ప్రచారం

మిగతా 3లో ▶

జమ్మూ కాశ్మీర్‌లో భూకంపం



శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్‌లో శనివారం ఉదయం భూమి స్వల్పంగా కంపించినట్లు భారతీయ వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తినష్టం సంభవించలేదని తెలిపారు. భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.5గా నమోదయ్యిందని, పదిమీటర్లమేర భూమి విడిపోయిందని పేర్కొన్నారు.

ఆర్‌బీఐ వడ్డీరేట్లు
పెంచొచ్చు



ముంబయి: కీలక వడ్డీరేట్లపై గతకొంత కాలంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) తటస్థ వైఖరిని కొనసాగిస్తూ వస్తోంది. ఇటీవల ఫిబ్రవరిలో జరిగిన 2017-18 ఆర్థిక సంవత్సరం చివరి ద్వైమాసిక పరపతి విధాన సమీక్షలోనూ వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచింది. అయితే 2018-19 ఆర్థిక సంవత్సరంలో జరగబోయే సమీక్షల్లో వడ్డీ రేటును 0.25శాతం పెంచే అవకాశముందట. ద్రవ్యోల్బణ భయాలు, ద్రవ్యలోటు పెరగడం వల్లే వడ్డీ రేట్లు పెరిగే అవకాశాలున్నాయని కేర్ రేటింగ్స్ అనే సంస్థ తాజాగా విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. చమురు ధరలు, ఇంటి అద్దెలు పెరగడం తదితర కారణాల వల్ల ద్రవ్యోల్బణం

మిగతా 2లో ▶

బాబోయ్...విజయనగరం



- కమిషనర్‌గా వచ్చేందుకు అధికారులు వెనకడుగు
- గ్రేడ్ పెరిగినా.... ఫలితం లేదు
- నత్తనడకన విజయనగరాభివృద్ధి
- పట్టించుకోని నేతలు

విజయనగరం, న్యూస్‌లీడర్: పేరుగొప్ప.. ఊరుదిబ్బ అన్న చందంగా తయారైంది విజయనగరం పురపాలక సంఘం పరిస్థితి. పేరుకి ఇది సెలక్షన్ గ్రేడ్ పురపాలక సంఘమైనా ఇంతవరకు పూర్తిస్థాయి కమిషనర్ కొనసాగని దుస్థితి నెలకొంది. విశేషం ఏమిటంటే ఒకసారి నగరపాలక సంస్థగా పదోన్నతి పొందినప్పటికీ మరుక్షణంలోనే పురపాలక సంఘంగా స్థాయిని దించేసుకున్న చరిత్రకూడా ఈ పురపాలక

మిగతా 2లో ▶

జగమేమాయ!


కేంద్రంతో పూర్తిగా తెగతెంపులు చేసుకోకుండా మనం ఏం చెప్పినా జనం నమ్మరు..!

16 నుంచి
థియేటర్లకు తాళం



(ప్రత్యేక ప్రతినిధి)
ఈ నెల 16వ తేదీ నుంచి తమిళనాడులోని అన్ని థియేటర్లలో ప్రదర్శనలను నిలిపివేయనున్నట్లు థియేటర్ల యాజమాన్యం వెల్లడించింది. ఇప్పటికే దక్షిణాది నిర్మాతలకు డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్‌కు మధ్య రేట్లు తగ్గించాలన్న విషయంపై చర్చలు విఫలం కావడంతో మార్చి ఒకటవ తేదీ నుంచి కొత్త చిత్రాల విడుదలను విడుదలను నిలిపేశారు. ఈ వ్యవహారంలో తెలుగు చిత్ర నిర్మాతలకు, డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్లకు మధ్య బుధవారం

మిగతా 2లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | ఆదివారం 11-3-2018 | Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | **5% GST EXTRA**

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKN'S TRANSMIT SERVICES
Opp. Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3.
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)
11377 8/3-7/4

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొంటబడును.
7799 22 3300
11137 11/2 - 11/8

GENERAL

LOANS..LOANS
వ్యాపారం/చదువు/పెళ్లి అవసరాలకు 5 Crores వరకు House/Flat/ Vuda Sites పై Mortgage Loans. House/Flat/Site కొనుగోలు కొరకు Loans. Income tax లేనివారు Cibil Problem వున్నవారు కూడా సం॥
91330 19488
11334 10/2 - 13/3

WANTED

WANTED
Freshers or 1 Year Experience Male/Female Nurses to Work in Hospitals
9394745566, 9396745566
11352 20/2-22/3

ఉద్యోగావకాశాలు
బ్యాంకుకు సంబంధించిన ఆఫీసులో పార్ట్ /ఫుల్ టైం పనిచేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం 10 వేలు నుండి బస్ పాస్+మొబైల్ బిల్
8142485443, 8919992357
11354 21/2-23/3

కావలెను
తెలుగులో ధారాళంగా మాట్లాడే 10వ తరగతి చదివిన అమ్మాయిలు 22 సం॥లోపు ఉన్నవారు ఆఫీసు అసిస్టెంట్‌గా (IBL హోమ్ లోన్స్) పనిచేయుటకు కావలెను.
77939 03320
11374 7/3 - 14/3

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫీ
సెంట్రల్ ఏసి
హోటల్ ఆరిటులుకు ఎస్ ఎదురు
ఎన్.ఎడి. జంక్షన్, వైజాగ్.
అతితక్కువ రేట్లకే క్యాటరింగ్ & హోస్టల్స్ ఫంక్షన్లకు పూర్తి సప్లయ్. హోటల్‌లో రూ. 79/-కే 30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970
11338 11/2 - 11/8

BUSINESS OFFER
ఇంటి వద్ద ఉంటూ ఎలాంటి మెషనరీ లేకుండా ఆడ, మగవాళ్ళు పవర్‌గార్డ్స్ తయారు చేయండి. మెటీరియల్ మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నెలకు అధిక ఆదాయం.
99896 83543
11055 16/2 - 19/3

FINANCE
Finance without Security Loans upto 2crors for industries Service units, Business, Subsidy, c.g.t.m.s.e Scheme samacharam available.
94904 71441
11088 7/3 - 14/3

FOR SALE
Jupiter Brand (ISO-900-2008) Valves. For Water Works, Oil Steam Pulp & Chemical (500mm - 2000mm).
98313 65992
Lakshmana Rao
11087 7/3 - 14/3

WANTED
- PERSONAL ASSISTANT
- CASHIER
- PHOTO GRAPHER
- DESIGNER
- OFFICE ASSISTANT

93942 93547
11090 9/3-16/3

WANTED
OFFICE ASSISTANT
with Computer Knowledge.
Qua: Inter, Age: 18 to 25.
Salary : Rs.6600/-
Hi-NICS COMPUTERS
Dondaparthy Jn. VSP
0891-6661998
11084 7/3 - 14/3

కావలెను
ప్రముఖ లిమిటెడ్ కంపెనీలో చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అక్కయ్యపాలెం, ఎంవిపి కాలనీ, ద్వారకానగర్, సీతమ్మధార, హెచ్‌బి కాలనీ, సిరిపురం జం., పోర్ట్. 8 గంటల డ్యూటీ. జీతం ఆకర్షణీయం.
85220 95122
11506 8/3 - 15/3

కావలెను
త్వరలో ప్రారంభంకానున్న జ్యూయలర్ షాపులో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను.
98660 58809
99514 13821
11378 8/3 - 16/3

BUSINESS OFFER
MLM లీడర్స్‌కు ఆహ్వానం
కేవలం రూ.1500/-లతో
గోవా యాత్ర
మరియు ప్రతి రోజూ రూ.400/- నుండి రూ.3000/- ఇక్కడ రూ.9000/- వరకు సంపాదించుకునే అవకాశం.
www.infitourism.com
85005 09034, 77992 19789
11089 9/3 - 24/3

FLAT FOR SALE
2nd Floor 910 Sft
Reasonable Price
D.No. 53-20-17/3
Maddilapalem Area
Visakhapatnam.
99129 06088
11441 9/3-16/3

TO-LET
కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా Medall ప్రక్కన 8500 Sft 4 ఫ్లోర్లు మొత్తంగాను, విడివిడిగా గాని అద్దెకు ఇవ్వబడును.
Hospitals, Banks, Offices, Lodges & Any Others
98485 62223
92995 55565
11439 8/3 - 15/3

BUSINESS OFFER
New Launching Company
కొరకు MLM లీడర్లు/మార్కెటింగ్ వారికి ఆహ్వానం. కేవలం రూ.750/- లతో ప్రతిరోజు రూ.2000/- వరకు సంపాదించుకునే అవకాశం.
99120 55087
95050 83297
11083 7/3 - 14/3

WANTED
OFFICE BOY
Qua: 10th Pass/Fail,
Age: 18 to 21 Years.
Salary : Rs.5100/-
Hi-NICS COMPUTERS
Dondaparthy Jn. VSP
0891-6661998
11085 7/3 - 14/3

WANTED
ACCOUNTANT
with fully Computer Knowledge
Qlf : Inter (CEC) / B.Com
Age : 20 to 30 yrs. (M/F)
48-1-30/A, Nr. Reddy Hospital, Ramatalkies, Vizag.
8142147666, 9246666179
11370 4/3 - 11/3

కావలెను
ప్రముఖ విద్యా సంస్థలో పనిచేయుటకు PRO's, TELECALLERS RECEIPTIONISTS కావలెను.
Salary upto Rs. 20,000/-
గాజువాక, విశాఖపట్నం.
7799770103, 7799770104
11371 4/3 - 11/3

పార్లర్ స్టాఫ్ కావలెను
పార్లర్‌లో పనిచేయుటకు స్టాఫ్ కావలెను.
- క్యాషియర్ • స్టాల్ బోయ్స్
- వంట మాస్టర్ • క్లీనర్స్

94405 55623
11086 7/3 - 14/3

OLD AC BUYING
More Value any old A/C 4000 to 5000 below 5 years A/C 6000 TO 12000 any Un Condition A/C 2500/- to 3000/- Towers A/C Package A/C Units buying only.
95509 53369
11380 9/3 - 10/4

TO-LET
PVJR గెస్ట్ హౌస్ బిల్డింగ్ నందు 2 ఫ్లోర్లు (15X90) స్కూలు బిల్డింగ్‌కు అనుకూలం. అన్ని సౌకర్యాలతో అద్దెకు ఇవ్వబడును.
98496 90327
80085 40434
11435 5/3 - 12/3

BUSINESS OFFER
Commodity మార్కెట్‌లో పెట్టుబడి పెట్టి మీ పెట్టుబడి పై 15% {20% ప్రతి నెల సంపాదించుకునే అవకాశం. మినిమం పెట్టుబడి 5000/-
1. FreeTrading A/c with Mobile App
2. FreeTrading & Training
3. 100% Gaurented Returns.
70363 99399
63011 82606
11373 06/03-07/04

బెస్ట్ ప్రైస్ ప్రింటర్స్
- 1000 విజిటింగ్ కార్డ్స్ (వాటర్ ప్రూఫ్) - 600/-
- 2000 పాంప్లెట్స్ - 650/-
- 10 బిల్ బుక్స్(+1)-800/-
- 10 లెటర్ ప్యాడ్స్ - 850/-
- మగ్ ఫొటో ప్రింటింగ్ - 150/-
- టీ - షర్ట్ ఫొటో ప్రింటింగ్ - 175/-
- ఫ్లెక్స్, బ్యానర్ - అడుగు -10/-
- 32 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోస్ - 50/-
- ఫొటో షాప్ & పేజ్‌మేకర్ డిజైనింగ్స్ - 50/- నుండి

దాబాగార్డెన్స్ సూపర్ మార్కెట్ దగ్గరలో, అక్కయ్యపాలెం మెయిన్ రోడ్
7661919418, 8247527348
11375 7/3 - 14/3

అనుభవం గల **వంట మాస్టర్లు, హెల్పర్స్, క్లీనర్స్ కావలెను**
Real DEEPAK PUNJABI DHABA A/C
హోటల్ మేఘాలయ ఎదురుగా, ఆశీల్‌మెట్ట, వైజాగ్.
93931 09246
0891 - 2743637
00000 5/3 - 12/3

కావలెను
అక్కయ్యపాలెంలో గల ఆఫీసు నందు పనిచేయుటకు హెల్పర్స్ - 2 ఆటో డ్రైవర్లు కావలెను.
9246612502, 0891-2532279
11377 8/3 - 15/3

డ్రైవర్లు కావలెను
OLA & UBER
ట్యాక్సీ నడుపుటకు బ్యాడ్జి కలిగి అనుభవం గల డ్రైవర్లు వెంటనే కావలెను. జీతం : రూ. 12,000/-
99662 25019, 9160332909
11080 5/3 - 12/3

EDUCATION

బ్యాంక్ గోల్డ్ లోన్స్
- అకౌంట్ అవసరం లేదు
- అత్యధిక గ్రాము రేటు, అతి తక్కువ వడ్డీ.
- మీ బంగారు ఆభరణాలను ఇతర సంస్థల నుండి ఉచితంగా బదిలీ చేయబడును

97041 91234
11076 2/3-17/3

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
{T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759
11136 11/2 - 12/3

సమ్మర్ స్పెషల్ యాత్రలు
20-8-18 : శ్రీలంక
6 రోజులు టిక్కెట్టు రూ.38,500
28-3-18 : ముక్తినాథ్
10 రోజులు.. టిక్కెట్టు రూ.23,500
01-6-18 : 1st Batch
18-6-18 : 2nd Batch
బదరీనాథ్, కేదారనాథ్, గంగోత్రి, యమునోత్రి, అమృతసర్, ఢిల్లీ. టిక్కెట్టు రూ.18,500
మా తదుపరి యాత్రలు
అమర్‌నాథ్, 12 జ్యోతిర్లింగాల యాత్ర సింగపూర్, మలేషియా యాత్ర
ఏ యాత్రకైనా మమ్మల్ని సంప్రదించండి
కొంతాల సూర్యేశ్వరరావు
అయ్యప్ప టూర్స్ & ట్రావెల్స్
NAD కొత్త రోడ్డు, అన్నపూర్ణ వెనుక, కుంచా రోడ్డు, విశాఖ
93931 29281
ఆఫీస్ స్టాఫ్ కావలెను
11081 7/3 - 14/3

కావలెను
మల్టీ కలర్ ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
93485 50909

పార్ట్ టైం /ఫుల్‌టైం జాబ్స్
ప్రముఖ హోటల్స్, మాల్స్, హాస్పిటల్స్, ఇండస్ట్రీస్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్, డ్రైవర్స్ & మ్యాన్ పవర్ M/F కావలెను.
చదువుతో పనిలేదు.
98481 35331
98487 82255
11079 5/3 - 12/3

లీడర్
చదవండి ! చదివించండి!!

సమ్మర్ కోర్సులు
- బ్యూటిషియన్
- ఫ్యాషన్ డిజైనింగ్ • టైలరింగ్
- హోటల్ మేనేజ్‌మెంట్
- ప్రీ-ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ (మాంటిస్సోరి)
- ఎమ్.ఎస్.ఆఫీస్
- కంప్యూటర్ హార్డ్‌వేర్

DTP & Photoshop
Tally-ERP 9 C,C++
- సెల్ రిపేరింగ్

RAJIVE INSTITUTE
94403 01948
11505 6/3 - 13/3

హోమియో
దగ్గు, కఫం, గ్యాస్ట్రిక్, షుగర్, బి.పి., ఉబ్బసం, థైరాయిడ్, పక్షవాతం, మొలలు, ఆస్తమా, గర్భకోశ, మానసిక, శారీరక వ్యాధులు, ఎలర్జీ, ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు...
హోమియో క్లినిక్
డా. మోటూరి శ్రీరామమూర్తి MD
వారసూరి మెజిక్స్, 2వ లైను, ద్వారకానగర్, విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్కువ ఖర్చుతో వైద్యం

మద్యపానం మానేయడం ఎలా?
బరువు పెరగడానికి / తగ్గడానికి
షుగర్, ఆస్తమా, గ్యాస్, జాయింట్ పెయిన్స్‌కు మందులు
- విశాఖపట్నం : హోటల్ దాక్షాయని, చావులమదుం జంక్షన్, రైల్వే స్టేషన్ రోడ్, ప్రతినెల 5,19 తేదీల్లో
- రాజమండ్రి : మెట్రో ఆర్ట్స్, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రతినెల 3,17 తేదీల్లో
- కాకినాడ : శ్రీ రామప్ప లాడ్జి, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రతినెల 4,18 తేదీల్లో

ఆదివారం / పండగ శెలవులో కూడా మందులు అమ్మబడును
11438 7/3 - 14/3

10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768 8121527999
11432 02/3 -17/3

NEW BATCH
RRB, GROUP-D, LOCO PILOT ARMY, NAVY, AIRFORCE
Excellent Coaching
Experienced Faculty
HARI COLLEGE
PML Complex 3rd Floor
NAD Jn. VIZAG-27
98483 17625
90000 90431
0891- 2571674
Hostel available
11346 17/2-18/3

ఆర్యవైశ్య యువజన సంఘం
వధూ వరుల పరిచయ మహా వేదిక
తేదీ : 1-4-2018 ఆదివారం
వేదిక : కళాభారతి ఎ.సి ఆడిటోరియం
మద్దిలపాలెం, విశాఖపట్నం
వివరాలకు సంప్రదించండి :
92468 00766
93931 02766
92475 87818
94401 02899
11082 7/3-22/3

కడియం వారి గోదావరి ఫ్లవర్ డెకరేటర్స్
ఇప్పుడు విశాఖలో ప్రారంభం.
వివాహాది శుభకార్యాములకు ఫ్లవర్ డెకరేషన్స్ తక్కువ రేట్లకే చేయబడును.
సాయిబాబా గుడి దగ్గర ప్రశాంతి నగర్ గోపాలపట్నం, వైజాగ్.
96523 63237
90102 21228
11082 07/03-22/03

VIVO healthcare
SKILLING INDIA TO SAVE LIVES
ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
100% స్కాలర్‌షిప్
మైనార్టీ యువతకు
కోర్సుల వివరాలు :
ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్
డయాలసిస్ టెక్నీషియన్
ఫ్లేబోటోమీ టెక్నీషియన్
డెంటల్ అసిస్టెంట్
జనరల్ డ్యూటీ అసిస్టెంట్
Call : 90150 46000
ద్వారకానగర్, విశాఖపట్నం
11078 5/3 - 12/3

FACULTY-TEACHERS
Ladies/Gents (Freshers also) to Teach Maths,Phy, Chem, Bio, Accounts, for 10th, Inter, Polycet Entrance.
Sal : 6-10k. Work at VSP, MDP,NAD, GPT, GAJUWAKA, Etc..
WhatsApp or Call
73968 28244
11379 8/3 - 15/3

ఆర్‌బీఐ వడ్డీరేట్లు పెంచొచ్చు

(మొదటిపేజీ తరువాయి)

పెరుగుతుందని ఆర్‌బీఐ అంచనా వేస్తోంది. 2018-19 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలో ద్రవ్యోల్బణం 5.1శాతం నుంచి 5.6శాతం వరకు పెరిగే అవకాశముందని భావిస్తోంది. ఆ తర్వాత తగ్గే సూచనలు కన్పిస్తున్నాయని ఇటీవల జరిగిన సమీక్షలో పేర్కొంది. ఇదే సమయంలో ద్రవ్యలోటు కూడా పెరగడంతో వడ్డీ రేట్లను పెంచక తప్పదని నివేదిక చెబుతోంది. '2018లో రెపో రేటును 0.25శాతం పెంచే అవకాశముంది. ప్రస్తుతం ఇది 6శాతంగా ఉంది' అని నివేదిక వెల్లడించింది. 2018-19 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆర్‌బీఐ తొలి ద్వైమాసిక పరపతి విధాన కమిటీ సమావేశాలు ఏప్రిల్ 4-5న జరగనున్నాయి.

రొటొమ్యాక్ సంస్థలు మూత..?

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయం తీసుకున్నట్టు ఓ ఎగ్జిక్యూటివ్ చెప్పారు. కొన్ని రోజుల క్రితమే రుణాల డిఫాల్ట్ కేసులో రొటొమ్యాక్ యజమాని విక్రమ్ కొఠారి, ఆయన కుమారుడు రాహుల్ కొఠారిలను సీబీఐ అరెస్ట్ చేసింది. వీరు విచారణకు సహకరించకపోవడంతోనే, అరెస్ట్ చేసినట్టు సీబీఐ అధికారులు తెలిపారు. బ్యాంకు ఆఫ్ ఇండియా, బ్యాంకు ఆఫ్ బరోడా, ఓరియంటల్ బ్యాంకు ఆఫ్ కామర్స్, అలహాబాద్ బ్యాంకు, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్రలకు రొటొమ్యాక్ గ్రూప్ కంపెనీలు దాదాపు రూ.4000 కోట్లు బకాయి పడిన సంగతి తెలిసిందే. భారీ స్థాయిలో రుణాలు తీసుకుని స్వప్రయోజనాల కోసం దారి మళ్లించినట్లు సీబీఐ గుర్తించింది. బ్యాంకు ఆఫ్ బరోడా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొఠారిపై సీబీఐ తొలుత ఈ కేసు నమోదుచేసింది. రొటొమ్యాక్ సంస్థలకు బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 754.77 కోట్లు, బ్యాంక్ ఆఫ్ బరోడా రూ. 456.63 కోట్లు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 771.07 కోట్లు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 458.95 కోట్లు, అలహాబాద్ బ్యాంకు రూ. 330.68 కోట్లు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర రూ. 49.82 కోట్లు, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ రూ. 97.47 కోట్ల రుణాలిచ్చాయి.

16 నుంచి థియేటర్లకు తాళం

(మొదటిపేజీ తరువాయి)

జరిగిన చర్చలు సఫలమయ్యాయి. దీంతో అక్కడి నిర్మాతలు కొత్త సినిమాల రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. అయితే తమిళ నిర్మాతలు మాత్రం సమ్మె కొనసాగిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గురువారం తమిళనాడు థియేటర్ల సంఘం నిర్వాహకులు చెన్నైలోని రోహిణి థియేటర్‌లో అత్యవసర సమావేశం నిర్వహించారు. సంఘం కార్యదర్శి పన్నీర్‌సెల్వం నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమైన నిర్ణయాలను తీసుకు న్నారు. ప్రభుత్వం థియేటర్ల యాజ మాన్యానికి ఇచ్చిన హామీలను వారంలోగా నెరవేర్చాలని లేనిపక్షంలో ఈ నెల 16వ తేదీ నుంచి ప్రదర్శనలను నిలిపేయనున్నట్లు పేర్కొన్నారు.

బాబోయ్.. విజయనగరం

(మొదటిపేజీ తరువాయి)

సంఘానికే దక్కుతుంది. ప్రస్తుతం ఉన్న మున్సిపల్ కమిషనర్ రవీంద్రకు బదిలీ అయ్యింది. ఆయన బాధ్యతలు స్వీకరించి పట్టుమని నెలరోజులు కూడా పూర్తికాలేదు. రవీంద్రకు బదిలీ అయినప్పటికీ విజయనగరానికి మాత్రం కొత్త కమిషనర్ నియామకం జరగలేదు.

కమిషనర్ శాపం..

విజయనగరం పురపాలక సంఘానికి కమిషనర్ నియామకమే ఒక శాపంలా పరిణమించింది. అదేమి విచిత్రమోగాని ప్రారంభం నుంచి ఈ పురపాలక సంఘానికి కమిషనర్ పూర్తిస్థాయిలో పనిచేయలేకపోతున్నారు. జిల్లా కేంద్రమైన విజయనగరం పట్టణం అంతకంతకూ విస్తరిస్తోంది. ప్రస్తుతం విజయనగరం పట్టణ జనాభా 3లక్షలకు పైబడి ఉంటే ప్రతీరోజూ ఇక్కడకు వచ్చివెళ్లే జనాభా మరో 50వేలకు పైమాటే. విజయనగరం పురపాలక సంఘం ఆదాయం కూడా ఇబ్బడిముబ్బడిగా పెరిగి 25 కోట్లకు పైబడి చేరింది. ఆదాయ రీత్యా, జనాభా ప్రాతిపదికన చూసుకుంటే పట్టణం పరిధి విస్తృతమైంది. ఈ కారణంగానే పట్టణ సమీప ప్రాంతాలను కలిపి నగరపాలక సంస్థగా చేసేందుకు నిర్ణయించారు. నగరపాలక సంస్థగా కూడా ప్రకటించారు. కానీ కొన్ని రాజకీయ కారణాల వలన అప్పటికప్పుడు మళ్లీ స్థాయిని దించి పురపాలక సంఘంగానే కొనసాగిస్తున్నారు. ప్రారంభంలో పూర్తిస్థాయి కమిషనర్లుగా పనిచేసిన వారిని వేళ్లపై లెక్కించవచ్చు. కానీ ఇటీవల కాలంలో విజయనగరం పురపాలక సంఘానికి పూర్తిస్థాయి కమిషనర్ లభ్యంకావడం లేదు. కమిషనర్‌గా వర్మ పనిచేసి వెళ్లిపోయిన తరువాత వచ్చిన కమిషనర్లు అందరూ ఏదో కొద్దిరోజులు కాల క్షేపం చేసారేగాని మన స్ఫూర్తిగా కొన సాగలేదు. అసలు పురపాలక సంఘం పరిధిలో కమిషనర్ పదవి ఖాళీ అయ్యిందంటే చాలు ఎవరొస్తారో తెలియని అగమ్యగోచర పరిస్థితి నెలకొంది.

బాబోయ్ విజయనగరమా!

అయితే విజయనగరానికి కమిషనర్‌గా ఎవరిని నియమించినప్పటికీ వచ్చేందుకు సుముఖత చూపడం లేదు. కొత్తవారు వచ్చేంతవరకు సహాయక కమిషనరే అధనపు బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. విజయనగరం పురపాలక సంఘంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులే ఇందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. సాధారణంగా ఎక్కడైనా అధికార పక్షానికి ఇతర పార్టీవారు విపక్షంగా ఉంటారు. కానీ ఇక్కడ మాత్రం అధికార పక్షంలోనే ఒక వర్గం విపక్ష పాత్రను పోషిస్తుంటుంది. అదేవిధంగా పట్టణం పరిధిలో పనుల విషయంలో కూడా అధికార పక్షానికి, అధికార పక్షంలోని విపక్షానికి అసలు పొసగదు. మధ్యలో అధికారుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతుంటుంది. అడుగుముందుకు వేయలేరు. ఇందుకే ఏ ఒక్కరు కూడా విజయనగరం పురపాలక సంఘానికి కమిషనర్‌గా పనిచేయడానికి చొరవచూపరు. ఇటీవల బదిలీ అయిన రవీంద్ర కూడా చాలా రోజుల తరువాతే కమిషనర్‌గా బాధ్యతలను స్వీకరించారు. ఏడాది క్రిందటే రవీంద్రని విజయనగరం కమిషనర్‌గా నియమించినప్పటికీ ఆయన ఇక్కడకు వచ్చేందుకు ఆశక్తి చూపించలేదు. విజయనగరానికి రాకుండా ఉండేందుకు విశ్వప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో వచ్చి నాలుగు రోజులు మమ అనిపించి చివరికి బదిలీపై వెళ్లిపోయారు.

కేంద్రమంత్రి ఉన్నా...!

విజయనగరం జిల్లాకి ఒక ప్రత్యేకత ఉంది. జిల్లాలో నాలుగు పురపాలక సంఘాలు ఉన్నా జిల్లా కేంద్రమైన విజయనగరానికి ఆ ప్రత్యేకత కనిపిస్తుంది. సెలక్షన్ గ్రేడ్ పురపాలక సంఘంగా కొనసాగుతున్న విజయనగరానికి ప్రాతినిధ్యం వహిస్తున్న లోక్‌సభ సభ్యులు పి.అశోక్‌గజపతిరాజు మొన్నటి వరకు కేంద్ర మంత్రిగా కొనసాగారు. మరోవైపు బొబ్బిలి ఎమ్మెల్యే సుజయ్‌కృష్ణ రంగారావు రాష్ట్రమంత్రివర్గంలో ఉన్నారు. అయినప్పటికి కూడా జిల్లా కేంద్రానికి సంబంధించి ఒక సమర్ధవంతమైన కమిషనర్‌ను పూర్తిస్థాయిలో రప్పించుకోలేని దుస్థితి నెలకొంది. విజయనగరం నియోజకవర్గం పరిధిలో మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్యే, ఎంపీ పరిస్థితి ఎవరికి వారే ఎమునాతీరే అన్న చందంగా ఉండడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. పురపాలనలో రాజకీయాలుంటే విజయనగరం నియోజకవర్గంలో వేరే రాజకీయాలున్నాయి. ఈ రాజకీయాలే పురపాలక సంఘానికి శాపంలా పరిణమించాయి.

ఇదేమి చోద్యం..

పట్టణం పరిధిలో ఇప్పుడిప్పుడే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. నిన్నమొన్నటి వరకు పురపాలకవర్గం నిద్రనటించింది. పట్టణ పరిస్థితిని పట్టించుకోవడం మానేసింది. ఇటీవల కాలంలో కేంద్రమంత్రి చొరవతో పురపాలకవర్గంలో చలనం వచ్చింది. పట్టణంలోని ప్రధాన రహదారుల విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పరిస్థితుల్లో ఉన్న కమిషనర్ బదిలీ అయిపోవడం, కొత్త కమిషనర్‌ను నియమించకపోవడం తప్పనిసరిగా పురపాలనపై ప్రభావం చూపిస్తుంది. మరోవైపు వేసవికాలం ప్రారంభమైంది. ఇంతవరకు నీటిఎద్దడి నివారణపై ముందస్తు ప్రణాళిక ఏదీ లేదు. అసలు దాని గురించిన ఆలోచనే అటు పురపాలకులకు, అధికారులకు ఉన్నట్లు కనిపించదు. పులిమీద పుట్రలా ఈ పరిస్థితుల్లో కమిషనర్‌ను బదిలీ చేయడం పట్టణానికి శాపమనే చెప్పక తప్పదు.

సినిమా చూపిస్తారట !

(మొదటిపేజీ తరువాయి)

93ని 2018 మార్చి 8వ తేదీన విడుదల చేసేసింది. అభివృద్ధి అంటే మాల్స్, థియేటర్లు కడితే సరిపోతుందని ప్రభుత్వం భావించడం సిగ్గు చేటుగా ప్రజలు భావిస్తున్నారు. నగరంలో అత్యధిక సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించే సంస్థల్ని నెలకొల్పడానికి ఈ విలువైన భూముల్ని వినియోగిస్తే ప్రజలు సంతోషించేవారు. కానీ ఇప్పటికే అన్ని విధాలా నష్టపోయిన విశాఖ కేవలం ప్రధాన రోడ్లు శుభ్రంగా వున్నాయన్న విషయంలో మాత్రమే సంతోషంగా వుంది. ఆర్నెళ్ళ కొకసారి రోడ్లుకిరువైపులా రంగులు వేయడం తప్ప ప్రభుత్వం విశాఖకు చేసిందేమీ లేదన్న అభిప్రాయంతో విశాఖ ప్రజలున్నారు. ఇటువంటి సమయంలో లూలూ కోసం సగం విశాఖని, ఎస్‌పిఐ కోసం మిగిలిన భూమిని ధారాదత్తం చేయడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.

స్థలం ఖరీదు 650 కోట్లు.. అద్దెమాత్రం ఏడాదికి 4కోట్లు

సంపత్ వినాయక టెంపుల్ ఎదురుగా వున్న జీవీఎంసీ క్వార్టర్స్ స్థలం 2.7 ఎకరాల దాదాపు 650 కోట్ల రూపాయల విలువ ఉంటుంది. ప్రభుత్వ రిజిష్ట్రేషన్ విలువ చదరపు అడుగుకు 50వేల రూపాయలుంటుంది. అంటే మొత్తం స్థలం 13,184 అడుగులు. దీన్ని బట్టి స్థలం విలువ 650కోట్ల రూపాయలకు పైబడే ఉంటుంది. కానీ దీనికి అద్దెను మాత్రం ఏడాదికి 4కోట్ల 28 లక్షల రూపాయలుగా నిర్ణయించారు. నిబంధనల ప్రకారం స్థలం విలువలో పదిశాతం అద్దెగా వసూలు చేయాలి. అలా అయితే దాదాపు 65కోట్ల రూపాయలు ఏడాదికి చెల్లించాలి. 33 ఏళ్లపాటు వర్తించే లీజుకుగాను ఏడాదికి 5శాతం అద్దె మాత్రం పెరుగుతోంది. అయితే ఇక్కడ మరో గమ్మత్తు ఈ ప్రాజెక్టు అమలు పరచడానికి అయ్యే ప్రాథమిక ఖర్చులన్నీ టూరిజం కార్పొరేషన్ భరించాలి. ఇందులో 3 నక్షత్రాల హోటల్‌ని నిర్మించాలని అందులో 150 గదులను మార్కెట్ డిమాండ్‌ను బట్టి ఎప్పుడైనా నిర్మించుకోవచ్చు.

TODAY CLASSIFIEDS

LOANS..LOANS
గృహ, కమర్షియల్ బిల్డింగ్ కొనుట లేదా నిర్మించుట లేదా తనఖాపై , స్థలం, పొలం తనఖాపై, టేకోవర్+టాపాప్, ఇండస్ట్రీస్, ప్రాజెక్ట్స్, స్కూల్స్, హాస్పటల్స్, OD, లిక్విడేషన్ ఏదైనా upto 5cr Cibil Problem ఉన్నా ITR లేకున్నా సంప్రదించండి.
79890 77965
11091 10/3 - 11/4

WANTED
బోయ్స్ హాస్టల్ లో వంట పనిచేయుటకు భార్యాభర్తలు కావలెను. తెలుగు మాట్లాడే వారు ప్రాధాన్యం. ఉచిత వసతి+భోజన సదుపాయం కలదు. ఆసక్తిగలవారు సంప్రదించండి.
99498 30230
95733 16975
11443 10/3 - 17/3

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం సిటీ

16 నుంచి గృహిణులకు స్పోకెన్ ఇంగ్లీష్‌లో ఉచిత శిక్షణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ఈ నెల 16నుంచి మే నెల 16వరకు స్పోకెన్ ఇంగ్లీష్‌లో గృహిణులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు గృహిణి స్పోకెన్ ఇంగ్లీష్ స్వచ్ఛంద సంస్థ సేవా వ్యవస్థాపకులు డి.మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. రామాటాకీస్ సమీపంలో గల రెడ్డి ఆస్పత్రి ఎదురుగా గల తమ సంస్థ కార్యాలయంలో శిక్షణ ఇవ్వబడునని ఆయన అన్నారు. మరిన్ని వివరాలకు 8019388999 నెంబర్‌కు సంప్రదించ వచ్చని ఆయన కోరారు

సావిత్రి బాయ్ పూలే స్ఫూర్తితోనే మహిళాభ్యుదయం

వైసీపీ నగర అధ్యక్షుడు మళ్ళ జయప్రసాద్



సావిత్రిభాయ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మళ్ల, తైనాల

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: మహిళలలో చైతన్యం, అభివృద్ధి సావిత్రిభాయ్ పూలే స్ఫూర్తితోనే సాధ్యపడిందని వైసీపీ నగర అధ్యక్షుడు మళ్ళ విజయప్రసాద్ తెలిపారు. శనివారం మద్దిలపాలెం వైసీపీ ప్రధాన కార్యాలయంలో సావిత్రి భాయ్ పూలే 121 వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిభాయ్ పూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలని, తొలిసారిగా బాలికల కోసం ఆమె ప్రత్యేక పాఠశాలను నెలకొల్పేరన్నారు. తన భర్త జ్యోతిరావుపూలే చనిపోయినపుడు చితికి నిప్పుపెట్టిన తొలిమహిళ అన్నారు. వితంతు వివాహాలని బ్రిటీష్ ప్రభుత్వం చట్టంగా చేశారంటే ఈమె కృషి ఫలితమేనన్నా రు. అనాద మహిళలు అన్యాయంగా గర్భం దాలిస్తే వారు కన్న శిశువుల కోసం ఆరోజుల్లోనే తొలిసారిగా ఆశ్రమం నిర్మించారని తెలిపారు. ప్లేగువ్యాధి ప్రభలి దేశం అల్లకల్లోలం అవుతుంటే ఎందరో వ్యాధి గ్రస్తులను ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించి చివరకు అదే ప్లేగు వ్యాధితో మరణించారని ఆమె గొప్పతనాన్ని వివరించారు. వైసీపీ నగర బీసీ సెల్ అధ్యక్షుడు కెఆర్ పాత్రుడు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో వైసీపీ శ్రేణులు తైనాల విజయ్‌కుమార్, కోలా గురువులు, వంశీకృష్ణా శ్రీనివాస్‌యాదవ్, సత్తి రామకృష్ణారెడ్డి, శ్రీదేవి వర్మ, గరికిన గౌరి, బోని శివరామకృష్ణ, జాన్‌వెస్లీ, నదింపల్లి కృష్ణంరాజు, మొల్లి అప్పారావు అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

కళలను బతికించుకోవాలి

విశ్రాంత ఆచార్యులు సూర్యనారాయణ



మాట్లాడుతున్న వక్తలు

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: భారతదేశ చరిత్రలో కళలకు అధిక ప్రాధాన్యత వుందని వాటిని బ్రతికించుకోవల్సిన అవసరం ప్రతిఒక్కరిపైనా వుందని ఏయూ విశ్రాంత ఆచార్యులు కొల్లూరి సూర్యనారాయణ తెలిపారు. శనివారం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో విశాఖజిల్లా ఆర్ట్, వర్క్ విద్యా ఉపాధ్యాయ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి చర్చావేదిక నిర్వహించారు. ప్రస్తుత విద్యావిధానంలో కళలబోధన యొక్క ఆవశ్యకత, ప్రస్తుత పరిస్థితి పై చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కళలను ప్రతిఒక్కరూ ఆస్వాదించాలని, పాతకాలం నాటి జ్ఞాపకాలు , పూర్వీకులు దేశంకోసం చేసిన త్యాగాలు కళల ద్వారానే ఇప్పటికీ మనకి కనపడుతున్నాయన్నారు. దేశచరిత్రలో కళలు, పనిసంస్కృతి యొక్క ప్రాధాన్యత తదితర అంశాలు వివరించారు. విశ్రాంత ఆచార్యులు టి సుధాకరరెడ్డి మాట్లాడుతూ దేశసమాజంపై కళల ప్రభావాన్ని వివరించారు. ఎంఎల్‌సీ మాదవ్ మాట్లాడుతూ కళలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా వుందన్నారు. పాఠశాలల్లో కళలపై బోధన చాలా అవసరమని వచ్చేసంవత్సరం నుంచి ప్రతి పాఠశాలలో కళల బోధనకు ప్రత్యేక తరగతులు నిర్వహించేలా తలవంతు కృషిచేస్తానన్నారు. మానసిక నిపుణులు పి ఉషాదేవి మాట్లాడుతూ విద్యార్థుల మానసిక వికాసం పరిపక్వతపై కళల ప్రభావం అనే అంశం వివరించారు. ఈకార్యక్రమంలో విశాఖజిల్లా కార్యవర్గసభ్యులు బి శంకర్, బి రవిచంద్, ఎంబి ప్రసాద్, పి శ్రీనివాసరావు, కె శ్రీనివాసరావు, ఎస్ నాగరాజు , మేధావులు పాల్గొన్నారు.

మైనార్టీలకు రాజ్యసభ స్థానం కల్పించాలి

సన్ని ఫెడరేషన్ ఆఫ్ ఆల్ మసీద్



మాట్లాడుతున్న సంఘం నేతలు

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: రాజకీయరంగంలో వెనకబడి వున్న ముస్లింలకు రాజ్యసభసీటును కేటాయించాలని సన్ని ఫెడరేషన్ ఆఫ్ ఆల్ మసీద్ నాయకులు డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాలో 5 లక్షల ముస్లిం జనాభా వున్నారని, వీరిలో ఒక్క ప్రజాప్రతినిధి కూడా లేకపోవడం శోచనీయమన్నారు. తమ సమస్యలను కనీసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళే రాజకీయనేత కూడా తమ వర్గంలో లేకపోవడం వలన ఇంకా అన్ని రంగాల్లో వెనకబడి వున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఇద్దరు ప్రజాప్రతినిధులుగా, ఇద్దరు మంత్రులు వుండేవారని, ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వంలో ఒక్క ముస్లిం మంత్రి కూడా లేకపోవడం అత్యంత విచారకరమన్నారు. రాష్ట్రంలో కొన్ని వేల వక్ఫ్ ఆస్తులు, వందల సంఖ్యలో దర్గాలు, మశీదులు వున్నాయని, వీటి పరిరక్షణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పలేని పరిస్థితి నెలకొందన్నారు. తమని కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైన ఖాళీగా వున్న ఉత్తరాంధ్ర ముస్లింల తరుపునుండి సమర్ధవంతమైన వ్యక్తిని రాజ్యసభకు ఎంపిక చేయ్యాలని కోరారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు ఖాజీ హాజి మహ్మద్ అహ్మదుల్లా ఖాన్, ఉపాధ్యక్షుడు హైదర్ అలీ సింకా, మున్నీర్, ప్రధాన కార్యదర్శి హాజీ ఎస్‌కె, నూర్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రఫీ ప్రత్యేక కళ

ఏయూ వీసీ నాగేశ్వరరావు



తిలకిస్తున్న ఏయూ వీసీ, బాబీవర్ధన్

ఏయూక్యాంపస్,న్యూస్‌లీడర్: ఫోటోలు తియ్యడం ఒక ప్రత్యేకకళ అని, అం తసులభమైన విద్యకాదని కష్టంతో కూడిన పని అని ఆంధ్రాయూనివర్సిటీ వైస్ చాన్సిలర్ జి.నాగేశ్వర్రావు తెలి పారు. శనివారం ఏయూ టిఎల్ఎన్ సభాసమావేశ మందిరంలోఫోటోషపీ డిప్లొమో విద్యార్థుల అధ్వర్యంలో ఫో టో ఎగ్జిభిషన్ నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన అయన కార్యక్రమా న్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ గతంలో ఫోటోషపీ చేసిన మూడు బ్యాచ్‌ల డిప్లొమో విద్యార్థు లెవ్వరూ ఈ విధంగా ప్రదర్శన చెయ్యలేదని తొలిసారిగా నాలుగవ బ్యాచ్ అయిన వీరు చెయ్యడం అభినం దనీయ మన్నారు. ఈకోర్సులో మొత్తం 28మంది విద్యార్థులు కోర్సును అభ్యసించగా 21మంది ఒక్కొక్కరూ 10ఫో టోలు చొప్పున 210ఫోటోలను ప్రదర్శనకు వుంచార న్నారు. అన్నిఫోటోలు చూపరులను ఆకట్టుకునే విదంగా వున్నా యన్నా రు. విద్యార్థుల ఉత్సాహంతో వారి ప్రతిభను కనబరుస్తున్నందున ఫోటోషపీ పీజీ డిప్లొమో కూడా ఏయూలో పెట్టేందుకు కృషి చేస్తానన్నారు. శని, ఆది వారాలు నిర్వహిస్తున్న ఈప్రదర్శన కొత్తవారిని ప్రోత్స హించుటకు తోడ్పడుతోందన్నారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్లు బాబీవర్ధన్, డీవీఆర్ మూర్తి, చల్లా రామకృష్ణ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

చేతిరాత వ్యక్తిత్వాన్ని ప్రతిభంబిస్తుంది

గ్రాఫాలజిస్ట్ మహ్మద్ దావూద్



ఏయూ, న్యూస్‌లీడర్ : చేతిరాత మన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తుందని ప్రముఖ చేతిరాత నిపుణులు, గ్రాఫాలజిస్ట్ మహ్మద్ దావూద్ అన్నారు. శనివారం ఉదయం ఏయూ జాతీయ సేవా పథకం సమావేశ మంది రంలో చేతిరాతను మెరుగుపరచుకునే విధా నంపై ఉచిత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చేతిరాత మన జీవితంపై ఎంతో ప్రభావం చూపు తుందన్నారు. విభిన్న సందర్భాలలో మనం రాసే రాతను పరిశీలిస్తే ఇది స్పష్టమవుతుందన్నారు. ఉపాధి అవకా శాలు కల్పించే సమయంలో మన చేతి రాతను విశ్లేషిం చడం సైతం జరుగుతోందన్నారు. వ్యక్తి జీవితంలో ఎంతో ప్రధాన అంశంగా చేతిరాత మారుతోందన్నారు. కంప్యూ టర్ యుగంలో చేతిరాత ప్రాముఖ్యత, ప్రాధాన్యతను విస్మరించడం సరికాదన్నారు. చేతిరాతను మెరుగు పరచు కునే విధానాలను వివరించారు.ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త ఆచార్య ఆర్.డి సంపత్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు ప్రతీ విద్యార్థికి అందమైన చేతిరాత అవసరమన్నారు. దీనికి పొందడానికి నిపుణుల సూచనలు ఎంతో ఉపకరి స్తాయ న్నారు. భవిష్యత్తులో సైతం ఏయూ విద్యార్థులకు చేతిరా తపై అవగాహన కల్పించాలని కోరారు. విద్యార్థులకు ఉపయుక్తమైన ఇటువంటి కార్యక్రమాల నిర్వహణకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్ర మంలో జాతీయ సేవా పథకం విద్యార్థులు, వివిధ పాఠ శాలల విద్యార్థులు,పెద్దసంఖ్యలో నగరవాసులు పాల్గొన్నారు.

శ్రీకాకుళంలో 16న ఉగాది సంబరాలు

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: తెలుగు సాంప్రదాయ, సంస్కృతిలను గుర్తుచేసు కుంటూ ఈ నెల 16వ తేదీన శ్రీకాకుళం బాపూజీ కళా మందిరంలో ఉగాది సంబరాలు నిర్వహిస్తున్నామని మా సంస్కృతికి కళాపరిషత్ అధ్యక్షురాలు లక్ష్మీ బార్గవీ తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో శనివారం నిర్వహిం చిన మీడి యా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇటీవల ఢిల్లీలో జరిగిన తెలుగు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మార్చి 8న జరిగిన మహిళా దినోత్సవంలో ఆహ్వానం మేరకు పాల్గొనడం జరిగింది, అలాగే మహిళలపై జరుగుతున్న దాడులు, సమస్య లుపై మాట్లడం జరిగింద న్నారు. మహిళలందరిని ఒక తాటిపై తీసుకురావాలని తమ సంస్థ కృషి చేస్తుం దన్నారు. శ్రీకాకుళంలో ఉగాది సంబరాలు పురస్కరిం చుకుని వివిధ వంట కాల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. ముఖ్య అతిధులుగా శ్రీకాకుళం జిల్లా కలెక్ట ర్‌తో పాటు వైసీపీ నాయకులు ధర్మాన ప్రసాద్, ఇతర ప్రముఖులు హాజరౌవుతారని తెలిపారు.

ఎంవీవీఎస్.మూర్తికి రాజ్యసభ స్థానం కేటాయించాలి

టీడీపీ మాజీ కార్పొరేటర్లు, నాయకులు డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న స్థానిక టీడీపీ నేతలు

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ ఎం.వి.వి.ఎస్.మూర్తికి రాజ్యసభ స్థానం కేటాయించాలని ఆ పార్టీ నగర సీనియర్ నాయకులు, వార్డు పార్టీ అధ్యక్షులు చంద్రబాబును కోరారు. శుక్రవారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు మాట్లాడుతూ విశాఖ తో పాటు ఉత్తరాంధ్ర సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న ఎం వి.వి.ఎస్.మూర్తికి రాజ్యసభ స్థానం కేటాయించాలని కోరారు. ఆయన అయితే ఉత్తరాంధ్ర అభివృద్ధికి దోహదపడతారని చెప్పారు. ఆయనకు ఉన్న సుదీర్ఘ అనుభవం ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. మాజీ కార్పొరేటర్ వాసపల్లి రవికుమార్ మాట్లాడుతూ రెండు సార్లు ఉత్తమ పార్లమెంటేరియన్ గా గుర్తింపు పొందిన ఎం.వి.వి.ఎస్.మూర్తిని రాజ్యసభ కు పంపిస్తే ఎంతో ఉత్తమమని చెప్పారు.ప్రతి అంశం పై కూడా ఆయన పట్టు ఉందని అన్నారు.ఆయన అనుభవం కూడా ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తికి రాజ్యసభ స్థానం కేటాయించడం సరైనదేనని చెప్పారు. అవసరమైతే పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ను కలసి తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో అర్బన్ జిల్లా కోశాధికారి ఐరోతి మరియదాస్, వార్డు అధ్యక్షులు డి. రామారెడ్డి, చెన్నా రామారావు, విల్లూరి చక్రవర్తి, వద్దాది పోలరావు, సనపల పాండురంగారావు, మూలరాము, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు ధరఖాస్తులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు అర్హులను గుర్తించి సత్కరించడానికి రాష్ట్ర విద్యా సంచాలకులు, ఆంధ్రప్రదేశ్, అమరావతి వారు ప్రతిపాదనలు కోరారు. జిల్లాలోని మండల పరిషత్, జిల్లా పరి షత్, ఎయిడెడ్, మున్సిపాలిటీ, ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, సంస్కృత పాఠశాలల్లో మదర్‌సాస్, సీబీఎస్ఈ, సీఐఎస్‌సీఈ, సీటీఎస్‌లు అఫ్లియేటెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, 15 నుండి 20 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసిన ప్రధానోపాధ్యాయులు ఈ అవార్డుకు అర్హులని, సదరు దర ఖాస్తులను సంబంధిత మండల విద్యాశాఖాధికారులు, ఉప విద్యాశాఖాధికారులు ఈ నెల 14వ తేదీలోగా అంద జేయాలని జిల్లా విద్యాధికారి రామారావు తెలిపారు. నేరుగా ఈ కార్యాలయంనకు పంపిన ప్రతిపాదనలు పరిగణలోకి తీసుకుంటామని తెలియజేశారు. సంబంధిత మండల విద్యాశాఖాధికారులు/ఉపవిద్యాశాఖాధికారులు 15న జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ప్రతిపాదనలు సమర్పించాలని, పై అవార్డు కొరకు ధరఖాస్తులు పంపించవలసిన ఉపాధ్యాయులు వివరాల కోసం సంబంధిత మండల విద్యాశాఖాధికా రులు/ఉపవిద్యాశాఖా ధికారులను సంప్రదించాలని, ఇందుకు సంబంధించిన నిబంధనలు, ధరఖాస్తుల నమూనా జిల్లా విద్యాశాఖాధికారి వెబ్‌సైట్ deovsp.net నందు లభిస్తుందన్నారు

ఎమ్మెల్యే విష్ణుకు హోంగార్డుల అభినందనలు



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న హోంగార్డులు

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: అసెంబ్లీలో తమ సమస్యలపై గళంవిప్పి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకు ఏపీ అమరావతి రాష్ట్ర హోంగార్డుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు రామకృష్ణయాదవ్, ఉత్తరాంధ్ర హోంగార్డ్‌లు కృతజ్ఞతలు తెలియజేశారు. శనివారం ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కార్యాలయంలో హోంగార్డులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీను అసెంబ్లీలో ఎమ్మెల్యే విష్ణుకుమార్ లేవనెత్తారని, కాని తమని పర్మినెంట్ చేయ్యడంలో ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నామని వెల్లడించారు.

వైసీపీ నుంచి ఇద్దరు రండి మంత్రి పదవులు గ్యారెంటీ

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతోంది. మూడు స్థానాల్లో గెలుపొందాలంటే టీడీపీకి మరో ఇద్దరు ఎమ్మెల్యేల అవసరం ఉంది. దీంతో పాటు ప్రతి ఒక్కరూ రెండో ప్రాధాన్యతా ఓట్లను సరిగ్గా వేస్తే, ముగ్గురు టీడీపీ అభ్యర్థులు గెలుపొందే అవకాశం లభిస్తుంది. దీంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ నుంచి ఇద్దరిని ఫిరాయించేలా చూడాలని భావిస్తున్న టీడీపీ నేతలు బేరసారాలు మొదలు పెట్టారన్నది సామాజిక మాధ్యమాల్లో సాగుతున్న ప్రచారం. ఎవరైనా వైసీపీ నుంచి ఫిరాయించేందుకు ముందు వస్తే వారికి బీజేపీ మంత్రులు పైడికొండలు, కామినేని ఖాళీ చేసిన వైద్య, దేవాదాయ శాఖలు అప్పగించేందుకు సిద్ధమని కూడా టీడీపీ సీనియర్లు సంకేతాలు వదులుతున్నారు. ప్రస్తుతం రాజ్యసభ ఎన్నికలకు పోటీ చేయాల్సిన టీడీపీ అభ్యర్థులు ఎవరన్న విషయమై కసరత్తు సాగిస్తుండగా, ఈ తరహా వార్తలు వైరల్ అవుతుండటం గమనారం.

రాజ్యసభ అభ్యర్థుల నామినేషన్‌కు సోమవారంతో గడువు ముగయనందున టిడిపిలో రాజ్యసభ సభ్యుల ఎంపిక ఉత్కంఠగా మారింది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ అధ్యక్షులు కళా వెంకట్రావు, ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడుతో శనివారం చర్చించారు. రెండు సీట్లలోనే పోటీ చేయాలని టిడిపి భావిస్తున్నట్లు సమాచారం. అయితే ఒకవైపు రెడ్డి సామాజిక వర్గం, మరోవైపు బిసి, ఎస్సీ నేతలు రాజ్యసభ సీట్ల కోసం పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. రాజ్యసభ సభ్యుల ఎంపికతో పాటు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులను కూడా భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. మొదట మూడుసీట్లలో టిడిపి పోటీ చేయాలని భావించినప్పటికీ రాజకీయ కారణాలతో రెండుసీట్లకే పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. రాయలసీమ ప్రాంతం నుంచి రెడ్డి సామాజిక వర్గానికి రాజ్యసభ సీటు ఇవ్వాలని ఇప్పటికే పలువురు మంత్రులు సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లినట్లు సమాచారం. మూడో సీటు కోసం ఇప్పటికే వైసిపి తన అభ్యర్థిని ప్రకటించిన విషయం తెలిసిందే.

టీడీపీ నుంచి రేసులో ముగ్గురు..

ఇక తెలుగుదేశం పార్టీ తరఫున సీఎం రమేష్, వర్ల రామయ్య, బీద మస్తాన్ యాదవ్ ల పేర్లను తుది దశ పరిశీలనకు చంద్రబాబు ఓకే చెప్పినట్టు పార్టీ వర్గాల సమాచారం. వీరిలో సీఎం రమేష్ ఇప్పటికే ఓ మారు రాజ్యసభ పదవీకాలాన్ని పూర్తి చేసుకుని మరోమారు తనకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. పార్లమెంట్ లో ఆయన చూపించే దూకుడు, ప్రత్యేక హోదాపై నిరసనలు మరింత జోరుగా తెలియజేయాల్సిన వేళ, రమేష్ వంటి యువనేత ఉంటే బాగుంటుందని చంద్రబాబు భావిస్తుండటంతో ఆయనకు మరో చాన్స్ ఖాయంగా తెలుస్తోంది. ఇక మరో స్థానానికి ఆ పార్టీ సీనియర్ నేత వర్ల రామయ్య, బీద మస్తాన్ యాదవ్ ల మధ్య తీవ్ర పోటీ నెలకొని ఉంది. ఓ దశలో సీఎం రమేష్ బదులు వీరిద్దరికే సీట్లను కేటాయిస్తారని ప్రచారం జరిగినా, ప్రస్తుతం ఇద్దరిలో ఒకరికి మాత్రమే చాన్స్ లభించే పరిస్థితి. ఇక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి మరో నలుగురు ఎమ్మెల్యేలను ఆకర్షించగలిగితే, మూడో స్థానాన్ని సైతం కైవసం చేసుకోవచ్చని టీడీపీ నేతలు భావిస్తున్నారు. మూడో అభ్యర్థిని పోటీకి దింపాలని, ఆపై జరిగేది చూద్దామని అధినేతకు చెబుతున్నారు. అదే జరిగితే, ఏకగ్రీవం స్థానంలో ఓటింగ్ జరుగుతుంది. అప్పుడు తొలి ప్రాధాన్యతా ఓట్లు విజయానికి సరిపడా తెచ్చుకోలేకుంటే, రెండో ప్రాధాన్యతా ఓట్లు కీలకం అవుతాయి. ఇక చంద్రబాబు ఏకగ్రీవ ఎన్నికకు మొగ్గుచూపి ఇద్దరినే బరిలో ఉంచుతారా? లేక పోటీకే సై అంటారా అన్నది వేచి చూడాలి. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి టీడీపీలోకి ఫిరాయింపులు ఉంటాయని ఊహించలేం. ఆ పార్టీ ఓ అభ్యర్థిని ఖాయంగా గెలిపించుకునే స్థితిలో ఉందన్నది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఇక సీఎం రమేష్, వర్ల రామయ్య, బీద మస్తాన్ యాదవ్ లలో రాజ్యసభలోకి కాలు పెట్టే ఇద్దరు అదృష్టవంతులు ఎవరో, దురదృష్టవంతుడిగా మిగిలేది ఎవరో మరో ఒకటి రెండు రోజుల్లో తేలిపోతుంది.

ప్రత్యేక హోదా కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం

సామాన్య ప్రజాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కర్రి ఆదిబాబు



సమావేశంలో మాట్లాడుతున్న ఆదిబాబు

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: రాష్ట్ర విభ జనలో నష్టపోయిన ఆంధ్రాకు ప్రత్యేక హోదా కల్పించేవరకు రిజిస్టర్డ్ పార్టీల న్నీ కలిసి పోరాడం చేయాలని కోరారు. ఈ మేరకు ఆశీలమెట్ట సామాన్య ప్రజాపార్టీ ఆధ్వర్యంలో వివిధ రాజకీ యపార్టీల నేతలో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడు తూ ప్రస్తుత పరిస్థితిల్లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సినవసరం వుందన్నారు. అన్ని పార్టీలు ఒకే తాటిపైకి వచ్చి కేంద్రం మెడలు వంచాలని కోరారు. అలాగే ఎంబీసీ, బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించేవిధంగా కార్యచరణ రూపొందించుకోవాలని వెల్లడించారు. ఈ సమావేశంలో సీపీఐ ఎంఎల్ టి. రామానుజన్, జార్జి బంగారి, జేటీ రామారావు, సీనియర్ న్యాయవాది జేకే, తదితరులు పాల్గొన్నారు.

భారత్, ఫ్రాన్స్‌కు చారిత్రక సత్సంబంధాలున్నాయి

(మొదటిపేజీ తరువాయి)

దేశాలు చారిత్రక సత్సంబంధాలను కలిగి ఉన్నాయన్నారు. ఆ తర్వాత మెక్రాన్ దంపతులు రాజ్‌ఘాట్ చేరుకుని జాతిపిత మహాత్మాగాంధీకి నివాళులర్పించారు. మెక్రాన్ నాలుగు రోజుల పాటు భారత్‌లో పర్యటించనున్నారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక ఆర్థిక, రాజకీయ సంబంధాలను బలోపేతం చేసుకునే లక్ష్యంతో ఈ పర్యటన సాగుతుందని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. పర్యటన నేపథ్యంలో ఫ్రాన్స్ సహకారంతో జైతాపూర్‌లో నిర్మితమవుతున్న అణు విద్యుత్ కర్మాగారంపై రెండు దేశాల మధ్య ఒప్పంద సంతకాలు జరిగే అవకాశాలున్నాయి. మరోవైపు భారత్-ఫ్రాన్స్ దేశాలు ఉమ్మడిగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ సౌర కూటమి(ఐఎస్ఏ) ఆవిర్భావ సదస్సుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఢిల్లీ వేదికగా ఈ నెల 11న ఈ సదస్సు జరగనుంది. ఇందులో మొత్తం 23దేశాల అధినేతలు, ప్రతినిధులు పాల్గొనబోతున్నారు. నాలుగు రోజుల భారత పర్యటనలో భాగంగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మాక్రాన్ శుక్రవారం అర్ధరాత్రి న్యూఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయంలో వారికి ప్రధాని మోడీ స్వాగతం పలికారు. మాక్రోన్, అతని భార్య బ్రిగిట్టే మేరీ క్లాడ్ మాక్రాన్‌తో పాటు సీనియర్ మంత్రులు భారత్‌లో పర్యటించనున్నారు. సముద్ర తీర భద్రత, ఉగ్రవాదంపై చర్చించనున్నారు. అలాగే అంతర్జాతీయ సోలార్ కూటమిలో భాగంగా ఆదివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నారు. అనంతరం మాక్రాన్ తాజ్‌మహల్‌ను, ప్రధాని ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి నియోజకవర్గంను సందర్శించనున్నారు.

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిరరుతువు ఫాల్గుణ మాసం శుక్లపక్షం

బ.నవమి ఉ. 8:35 వరకు
మూల ఉ. 6:18 వరకు
వర్జ్యం శేషం. ఉ. 6:19 వరకు
పు.వర్జ్యం సా. 5:09 నుండి 6:56 వరకు
దు.ము. సా. 4-24 నుండి 5-18 వరకు
రా.కా. సా. 4-30 నుండి 6-07 వరకు

వ్యక్తి స్వేచ్ఛకు పట్టం

కుమార్తె ఇల్లు విడిచివెళ్లి వివాహం చేసుకుంటే తల్లిదండ్రులు యువకుడిపై అపహరణ కేసు పెడుతుంటారు. తల్లిదండ్రులు ప్రాబల్యం గలవారైతే, బెదిరింపులకు దిగడం సాధారణం. ఇటువంటి సందర్భాలలో యువతీ యువకులకు భద్రత కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. తల్లిదండ్రులు లేదా ప్రభుత్వం వెంటాడవచ్చుననే భయం దంపతులకు ఉండకూడదు. యుక్తవయసు వచ్చిన యువతీయువకులకు తాము ఎవరిని వివాహమాడాలనే స్వేచ్ఛ ఉంటుందనే స్పృహ సమాజానికి, తల్లిదండ్రులకు కల్పించాలె. వ్యక్తిగత అంశాలలోకి చట్టం చొరబడకూడదనేది హదియా కేసులో సుప్రీంకోర్టు తీర్పుతో మరోసారి స్పష్టమైంది. ఇద్దరు యుక్త వయస్కులు ఇష్టపడి వివాహం చేసుకుంటే, అడ్డుకునే అధికారం ఎవరికీ ఉండదని హదియా కేసులో సుప్రీంకోర్టు చరిత్రాత్మకమైన తీర్పు ఇచ్చింది. హదియా వివాహం చెల్లదంటూ కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు రద్దు చేసింది. హదియా భవిష్యత్తులో చట్టం ప్రకారం తనకు నచ్చిన రీతిలో నడుచుకోవచ్చునని ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా, ఇతర న్యాయమూర్తులు ఎ.ఎం.ఖన్విల్కర్, డి.వై.చంద్రచూడ్‌తో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టు హదియా వివాహాన్ని రద్దు చేయకపోవలసిందని కూడా వ్యాఖ్యానించింది. వివాహం, బహుళత్వం అనేవి మన సంస్కృతికి ప్రాథమి క మూలమనీ, దేశంలోని బహుళత్వాన్ని దీక్షతో కాపాడాలని జస్టిస్ చంద్రచూడ్ తీర్పులో పేర్కొన్నారు. వివాహ విషయంలోకి చట్టం చొరబడితే, పౌరుడి వ్యక్తిగత ఇష్టాలలో రాజ్యం జోక్యం చేసుకున్నట్టవుతుందని ఆయన వివరించారు. యుక్తవయసు వచ్చిన వారు తమకు నచ్చినవారి ని వివాహమాడితే రాజ్యమే కాదు, తల్లిదండ్రులు కూడా పెత్తనం చేయకూడదని ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా స్పష్టం చేశారు. అయితే ఈ వివాహం వెనుక ఒక ముఠా పనిచేస్తున్నదనే ఆరోపణలపై జాతీయ దర్యాప్తు బృందం(ఎన్ఐఏ) తన దర్యాప్తును కొనసాగించవచ్చునని న్యాయస్థానం అనుమతించింది. యుక్తవయసు యువతి రాజ్యాంగ హక్కులకు భంగం కలిగించడానికి మీరు (ఎన్ఐఏ) , నేను లేము. మీ దర్యాప్తు సాగించుకోవచ్చు. కానీ వివాహం జోలికి వెళ్ళవద్దు. ఏదైనా దర్యాప్తు చేయండి కానీ వివాహ విషయంపై కాదు అని ప్రధాన న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఒక యువతి తల్లిదండ్రుల అభిమతానికి విరుద్ధంగా మతం మార్చుకుని తనకు నచ్చిన వ్యక్తిని వివాహమాడటం ఈ మొత్తం వివాదానికి కారణం. కేరళకు చెందిన అఖిల అనే యువతి ఇల్లు విడిచివెళ్ళి ఇస్లాంలోకి మారి, హదియాగా పేరు మార్చుకుని ముస్లిం వ్యక్తిని వివాహమాడింది. ఆమె ఇల్లు విడిచిపోయిన నేపథ్యంలో, కుమార్తె కనిపించడం లేదంటూ తండ్రి పోలీసులకు ఫిర్యా దు చేశాడు. తన కుమార్తె మనసు మార్చి, బలవంతంగా వివాహం చేశారని ఆయన ఆరోపించారు. కానీ హదియా మాత్రం బుద్ధిపూర్వకంగానే ఈ నిర్ణయాలు తీసుకున్నానని వెల్లడించింది. కేరళ హైకోర్టు ఈ వివాహాన్ని రద్దు చేయడమే కాకుండా, యువతి స్వేచ్ఛకు భంగం కలిగే విధంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. 24 ఏండ్ల అమ్మాయి బలహీనంగా సున్నితంగా ఉంటుందనీ, ఎన్నో విధాలుగా ఆమెను లోబరుచుకోవచ్చునని, ఆమె పెండ్లికి జీవితంలో ఎంతో ప్రాధాన్యం ఉన్నది కనుక, తల్లిదండ్రుల ప్రమేయంతో జరుగాలని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఈ విధంగా హైకోర్టు వివాహాన్ని రద్దుచేయడం సరికాదని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. యుక్తవయసు యువతిగా, తన భర్త ఎవరనేది నిర్ణయించుకునే హక్కు ఆమెకు ఉన్నదని పేర్కొన్నది. యువతి భర్త కానీ, ఆయనకు సంబంధించి న వారు కానీ నేరస్థులైతే, వారిపై ఆయా చట్టాల ప్రకారం దర్యాప్తు జరపవచ్చు. కానీ వివాహం అనేది వారి వ్యక్తిగత అంశం. వివాహం ఇరువురి ఇష్టం మీద ఆధారపడి ఉంటుంది. యువతి ని వివాహం చేసుకున్న వ్యక్తి మంచి వాడా చెడ్డవాడా? ఆమె నిర్ణయం సరైనదేనా? అనేది చట్టానికి సంబంధించిన అంశం కాదు.కాని హైకోర్టు హదియా వివాహాన్ని రద్దు చేయడమే కాకుండా ఆమెను తల్లిదండ్రులకు అప్పగించింది. దీంతో బలవంతంగా తల్లిదండ్రుల ఇంట గడుపవలసి వచ్చింది. మనసు మార్చుకోవాలంటూ తల్లిదండ్రుల తెస్తున్న ఒత్తిడిని భరిస్తూ గడిపింది. సుప్రీంకోర్టు ముందుకు ఈ కేసు రాగానే మొదట ఆమెను తల్లిదండ్రుల ఇంటినుంచి ఆమె చదువుతున్న కళాశాల హాస్టల్‌కు మకాం మార్పించింది. ఇప్పుడు ఆమె ఇష్టానుసారం బతకవచ్చునని తేల్చడంతో హదియాకు భర్త దగ్గరికి వెళ్ళే అవకాశం కలిగింది. భారతీయ సమాజం వైవిధ్యభరితమైంది. వ్యక్తులకు కులమతాలతో నిమిత్తం లేకుండా ఇష్టం వచ్చిన వారిని వివాహమాడే హక్కు ఉన్నది. కానీ కుటుంబం నుంచి ఆధిపత్యవర్గాల నుంచి వారి వివాహానికి అవరోధాలు ఎదురుకావడం సాధారణం. ఈ నేపథ్యంలో యువతీయువకుల ఇష్టాన్ని గౌరవించే రీతిలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రాధాన్యం సంతరించుకున్నది. ఒక్కోసారి ఒకే సామాజికవర్గం వారయినప్పటికీ వారి వివాహానికి తల్లిదండ్రుల నుంచి అవరోధాలు ఎదురవుతుంటాయి. పిల్లలు తమ ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా పెద్దలు చెప్పిన పెండ్లి చేసుకోవలసి వస్తుంది. ప్రత్యేకించి కుమార్తెలకు తమ వివాహంపై నిర్ణయాధికారం ఇవ్వరు. కుమార్తె ఇల్లు విడిచివెళ్లి వివాహం చేసుకుంటే తల్లిదండ్రులు యువకుడిపై అపహరణ కేసు పెడుతుంటారు. తల్లిదండ్రులు ప్రాబల్యం గలవారైతే, బెదిరింపులకు దిగడం సాధారణం. ఇటువంటి సందర్భాలలో యువతీయువకులకు భద్రత కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. తల్లిదండ్రులు లేదా ప్రభుత్వం వెంటాడవచ్చుననే భయం దంపతులకు ఉండకూడదు. యుక్తవయసు వచ్చిన యువతీయువకులకు తాము ఎవరిని వివాహమాడాలనే స్వేచ్ఛ ఉంటుందనే స్పృహ సమాజానికి, తల్లిదండ్రులకు కల్పించాలె.

రాజకీయ ఉన్మాదం

గెలుపైనా... ఓటమైనా... వాటిని హుందాగా స్వీకరించడం గొప్ప లక్షణం. కానీ అక్కడ ఓటమి వినమ్రంగా సగర్వంగా తలెత్తుకుని నిలుచుంటే విజయం మాత్రం అహంకారంతో అసహనానికి గురవుతున్నది. ప్రజాస్వామ్యబద్ధంగా సాగవలసిన ఎన్నికల ప్రక్రియనే అపహాస్యం చేసి అధికారం చేజిక్కించు కున్న వాళ్లు తమ విజయోత్సవాలను సైతం అప్రజాస్వామికం, అరా చకాల మయం చేయడం తొలిసారిగా చూస్తున్నాం... త్రిపుర ఎన్నికల ఫలితాలు వెలువడుతుండగానే మొద లైన బీజేపీ మూకల హింస, విధ్వంసం ఇంకా కొనసా గుతుండటమే గాక దేశమంతటికీ పాకుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ప్రజలపై దాడులకు దిగడం, పార్టీ కార్యాలయాలను ధ్వంసం చేయడం, లెనిన్ విగ్రహాలను కూల్చివేయడంతో మొదలైన ఈ ఉన్మాదం దేశమంతటా పెరియార్, అంబేద్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలపై కూడా సాగుతోంది. ఈ విధ్వంసం కేవలం ఆవేశం తలకెక్కిన, విజయోత్సాహంతో విచక్షణ కోల్పో యిన కార్యకర్తల గుంపులు చేస్తున్నదిగా భావించలేం. ఇది సంఘ్ పరివార్ ముందస్తు వ్యూహమేనని స్పష్టమవుతున్నది. బీజేపీ అగ్రనాయకులు త్రిపురలో మతోన్మాదులు సృష్టిస్తున్న మారణకాండను నిస్సిగ్గుగా సమర్థిస్తుండటమే గాక, మరింత రెచ్చగొడు తుండటమే ఇందుకు నిదర్శనం.

ఈ మూకలు గో సంరక్షణ అనీ, లవ్ జిహాద్ అనీ, గొడ్డు మాంసం తిన్నారనీ దేశంలో దళితులు, మహిళలు, మైనారిటీ ప్రజలపై దాడులూ హత్యలకు తెగబడినప్పుడు కూడా వారిని సమర్థిస్తూ వెనకేసు కొచ్చిన వైనాన్నే బీజేపీ నేతలు ఇప్పుడూ అనుసరిస్తుండటం గమనార్హం.

ఒకరు లెనిన్ విదేశీయుడు అంటారు. మరొకరు ఆయన టెర్రరిస్టు అతనికి విగ్రహా లెందుకు అంటారు. ఇంకొకరు "చలోపల్టాయి" అం టూ వరుస ట్వీట్లతో రెచ్చగొడుతుంటారు. ఇక పెరియార్ పని పడతామని ఒకాయన, అంబేద్కర్‌కూ ఇదే గతి అని ఇంకొకాయనా హెచ్చరిస్తుంటారు. ఇంత జరుగుతున్నా గవర్నర్ కూడా ఇది ప్రభుత్వాలు మారినప్పుడల్లా జరిగే అతి సాధారణ తంతుగా కొట్టిపారేస్తారు. ఫలితంగా ఈ ఉన్మాదం దావానలంలా దేశమంతటినీ తాకుతోంది...



పెరియార్, అంబేద్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలపైకీ తెగబడుతోంది..! కానీ దేశం మొత్తం ఈ అరాచకాలను ఖండిస్తోంది... వ్యూహంలో భాగంగానే బీజేపీ ఈ ఉద్రిక్తతలకు ఆజ్యం పోస్తోందంటూ దేశమంతటా నిరసనలు పెల్లుబుకుతుం డటం.., రాజకీయ పక్షాలతో పాటు యావత్ మేథో ప్రపంచం నుండీ విమర్శలు వెల్లువెత్తుతుండటంతో ప్రధాని మోడీ తన మౌనం వీడి ఈ దాడులను ఖండిం చక తప్పలేదు.

కానీ ప్రధాని ఖండించినా, బీజేపీ అధ్య క్షుడు హెచ్చరించినా ఈ దాడులు మాత్రం ఆగలేదు. దాడులకు పాల్పడుతున్న మూకలపై ఏ చర్యలూ లేవు... ఇది బీజేపీ అహంకారానికి పరాకాష్ట..! ఒకవైపు క్షేత్రస్థాయిలో విద్వేషాలు వెదజల్లుతూనే, మరోవైపు వాటిని ఖండిస్తూ మొసలి కన్నీళ్లు కార్చడం వీరికి మాత్రమే సాధ్యమైన విద్య.

అయినా విగ్రహాలను కూల్చినంత మాత్రాన వారి సిద్ధాంతాలు కూలిపోతాయా..! బుల్డోజర్లతో వాటిని తొలగించినంత తేలికగా ప్రజల గుండెల్లో వెలుగుతున్న వారి భావాలను ఆర్పగలరా..? లెనిన్ విదేశీయుడనీ, ఆయన ఈ దేశానికి చేసిందేమిటనీ విపరీత వాదన చేసేవారు ఓ విషయం గుర్తుపెట్టుకోవాలి. లెనిన్ అంతర్జాతీయవాది. సకల దేశాల శ్రామికుల విముక్తి శ్వాసించినవాడు... ఈనేల మీద సామ్యవాద వ్యవస్థను సాకారం చేసి ప్రపంచమంతటికీ వ్యాపించినవాడు...


అన్నిటికీ మించి బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలన నుండి భారతదేశం విముక్తి సాధించాలని కోరుకున్న వాడు... బ్రిటిష్ వలసవాదుల పెత్తనాన్ని గట్టిగా వ్యతిరేకించినవాడు... కానీ స్వాతంత్ర్యోద్యమంలో ఏ పాత్రాలేని వారు, బ్రిటిష్ దొరలకు దాసోహమైనవారు లెనిన్ ఈ దేశానికి ఏం చేశాడని ప్రశ్నించడం విడ్డూరంగా ఉంది..! లెనిన్ మొత్తం ప్రపంచానికే గొప్ప విప్లవ స్ఫూర్తి... ఆ స్ఫూర్తిని వీరు అడ్డుకోగలరా..? కులాన్ని నిర్మూలించడానికీ, హేతువాద దృక్పథాన్ని వెలుగొందింప చేయడానికి అపారమైన కృషి చేసినవారు పెరియార్ రామస్వామి. ఆయన ఆత్మగౌరవ పోరాటం నేటికీ దక్షిణాదినం తటినీ ప్రభావితం చేస్తోంది... ఆ భావ వ్యాప్తిని అరికట్టగలరా..? డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అంటరాని తనంపై పెనుమంట.. అణగారిన వర్గాల ఆశాజ్యోతి.. ఆ జ్యోతిని ఆర్పేయగలరా..?

ఎన్నికలన్నాక గెలుపోటములు సహజాతి సహజం. అయినా త్రిపురలో గెలుపోటముల మధ్య ఓట్ల తేడా అరశాతం కూడా లేదు. బీజేపీకి 43శాతం వస్తే...

సీపీఐ(ఎం)కు 42.7శాతం వచ్చాయి. కానీ గత ఎన్నికల్లో 1.54శాతానికే పరిమితమైన వారికి ఇప్పుడు 43శాతం ఓట్లు ఏ తీరున వచ్చాయో, అందుకు వారు ఎన్ని అనైతిక, అరాచక, అప్రజాస్వామిక చర్యలకు ఒడిగట్టారో అంతా బహిరంగ రహస్యమే...! ఈ మాత్రానికేనా ఈ మిడిసిపాటు..!? ఈ మాత్రానికేనా ఈ విజయ గర్వం..!? కాదు.. ఈ మాత్రానికే కానేకాదు... అక్కడ వారు గెలిచింది కమ్యూనిస్టుల మీద..

ఈ గెలుపు ద్వారా వారు ఓ నిజమైన ప్రత్యామ్నాయాన్ని చిదిమేశారు... తమ కుటిల పన్నాగాల ద్వారా ఓ నిఖార్సయిన ప్రజాపక్షా న్ని ఓడించారు.. అందుకే ఈ వీరంగం.. అందుకే విధ్వంసం... ఈ ఉన్మాదులు ఓ విషయాన్ని గమనించి తీరాలి... అదేమిటంటే వీరు మాత్రమే గెలిచామని విర్రవీగుతున్నారు.. కానీ ప్రపంచమంతా మహాద్భుతంగా పనిచేసిన ఓ గొప్ప ప్రభుత్వం పడిపోయిందని బాధపడుతోంది... త్రిపురలో కొత్తగా కొలువుదీరుతున్న వీరు మనిషిని, మనిషి శబ్దాన్ని నిషేదిస్తూ ఏ రాజ్యాన్ని నిర్మిస్తారు..? మృగరాజ్యాన్నేనా..!?

బుద్ధుడు సందేశాలు



ద్వేషాన్ని ప్రేమతోనే గెలవగలం..

బ్రహ్మదత్తుడు తమకు చేసిన అన్యాయానికి ప్రతిగా తన కుమారుడు ప్రతీకారం తీర్చుకొంటాడని ఊహించి బ్రహ్మదత్తుడు తమ ముగ్గురినీ పరిమార్చవచ్చు. ఇలా ఆలోచించి తండ్రి తన కుమారుడిని దూరంగా పంపించాడు. దీర్ఘాయువు అన్ని కళలలోను నిపుణడయ్యాడు. విజ్ఞాన వివేకాలను ఆర్జించాడు. దీర్ఘతి కోసల నుంచి పారిపోయాక ఆయన మంగలి కూడా దేశం విడిచి కాశీకి చేరాడు. అతడు ఆశబోతు. ఒకసారి తమ రాజు, భార్యా పిల్లలతో కాశీలో ఉండటం గమనించి, ఆ విషయాన్ని బ్రహ్మదత్తుడికి తెలియజేశాడు. అజ్ఞాతవాసంలో ఉన్న దీర్ఘతిని, భార్యను పట్టుకొని, బంధించి, వధించాలని బ్రహ్మదత్తుడు తన అధికారులను ఆదేశించాడు. రక్షక భటులు రాజు ఆదేశించినట్లు దీర్ఘతిని బంధించి కాశీ పురవీధుల గుండా వధ్యశిలకు తీసుకొని పోతుండగా అతడు తన కోసం తిరిగి వస్తున్న కుమారుడిని జనం మధ్యలో చూశాడు. అతడు తన కుమారుడని తెలిస్తే కుమారుని ప్రాణానికి ముప్పు తప్పదు. కాని అతడికి తన చివరి సందేశం ఇవ్వాలి అని ఆరాటపడి, "కుమారా! దీర్ఘాయువూ! దూర దృష్టి వద్దు, హ్రస్వదృష్టి వద్దు. ద్వేషం వల్ల ద్వేషం, పగ చల్లారవు. ద్వేషాన్ని గెలవగలిగింది ప్రేమ ఒక్కటే" అని అరిచాడు. తర్వాత దీర్ఘేతిని, అతని భార్యను రాజభటులు వధించారు. దీర్ఘాయువు ద్రాక్ష సారాయిని కొని, భటులకు త్రాగించి ఆ రాత్రి వారు మత్తులో ఉన్నప్పుడు తల్లిదండ్రుల శవాలకు శాస్త్రోక్తంగా అంత్యక్రియలు చేశాడు. బ్రహ్మదత్తునికి ఈ విషయం తెలిసి, 'దీర్ఘాయువు తెలివిగల యువకుడు. అతడు తనపై ప్రతీకారం తీర్చుకొంటాడు. తల్లిదండ్రులను చంపినందుకు నాపై పగబట్టి అదను చూసుకొని నన్ను అంతం చేస్తాడు' అని భయపడ్డాడు. దీర్ఘాయువు తల్లిదండ్రులకు అంత్యక్రియలు చేసి అడవుల్లో తలదాచుకొన్నాడు. తన కుటుంబానికి పట్టిన దుర్గతిని తలచుకొని దుఃఖించాడు. తర్వాత కన్నీరు తుడుచుకొని కర్తవ్యాన్ని గురించ ఆలోచించి మళ్లీ కాశీ చేరాడు. రాజుగారి గజశాలలో సేవకుల అవసరం ఉందని తెలుసుకొని గజ దళాధ్యక్షుడి దగ్గరకు వెళ్లి తనకు పని ఇప్పించవలసిందిగా కోరాడు. అతని శక్తి సామర్థ్యాలు పరీక్షించిన అధికారి దీర్ఘాయువును గజశాలలో పనిచేయడానికి నియమించారు.

దిన ఫలాలు

ఆదివారం -11-3-2018

మేషం: చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. ఆత్మీయులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఆస్తి వివాదాలు పరిష్కారం కావడంతో ప్రశాంతగా ఉంటారు.

వృషభం: ముఖ్య వ్యవహారాలలో విజయం సాధిస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు అనుకూలిస్తాయి. విద్యార్థులకు నూతన అవకాశాలు లభిస్తాయి. సంఘంలో గౌరవం లభిస్తుంది.

మిథునం: చేపట్టిన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. వివాదాలకు దూరంగా ఉండటం అన్నివిధాలా మంచిది. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి.

కర్కాటకం: శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. కుటుంబ సభ్యుల సహాయసహకారాలతో నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. ప్రయాణాలు లాభిస్తాయి.

సింహం: మిత్రుల నుంచి కొత్త విషయాలు తెలుసుకుంటారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

కన్య: కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ముఖ్యవ్యవహారాలలో సన్నిహితుల సహాయం అందుతుంది. ఆకస్మిక ప్రయాణాలు ఉంటాయి. ప్రశాంతత పొందుతారు.

తుల: సమాజంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. ఉద్యోగులు హోదాలు పొందుతారు. అనుకోని అతిథుల నుంచి శుభవార్త.

వృశ్చికం: చేపట్టిన పనులలో తొందరపాటు తగదు. వివాదాలకు దూరంగా ఉండటం ఉత్తమం. అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి. జీవిత భాగస్వామి నుంచి ఆస్తి లాభం.

ధనస్సు: దూరపు బంధువులతో కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. నూతన కార్యక్రమాలు చేపడతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

మకరం: నిరుద్యోగులకు ఇంటర్వ్యూల సమాచారం అందుతుంది. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. మిత్రులతో కలిసి విందువినోదాలు, పాల్గొంటారు.

కుంభం: విద్యార్థులకు విద్య, ఉద్యోగావకాశాలు లభిస్తాయి. బంధువులతో ఏర్పడిన విబేధాలను పరిష్కరించుకుంటారు. పాతమిత్రుల నుంచి కీలక సమాచారం అందుకుంటారు.

మీనం: మిత్రులతో ఏర్పడిన విభేదాలు సమసిపోతాయి. అనారోగ్య సమస్యలు నుంచి కొంతవరకు బయటపడతారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు.

ఆరోగ్యం



వ్యాధినిరోధక శక్తికి మునగ

మాంసకృత్తులూ, విటమిన్‌లూ...ఇతర పోషకాలు ఖరీదైన ఆహారంలో మాత్రమే ఉంటాయనుకోవడం పొరబాటు. అందుబాటులో ఉండే కూరగాయలూ, ఆకుకూరల్లోనూ పుష్కలంగా లభిస్తాయవి. అలాంటి వాటిల్లో మునగ ప్రత్యేకమైనది.

దీనిలో క్యాల్షియం, ఇనుముతో పాటు ఇతర ఆరోగ్యకరమైన మాంసకృత్తులు విలువైన ఖనిజాలు అధికమోతాదులో లభిస్తాయి. ఎముకలు దృఢంగా మారేందుకు సాయపడతాయి. పిల్లల్లో ఎముక సాంద్రత పెరుగుతుంది. మునగాకు, గింజలకూ రక్తశుద్ధికి తోడ్పడే లక్షణాలు ఉన్నాయి. మధుమేహ బాధితులు మునగాకుని ఆహారంగా తీసుకోవడం వల్ల రక్తంలోని చక్కెర నిల్వలు నియంత్రణలో ఉంటాయి. గాల్‌బ్లాడర్ పనితీరు మెరుగుపడుతుంది. దీని ఆకులూ, పూలకు యాంటీబ్యాక్టీరియల్ గుణాలు అధికంగా ఉంటాయి. విటమిన్ సి అధికమోతాదులో లభించడం వల్ల ఇన్ఫెక్షన్లు దరిచేరవు. వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది. మునగాకు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల నెలసరి సమయంలో వచ్చే నొప్పులు అదుపులో ఉంటాయి. గర్భాశయంలో వచ్చే కంతుల పరిమాణాన్ని తగ్గించడంలో కీలకంగా పనిచేస్తుంది.

శ్వాసకోస ఇబ్బందులతో బాధపడేవారికి చక్కని ఔషధం మునగాకు. అలానే మునక్కాయలను తరచూ తీసుకుంటే మంచిది. శరీర వ్యర్థాలను బయటకు పంపించగల శక్తి మునగాకుకి ఉంది. జలుబూ, జ్వరంతో బాధపడుతున్నప్పుడు మునగాకును సూప్‌గా తీసుకుంటే తక్షణ ఉపశమనం ఉంటుంది. మహిళలు గర్భం దాల్చినప్పుడు మునగను తప్పనిసరిగా తీసుకోవాలి.

చరిత్రలో మార్చి 11

1915 : విజయ్ హజారే , భారత క్రికెటర్ జననం. (మ. 2004)

1689 : మరాఠా సామ్రాజ్య స్థాపకుడైన ఛత్రపతి శివాజీ పెద్ద కుమారుడు శంభాజీ మరణం (జ.1657).

1955 : పెన్సిలిన్ ను కనిపెట్టిన శాస్త్రవేత్త అలెగ్జాండర్ ఫ్లెమింగ్ మరణించాడు (జ.1881).

1990 : సోవియట్ యూనియన్ నుంచి విడిపోయి లిథ్వేనియా స్వాతంత్ర్యం ప్రకటించుకుంది.

2013 : రోగాలను, రాగాలను సరిచేసిన సవ్యసాచి పద్మభూషణ్ డాక్టర్ శ్రీపాద పినాకపాణి మరణం (జ.1913).

1999 : అమెరికా లోని నాస్‌డాక్ స్టాక్‌ఎక్ఛేంజీలో లిస్టు అయిన తొలి భారతీయ కంపెనీగా ఇన్ఫోసిస్ అవతరించింది. ఇన్ఫోసిస్ టెక్నాలజీస్ లిమిటెడ్ క్లుప్తంగా ఇన్ఫోసిస్ భారతదేశంలో పేరొందిన బహుళజాతి సాఫ్టువేరు సంస్థ. సమాచార సాంకేతికత సేవలు అందించే ఈ సంస్థ ప్రధాన కార్యాలయం భారతదేశంలోని బెంగుళూరులో ఉంది. ఇది భారతదేశంలోని అతి పెద్ద ఐటి కంపెనీల్లో ఒకటి. నవంబరు 9, 2009 నాటికి 105,453 మంది నిపుణులను కలిగి ఉంది (అనుబంధ సంస్థల వారితో కలిపి). దీని కార్యాలయాలు 22 దేశాలలో ఉన్నాయి. దీనికి భారతదేశంలో 9 అభివృద్ధి కేంద్రాలు మరియు ఇతర దేశాల్లో 34 కార్యాలయాలు ఉన్నాయి. చైనా, ఆస్ట్రేలియా, యునైటెడ్ కింగ్డమ్, కెనడా మరియు జపాన్లలో కూడా అభివృద్ధి కేంద్రాలు ఉన్నాయి. ఎన్.ఆర్. నారాయణ మూర్తి ఈ కంపెనీ వ్యవస్థాపకుల్లో ముఖ్యులు. ఇన్ఫోసిస్ జూలై 2, 1981న పూణేలో ఎన్.ఆర్. నారాయణ మూర్తి మరియు ఇతర ఆరుగురిచే స్థాపించబడింది: నందన్ నిలేకని, ఎన్. ఎస్. రాఘవన్, క్రిస్ గోపాలక్రిష్ణన్, ఎస్.డి. షిబులాల్, కె. దినేష్ మరియు అశోక్ అరోరా ఉన్నార్పు శ్రీ. . రాఘు వన్ సంస్థ యొక్క మొదటి అధికారిక ఉద్యోగిగా ఆరంభించారు. మూర్తి ఆయన భార్య సుధా మూర్తి వద్ద నుంచి 10,000 రూపాయలు అప్పుగా తీసుకొని సంస్థ ఆరంభించారు. సంస్థను సంయుక్తంగా "ఇన్ఫోసిస్ కన్సల్టంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ "గా చేశారు, పూణే ఉత్తర మధ్య భాగంలో ఉన్న మోడల్ కాలనీ లోని రాఘవన్ యొక్క ఇంటిని నమోదు చేసిన కార్యాలయంగా ఉపయోగించారు. 1982 లో, ఇన్ఫోసిస్ ఒక కార్యాలయాన్ని బెంగుళూరులో ప్రారంభించారు అది త్వరలోనే ప్రధాన కార్యాలయంగా మారింది. బెంగుళూరు లోని ఇన్ఫోసిస్ ప్రధాన కార్యాలయం, భారతదేశం ఇన్ఫోసిస్ ప్రజలలోకి1993లో వెళ్ళింది. ఆసక్తికరంగా, ఇన్ఫోసిస్ తక్కువగా చందా చేయబడింది కానీ యుస్ పెట్టుబడి బ్యాంకు మోర్గాన్ స్టాన్లీ చే వాటాకు. 95 చెల్లించి 13% ఈక్విటీ తీసుకొని "బైల్డ్ అవుట్" చేసింది.

శ్రీవేంకటేశ్వర వైభవము

అఖిల చరాచర నియన్తయై (తిరుమల) శ్రీ శేషపర్వతమునందు అర్చావతారమున వేం చేసి యున్న శ్రీ వేం కటేశ్వరస్వామి వారి సన్నిధానముకు (మైళ్ళ) దూరములోగల చక్రతీర్థమున ముక్కోటి వృశ్చిక మాసమున శుద్ధద్వాదశి యందు జరుగును.

ఆ దినమున శ్రీ స్వామివారికి ప్రాత:కాలారాధనము మాధ్యాహ్నికారాధనము పూర్తి అయిన పిమ్మట అర్చకులు, పాచకులు, పరిచారకులు, ఉద్యోగస్థులు, ఏకాంగి, భక్తులు, యాత్రికులు మంగళ వాద్యములతో దేవస్థానము నుంచి మహాప్రదక్షిణముగా చక్రతీర్థమునకు వెళ్ళెదరు. అచ్చట నుండు శ్రీచక్రత్తాళ్వారువారికిని, శ్రీ నృసింహస్వామి వారి కిని, శ్రీ ఆంజనేయస్వామి వారికిని అభిషేము పుష్పాలం కరాము ఆరాధనము జరిగి నివేదనము, హారతి అయిన పిమ్మట ఇష్ట వినియోగపూర్వకముగా గోష్టికి వినియోగము జరుగను. తరువాత మంగళ వాద్యములతో అందరు శ్రీవారి సన్నిదానమునకు వచ్చెదరు. ఈ చక్రతీర్థమును గూర్చి స్కందపురాణ మిట్లు చెప్పుచున్నది. పూర్వకాలమున శ్రీవత్సగోత్రుడును జితేంద్రియుడును దయామయుడు నగు పద్మనాభ మహర్షి ఈ చక్రతీర్థతీరమున పంద్రెండు సంవ త్సరములు, కొంతకాలము పర్ణాహారుడై, కొంత కాలము జలా హారుడై, కొంతకాలము వాయుభక్షుకుడై, భగవంతుని గూర్చి గాఢమైన తపస్సును చేసెను. ఆ తపస్సునకు సంతోషించి శ్రీవేంకటేశ్వరస్వామివారు ఆ పద్మనాభ మహర్షికి శంఖ చక్రాది దివ్యా భరణ భూషితుడై ప్రత్యక్షము నిచ్చి, ఓ పద్మనాభ మహర్షీ! ఈచక్రతీర్థమున కల్పాంతరమువరకు నన్ను పూజించుచు నుండుము. అని చెప్పి అంతర్థానము నొందిరి. ఆ పద్మనాభమహర్షి శ్రీస్వామివారి ఆజ్ఞను శిరసావహించి ఆ చక్రతీర్థతీరమున తపస్సు చేయుచుండెను. ఇట్లుండ నొకనాడు రాక్షసుడు ఆ మహర్షిని భక్షించమని ప్రార్థించెను. శ్రీస్వామివారు తమ చక్రాయుధమును

ద్వాదాశీ ఆస్థానోత్సవము



పంపిరి. ఆ చక్రాయుధము ఆ దుష్టరాక్షసుని శిరస్సు ఖండించెవైచెను. ఆ మహర్షికి రాక్షసబాధ విముక్తి ఆయెను. పిమ్మట ఆ మహర్షి చక్రరాజమునుస్తోత్రము చేసి ఓ చక్రరాజమా! నీవు భక్త రక్షణార్థమై ఈ తీర్థమున ప్రవేశించుము అని కోరెను. ఆ చక్రరాజము అట్లే చేసెను. అప్పటినుంచి ఈ తీర్థము చక్రతీర్థమని ప్రఖ్యాతి గాంచినది. ఈ చక్రతీర్థమున స్నానము చేసిన వారికి భూత రాక్షసబాధలు తొలగిపోవును.

కైశిక ద్వాదశీ ఆస్థానోత్సవము

అఖిలభువనరక్షణ దక్షుడై (తిరుమల) ఈ వృషాద్రి యందు నిఖిల చేతనోజ్జీవనార్థము వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధానమున ప్రతి సంవత్సరము కార్తీక శుద్ధ ద్వాదశి (క్షీరాబ్ధిద్వాదశి) యందు (కైశిక ద్వాదశి యందు) ఉత్సవము ఆస్థానము జరుగును.

శ్రీవారికి ప్రాత:కాలారాధనము అయిన వెంటనే అపరావ తారమగు ఉగ్రశ్రీనివాసమూర్తివారు ఉభయ నాంచార్లతో కూడ బంగారు తిరుచ్చిలో వేంచేయుదురు. విశేష తరు వాభరణములు సమర్పించెదరు. విశేష పుష్పమాలికలచేతను అతి రమణీయముగా అలంకరింబడిన వారలై అరుణోదయ కాలముననే ఆనందనిలయ విమాన ప్రదక్షిణముగా చతు ర్వీథుల ఉత్సవమునకు సర్వపరివారముతో వేంచేయుదురు. చతుర్వీథుల ఉత్సవము పూర్తి అయి సూర్యోదయము కాక మునుపే మండపమునగల, సర్వభూపాల వాహనము వేంచేయుదురు. పిమ్మట శ్రీవారికి ఆస్థానాలంకారము జరిగి ఆరాధనము అయి తళియులు నివేదన జరుగును. కైశిక ద్వాదశీ ఆస్థానము ప్రారంభమగును. శ్రీ స్వామివారికి అక్షతారోపణము జరిగిన మీద శ్రీవారి పాదముల యందు సమర్పింపబడి యున్న కైశిక పురాణమును కాలక్షేపము చేయుటకే కోటి కన్యాదానం వారికి పరిపట్టం కట్టి ఇచ్చెదరు. వారు భక్త జనమునకు ఆనందతరంగములుగా కైశికభక్త చరిత్రమును కాలక్షేపము చేసెదరు. పూర్తి అయిన వెంటనే వారికి బహుమానము జరుగును. తరువాత పంచముఖాల కొల్వు అయి హారతులు అయి జియ్యంగారు వారికి సర్కారు వారికి మర్యాదలు జరిగిన వెనుక గోష్టికి స్థాన బహుమాన పూర్వకముగా శ్రీవారి ప్రసాదము వినియోగము చేయబడును. ఆరాధనము అయిన తరువాత శ్రీ తాతాచార్యుల వారికి శ్రీస్వామివారి సన్నిధానమున మర్యాదలు జరిగి మర్యాదలతో వారిని విడిదికి పంపించెదరు. శ్రీవారు సన్నిధానమున ప్రవేశించెదరు.

సంచలన వార్తాపత్రిక
లీడర్ అనకాపల్లి
విశాఖపట్నం ఆదివారం 11-3-2018

వరకట్న వేదింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

మల్కాపురం, న్యూస్‌లీడర్:
నౌసేన బాగ్‌లో నేవీ ఉద్యోగి భార్య వరకట్న వేదింపులు భరించలేక శుక్రవారం ఆత్మ హత్య చేసుకుంది వివరాలిలా ఉన్నాయి. అనితకుమారికి లక్ష్మణరావుకు 2015లో వివాహం జరిగింది. వీరికి ఏడాదిన్నర వయసున్న కుమార్తె ఉంది. శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో తమ్ముడికి ఫోన్‌చేసి, భర్త, అత్త, మామ వేదింపులు భరించలేక అత్మహత్య చేసుకున్నట్లు ఫోన్‌లో చెప్పడంతో కుటుంబ సభ్యులు వచ్చేసరికి అనిత కుమారి అత్మహత్యకి పాల్పడిందని అనిత తండ్రి అప్పలరాజు మల్కాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మల్కాపురం సీఐ.కేశవరావు సంఘటన స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. మల్కాపురం సీఐ.కేశవరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హోదా కోసం టీడీపీ రాజీలేని పోరు: ఎమ్మెల్యే పల్లా



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా

గాజువాక : న్యూస్‌లీడర్
రాష్ట్ర విభజన సందర్భంగా బిల్లులో పొందుపరిచిన అంశాలను అమలు చేయమని కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్నిమార్లు అడిగినా ప్రయోజనం లేకుండా పోయిందని స్థానిక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శనివారం గాజువాక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం పట్ల కేంద్రం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై విరుచుకు పడ్డారు. గతంలో కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నామని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వంలో చేరడం జరిగిందని, రాష్ట్రానికి న్యాయం జరగని పక్షంలో బయటకు రావడం జరిగిందని తెలిపారు. కేంద్ర మంత్రులు రాజీనామాలు చేసిన సందర్భంగా వారికి రాష్ట్ర వ్యాప్తంగా సంఘీభావం తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. పార్లమెంటులో తెదెపా ఎంపీలు ఆందోళన నిర్వహిస్తుంటే వైసిపి ఎంపిలు ప్రధాని నరేంద్ర మోదీనికి భయపడుతున్నారని తెలిపారు. ప్రధాని పార్లమెంటులో ఉంటే బయట గాంధీ విగ్రహం వద్ద ధర్నాలు చేస్తున్నారని, ప్రదాని పార్లమెంటులో లేకుంటే పార్లమెంటులో తూతూ మంత్రంగా ఆందోళన చేపడుతున్నారని దుయ్యబట్టారు. కేంద్రంలో వైసిపి కేసుల మాఫీ కొరకు బిజెపితో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రజలు అర్థం చూసుకొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజలు వైసిపి కుతంత్ర చేష్టలు గమనిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రమ ఫలితమేనని తెలిపారు. విభజన హామీల్లో ఉన్నవి అమలు చేయమంటే ఏవో సాకులు చెప్పడం బిజెపి అలవాటు చేసుకొందని తెలిపారు. రానున్న రోజుల్లో బిజెపి రాష్ట్రానికి చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్ళేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లా శ్రీనివాస్, కాకి గోవిందరెడ్డి, సర్వసిద్ధి అనంతలక్ష్మి, వెన్నెలీశ్వరరావు, అరుణకుమారి, కోన చినఅప్పారావు, దొడ్డిరమణ, పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా ఇవ్వకపోతే
మూల్యం చెల్లించుకోక తప్పదు

జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి బుద్ధ నాగజగదీశ్వరరావు



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీ మోసం చేస్తే మిత్రులుగా ఉంటూ వెనుక నుంచి బీజేపీ పార్టీ ఆంధ్రప్రదేశ్ ప్రజలను, తెలుగుదేశంపార్టీని మోసం చేసిందని జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి బుద్ధ నాగజగదీశ్వరరావు ధ్వజమెత్తారు. శనివారం ఉదయం స్థానిక బైపాస్ రోడ్డులో ఎంపీ కార్యాలయంలో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిత్ర ధర్మమంటే ఇచ్చిన మాటను నిలుపుకోకపోవడమేనా భారతీయ జనతాపార్టీ పెద్దల్లారా అని ప్రశ్నించారు. నాలుగేళ్ల బీజేపీ వలన రాష్ట్రానికి వణగూడిన అదనపు ప్రయోజనాలు ఏమీలేవని ఆయన అన్నారు. ఎన్నికల ముందు ప్రధాన నరేంద్ర మోదీ తిరుపతి వెంకన్న సాక్షిగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చి, ఎన్నికల తరువాత చట్టబద్ధత కూడిన ప్రత్యేక ప్యాకేజీని ఇస్తామన్నారు. ప్రత్యేక ప్యాకేజీ లేదు, రైల్వే జోన్ లేదు, లోటు బడ్జెట్‌కు నిధులు లేవు, ప్రత్యేక రాయితీలులేవు ఈ విధంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రజలను మోసం చేశారన్నారు. చిటికెడు మట్టి, చెంబుడు నీళ్లు తెచ్చి అమరావతి శంకుస్థాపనకు వచ్చిన దేశ ప్రధాని మోదీ ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసగించారన్నారు. 60ఏళ్ల వయస్సున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన హోదాను మరచి రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇరవైసార్లు తిరిగినా ప్రయోజనం లేకపోయిందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా పార్టీ అధినేత చంద్రబాబు ఇచ్చిన ఆదేశాలను అనుసరించి కేంద్ర మంత్రులైన అశోక్ గజపతిరాజు, సుజన చౌదరి రాజీనామా చేసి రాష్ట్ర ప్రజల మన్ననలు పొందారన్నారు. కేంద్రమంత్రులు చేసిన రాజీనామాలకు సంఘీభావంగా బీజేపీ పార్టీతో తెగతెంపులు చేసుకునేందుకు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని బుద్ధ నాగజగదీశ్వరరావు అన్నారు.

పేద ప్రజల సంక్షేమమే టీడీపీ లక్ష్యం

విశాఖ డెయిరీ ఐకాన్ ఆసుపత్రి సీఈవో ఆనంద్‌కుమార్



సర్టిఫికేట్లను అందిస్తున్న అనంద్‌కుమార్

ఎలమంచిలి, న్యూస్‌లీడర్:
పేద, బడుగు వర్గాలవారికి సంక్షేమ పథకాలు శతశాతం అందించి వారికి సామాజిక, ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా చేయడమే తెలుగుదేశంపార్టీ ముఖ్య ఉద్దేశమని విశాఖ డెయిరీ ఐకాన్ అసుపత్రి సీఈవో , ఎలమంచిలి పట్టణ టీడీపీ అధ్యక్షులు ఆడారి అనంద్‌కుమార్ అన్నారు. శనివారం ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో వికలాంగులకు ఏర్పాటు చేసిన సదరం సర్టిఫికేట్లను అనంద్‌కుమార్ చేతులమీదుగా అందించారు. మున్సిపాలిటీలో పార్టీలకు అతీతంగా అందరికి సంక్షేమ ఫలాలు అందించే బాధ్యత తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేగి సత్యనారాయణ, జిల్లా బీసీ సంఘం కార్యదర్శి మళ్ల కొండబాబు, టీడీపీ నాయకులు కోడిగుడ్డు రమణ, బొద్దేద చంద్రరావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొఠారు సాంబ, అనసూరి కృష్ణ, ఆడారి రమణ తదితరులు పాల్గొన్నారు.

15న జిల్లా కాంగ్రెస్‌పార్టీ సమావేశం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
ఈ నెల 15న ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా గల వివేకానంద ఛారిటబుల్ ట్రస్టు హాలులో జిల్లా కాంగ్రెస్‌పార్టీ సమావేశం జరగనుందని డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు కేఎస్‌ఏ రామయ్యనాయుడు అన్నారు. శనివారం నర్సింగపేటలో గల ఏపీటీఎఫ్ భవన్‌లో జరిగిన సమావేశానికి ఆయన పాల్గొని మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పసుపులేటి బాలరాజు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని ఆయన తెలిపారు. జిల్లాలో గల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని రామయ్యనాయుడు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి నుంచి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని ఆందోళన చేపట్టిన పార్టీ కాంగ్రెస్‌పార్టీయేనని ఆయన అన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చే వరకు కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలను పెద్దఎత్తున చేపట్టడం జరుగుతుందన్నారు. 15న జరగనున్న డీసీసీ సమావేశంలో ప్రత్యేక హోదా విషయమై జిల్లా కాంగ్రెస్‌పార్టీ చేపట్టబోయే కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరుగుతుందని రామయ్య నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఐఆర్ గంగాధర్, కోరిబిల్లి పరి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామయ్యనాయుడు

కేంద్ర మంత్రుల రాజీనామాలకు సంఘీభావంగా టీఎన్ఎస్ఎఫ్ ర్యాలీ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
తెలుగు ప్రజలను విభజించి కాంగ్రెస్‌పార్టీ మోసం చేస్తే ఎన్నికల ముందు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తానని బీజేపీ పార్టీ మోసం చేసిందని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కోట్ని బాలాజీ అన్నారు. శనివారం ఉదయం స్థానిక నెహ్రూచౌక్ జంక్షన్‌లో మానవహారంగా ఏర్పడి ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని అనే నినాదాలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వని పక్షంలో పార్లమెంట్‌ను ముట్టడించేందుకు కూడా సిద్ధంగా ఉన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు విద్యా సంస్థలను నెలకొల్పుతామని హామీ ఇచ్చి ఏ ఒక్క విద్యా సంస్థను నెలకొల్పకుండా మోసం చేశారని అన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కేంద్ర మంత్రులు అశోక్ గజపతిరాజు, సృజనా చౌదరి రాజీనామాలకు సంఘీభావంగా ర్యాలీని నిర్వహించడం జరిగిందని బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ కార్యకర్తలు పృథ్వీ నాయుడు, జగదీష్, రవి, ప్రసాద్ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న టీఎన్ఎస్ఎఫ్ కార్యకర్తలు

సామాజిక తనిఖీపై అవగాహన ర్యాలీ

రోలుగుంట, న్యూస్‌లీడర్: ఉపాధి పథకం, సామాజిక భద్రత పింఛన్‌లు, చంద్రన్న బీమా, మరుగుదొడ్ల నిర్మాణం స్వచ్ఛభారత్ పథకాలపై రోలుగుంట మండలం జగ్గంపేట గ్రామ పంచాయతీ ఆవాస గ్రామమైన జె.నాయుడుపాలెం సామాజిక తనిఖీ బృందం అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ రాష్ట్ర స్థాయి రిసోర్స్ పర్సన్ బి.సూర్యనారాయణ, డీఆర్‌పి జె.భరత్‌కుమార్ మాట్లాడుతూ ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిల్లాడ లక్ష్మీతులసి, జిల్లా రిసోర్స్ పర్సన్స్ జె.భరత్‌కుమార్, పి.శ్రీను, బి.సూర్యనారాయణ, విఆర్‌పి కె.విజయలక్ష్మి, ఉపాధి హామీ కూలీలు, సామాజిక తనిఖీ సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కార్మికునికి ఆర్థిక సాయం



మంజూరు ఉత్తర్వులందజేస్తున్న ఎమ్మెల్యే

గాజువాక, న్యూస్‌లీడర్:
ఉక్కు కాంట్రాక్ట్ కార్మికుని శస్త్రచికిత్స కోసం సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి లక్షా 50వేలు నిధులు విడుదల య్యాయి. ఈ మొత్తాన్ని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ శనివారం బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ ఉక్కు కాంట్రాక్ట్ కార్మికుడు జి గుర్నాథరెడ్డి ప్రమాదానికి గురై కాలు విరిగిపోయిందన్నారు. ఇఎస్ఐ ద్వారా గీతం ఆసుపత్రిలో రెండు సార్లు శస్త్రచికిత్సలు నిర్వహించినా ఫలితం లేక పోవడంతో కుటుంబం వీధిన పడిందన్నారు. సూపర్ స్పెషాలిటీ అసుపత్రి ఎస్ఆర్ఐలో శస్త్ర చికిత్స నిమిత్తం రెండు లక్షల రూపాయలు అవసరం కాగా, తొలివిడతగా సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి లక్షన్నర రూపాయలు మంజూరయ్యాయన్నారు. ఈ మొత్తాన్ని ఆసుపత్రికి అందించడం ద్వారా శస్త్రచికిత్స నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు వారణాశి దినేష్‌రాజు, మాజీ కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్, టిడిపి అధికార ప్రతినిధి ప్రసాదుల శ్రీనివాస్ పాల్గొన్నారన్నారు.

మహబూబ్ వలికి అభినందనలు



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్:
ఇటీవలే విడుదల చేసిన గ్రూప్ -2 లో మూడవ ర్యాంక్ సాధించిన 40వ వార్డు మర్రిపాలెం మస్జిద్ వీధి ప్రాంతానికి చెందిన షేక్ మహబూబ్ వలికి బీజేపీ ఉత్తర నియోజక వర్గం కన్వీనర్ డాక్టర్ సోమయాజులు అభినందించి సన్మానించారు. ఈమేరకు బీజేపీ 40 వ వార్డు అధ్యక్షుడు కాళ్ళ ఆదిబాబు ఆధ్వర్యంలో మర్రిపాలెం వద్ద శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి, శీతల పానీయాల బండి నడుపుతూ ఐటిఐలో ఉతీర్ణత సాధించి ఎపిఎస్ ఆర్టీసీలో శ్రామిక్‌గా ఎంపికై ఏయూలో దూరవిద్య ద్వార డిగ్రీ పూర్తి చేసి అనంతరం 2014 ఏపీపీఎస్సీ గ్రూప్ -3 పరీక్షలో ఉతీర్ణత సాధించి ఓపెన్ క్యేటగిరిలో పంచాయితి కార్యదర్శిగా ఎంపికై ఇటివలే నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలో మూడవ ర్యాంక్ సాధించి చేనేత జౌళిశాఖలో సహాయ అభివృద్ధి అధికారిగా ఎంపిక అయ్యారు. ఈసందర్భంగా మహబూబ్ వలిని అభినందించారు. ముస్లిం మైనారిటీలకు ఎల్లవేళలా బీజేపీ ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో 40 వార్డు బీజేపీ మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ దస్తగిర్, ఓబీసీ కమిటి అధ్యక్షుడు సమ్మి వెంకట్రావు, కుటుంబ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

నూకాంబిక అమ్మవారి
భారీ అంబలం పూజ



పూజలో పాల్గొన్న భక్తులు

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
పట్టణంలోని చినరామస్వామి కోవెల వద్ద పోతురాజు సిండికెట్‌వారి ఆధ్వర్యంలో శ్రీనూకాంబిక అమ్మవారి భారీ అంబలం పూజ నిర్వహించారు. చినరామ యంగ్ టైగర్ యూత్, చిన రామా గోవింద్ యూత్ వారి ప్రోత్సాహంతో శ్రీనూకాంబిక అమ్మవారి అర్థమండల దీక్ష మహోత్సవం సందర్భంగా కైలసంలో నూకాంబిక భారీ సెట్టింగ్‌ను శ్రీభోగలింగేశ్వరస్వామి దేవస్థాన ధర్మకర్త పీలా పూర్ణ చంద్రరావు, మాధవి దంపతులు ఏర్పాటు చేశారు. ఈ అంబలం పూజలో నూకాంబిక మాల ధరించిన భక్తులు పాల్గొన్నారు. ప్రతీ ఏడాది వలే ఈ ఏడాది కూడా కొత్త అమావాస్య జాతర మహోత్సవం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమానికి తెలుగుదేశంపార్టీ నాయకులు మళ్ల సురేంద్ర, బీఎస్ఎంకే జోగినాయుడు, మళ్ల సత్యనారాయణ, మాలధారణ భక్తులు పాల్గొన్నారు.

పిట్ట కొంచెం కూత ఘనం

స్టోరీ టెల్లింగ్‌లో చిచ్చర పిడుగు చలపతి విద్యార్థి సమన్వీత్


గాజువాక : న్యూస్‌లీడర్
పిట్ట కొంచెం కూత ఘనం అనే సామెతను రుజువు చేసాడు గాజువాక చలపతి పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న విద్యార్థి టి. సమన్వీత్, గత నెల ఫిబ్రవరి 25వ తేదీన బోస్టన్ అండ్ లాఫ్టీ లండన్ టీం చెంగుటూరులో సిల్వర్ స్ప్రింగ్ ఇంటర్ నేషన్ స్కూల్లో నిర్వహించిన స్టోరీ టెల్లింగ్ వరల్డ్ కప్ పోటీల్లో పాఠశాల ఆధ్వర్యంలో పాల్గొన్న సమన్వీత్ 2వ స్థానాన్ని కైవసం చేసుకొన్నాడు, రానున్న మే నెల 13వ తేదీన మలేషియాలో జరగనున్న పోటీల్లో పాల్గొనేందుకు స్థానాన్ని సాంపాదించుకొన్నాడు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఎ. బాలరెడ్డి ఆదేశాలతో బాలుడు సమన్వీత్‌ను తల్లిదండ్రులను పాఠశాల డీన్ కె గణేష్, ప్రిన్సిపాల్ టి. లీలారత్నకుమారి, హెచ్‌ఎం ఎస్ ద్రాక్షాయణి, ఎఓ ఆర్ శ్రీధర్, ఉపాధ్యాయులు బాలుడుని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ తమ విద్యార్థి సాధించిన ప్రతిభతో పాఠశాల ప్రతిష్ట జాతీయ స్థాయిలో మరింత పెరిగిందని తెలిపారు. తమ పాఠశాలలో విద్యతో పాటుగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ప్రతిభను పొందగలుగుతున్నారని వారు తెలిపారు. మలేషియాలో జరగబోయే పోటీల్లో సమన్వీత్ పాల్గొని ఘన విజయం సాధించాలని కోరుకొంటున్నట్లు పాఠశాల అధ్యాపకులు, యాజమాన్యం అభినందించారు.



బాలుడిని అభినందిస్తున్న చలపతి పాఠశాల యాజమాన్యం


భక్తుల సౌకర్యాల కల్పనలో విఫలం

జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షులు దాడి జయవీర్



అనకాపల్లి, న్యూస్‌లీడర్:
ఉత్తరాంధ్రలో ప్రసిద్ధిగాంచిన శ్రీనూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు సమీపిస్తున్నా భక్తులకు సౌకర్యాలు కల్పనలో ప్రయత్నాలు చేయడంలో దేవస్థాన కార్యనిర్వహాక అధికారి, దేవస్థాన అభివృద్ధి కమిటీగా, భక్తజన మండలి ఛైర్మన్లు విఫలమయ్యారని విశాఖ జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షులు దాడి జయవీర్ తెలిపారు. జాతర మహోత్సవాలకు ముందు అమ్మవారి మూల విరాట్‌కు రంగులు వేసి అమ్మవారికి ఆలయానికి రంగులు వేయడం ఉత్సవ సాంప్రదాయాలలో భాగంగా ప్రతీ ఏటా అనవాయితీ వస్తుందని తెలిపారు. జాతర మహోత్సవం సమీపిస్తున్నా ఇంతవరకూ దేవాలయానికి వేయవలసిన రంగులు వేయకపోవడం, భక్తుల సౌకర్యార్థం గుడి ఆవరణలో చలువ పందిళ్లు ఏర్పాటు చేయకపోవడం పట్ల ఆయన ఆలయ అధికారులను, అభివృద్ధి కమిటీని ప్రశ్నిస్తున్నారు. దేవాలయానికి రంగులు వేయడానికి టెండర్లు పిలిచి మరలా వాటిని ఎందుకు రద్దు చేశారో కార్యనిర్వహణ అధికారి సమాధానం చెప్పాలని కోరారు. దీనిపై సంబంధిత దేవస్థాన ఉద్యోగులను అడుగగా ఈ సంవత్సరం గుడి రాజగోపురం ప్రాకార మండపం, నిర్మాణాలకు శంకుస్థాపన చేశామని, వాటి పనులు మొదలు పెట్టడం జరుగుతుందని, ఆ సందర్భంలో వస్తే దుమ్ము దూళి గుడిపై పడుతుంది కాబట్టి ఈ సంవత్సరం రంగులు వేయడం విరమించుకున్నట్లు చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉందని జయవీర్ తెలిపారు. బట్టలతో పైన తిరిగితే దూళి పడుతుందని భావించి బట్టలు లేకుండా తిరుగుతారా అని అభివృద్ధి కమిటీని జయవీర్ ప్రశ్నించారు. మూడు లక్షల రూపాయలకు వేయకలిగిన చలువ పందిర్లు పది లక్షల రూపాయలకు గుత్తేదారులకు ఇవ్వడం తెలుసుగానీ లక్షల రూపాయలు ఖర్చు చేసి దేవాలయానికి సాంప్రదాయంగా రంగులు వేయడం తెలీదా అని దాడి జయవీర్ ప్రశ్నించారు. దేవాలయానికి ఆదాయం పేరుతో టిక్కెట్ల రేట్లను విచ్చలవిడిగా పెంచి భక్తులను దోపిడీ చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. భక్తులకు ఉన్న భక్తిని కూడా వ్యాపార దృక్పథం చూస్తూ టిక్కెట్ల రేట్లు ఇష్టారాజ్యంగా పెంచడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వీటన్నింటిపై దేవస్థానం కార్యనిర్వహణ అధికారి సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని, లేకపోతే భక్తుల నుంచి ప్రతిఘటన ఎదుర్కొనవలసి వస్తుందని జయవీర్ తెలిపారు.

విద్యార్థులకు పరీక్షల కిట్ పంపిణీ



పరీక్షల కిట్లను పంపిణీ చేస్తున్న పూర్వపు విద్యార్థులు

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
పట్టణంలోని గవరపాలెం జీవీఎంసీ హైస్కూలు 1987-88 పదవ తరగతి చదివిన పూర్వపు విద్యార్థులు ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న 51మంది విద్యార్థులకు పరీక్షల కిట్ పంపిణీ చేశారు. ప్యాడ్, పెన్నులు, స్కేలు, ఎరేజర్, సార్పనర్, పెన్సిల్ బాక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో అప్పటి పూర్వపు విద్యార్థులు వేలం నూకరాజు, కర్రి అప్పారావు, మల్లేశ్వరరావు, సూరిశెట్టి రామచంద్రరావు పాల్గొన్నారు. విద్యార్థులకు పరీక్షల నిమిత్తం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయులు ఎ.సూర్యనారాయణ, ఉపాధ్యాయులు కె.రాము, కె.నాగేశ్వరరావు, కె.దుర్గాప్రసాద్, పి.రమాకాంత్ పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాదితులకు చేయూత



బాదితులకు వస్తువులు అందిస్తున్న దృశ్యం

గాజువాక : న్యూస్‌లీడర్
పేదలకున్న కష్టాలను తీర్చేందుకు మానవతా దృష్టితో ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని ప్రేమ సమాజం సంస్థ ఉపాధ్యక్షులు బుద్ధ శివాజి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పెదగంట్యాడ మండలం ఉప్పర కాలనీలో జరిగిన అగ్ని ప్రమాధ బాదితులను సామాజిక భాద్యతలో భాగంగా శుక్రవారం సంస్థ తరపున స్టీల్ బిందెలు, దుప్పట్లు, వివిధ వంట సామాగ్రిని బాధితులకు అందించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంభవించి రోడ్డున పడ్డ బాదితుల కష్టాలు ఊహించనవిగా ఉంటాయని తెలిపారు. ప్రమాదాల్లో సర్వం కోల్పోయిన వారికి మేమున్నామంటూ సమాజం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయకార్యదర్శి కోన జగదీశ్వరరావు, సంస్థ మెంబర్లు ఎస్ అప్పలరాజు, పి గణపతి, విఆర్‌ఓ ఆనంద్, వార్డు తెదెపా అధ్యక్షులు గంటా అబ్బాయి, సంస్థ ప్రతినిధులు, సభ్యులు, అగ్నిబాధితులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి దుప్పట్లు వితరణ



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: కేంద్ర గౌరి(గవర) సేవాసంఘం ఆధ్వర్యంలో నిర్మించిన దువ్వాడలో ఉన్న ఓల్డేజ్ హోమ్‌కు ప్లేట్లు, బెడ్షీట్స్ వితరణ కార్యక్రమం శనివారం చేపట్టారు. సంఘ ఉపాధ్యక్షుడు విల్లూరి శ్రీనుకు దాతలు అందజేశారు. కాండ్రేగుల రామారావు 35 భోజనం ప్లేట్స్ దాడి వెంకటేష్ 6 బెడ్‌షీట్లను అందచేశారు. ఈ సందర్భంగా కేంద్ర గౌరీ (గవర) సేవాసంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ కూడు, గూడు, గుడ్డ, నీడ లేనటువంటి వయోవృద్ధులు ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మళ్ల అప్పలరాజు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

తోట పోలమాంబ తీర్థమహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

ఎన్ఏడి, న్యూస్‌లీడర్:
స్థానిక జీవీఎంసీ 67వ వార్డు బాజీ జంక్షన్ కూడలి లో ఈ నెల 11న తోట పోలమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం (పండుగ మహోత్సవం) జరుగుతుందని ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్, తోట పోలమాంబ సేవా సంఘం అధ్వర్యంలో జరుగుతుందని అధ్యక్షుడు చెంగల హరినాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. అదే రోజు ఉదయం 5.30నిమిషాల నుండి అమ్మవారికి దర్శనాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఇప్పటికే ఆలయంలో ఈ పండుగ మహోత్సవం పురస్కరించుకుని ఏర్పాట్లు పూర్తయ్యాయని క్యూలైన్లు, మంచినీటి, వసతి భక్తుల కొరకు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అమ్మవారి దర్శనార్థం ప్రముఖులు, రాజకీయ నాయకులు రానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు.



ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్:
స్థానిక జీవీఎంసీ 33వార్డు తాటిచెట్లపాలెంకి చెందిన మల్ల కళ్యాణి అనారోగ్యంతో ఉండటంతో వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 84590 ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్‌రాజు చేతులమీదుగా సీతమ్మధార ఆయన క్యాంపు కార్యాలయంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు పరుశురాం, నగర ఉపాధ్యక్షురాలు శ్యామల దీపికా, సిబ్బంది, జన్మభూమి కమిటీ సభ్యులు స్థానికులు మహిళలు పాల్గొన్నారు.



సంచలన వార్తాపత్రిక
లీడర్
ఉత్తరాంధ్ర జోన్
విశాఖపట్నం
ఆదివారం 11-3-2018

12 నుంచి ఒంటిపూట బడులు

విజయనగరం, న్యూస్‌లీడర్ : రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలు ప్రకారం ఈనెల 12తేదీ నుంచి ఒంటిపూట బడులు నిర్వహించనున్నామని జిల్లా విద్యాశాఖాధికారి జి.నాగమణి ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఒంటిపూట బడులను ప్రకటించిందని తెలిపారు. 12 తేదీ నుంచి ఉదయం 7.45 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలు వరకు మాత్రమే పాఠశాలు నిర్వహించాలని అన్ని మండలాల ఎంఇఒలు, హెచ్‌ఎంలు ఈ ఉత్తర్వులను పాటించాలని డిఈఓ తెలిపారు.

ఐఎన్ఎస్ వీరబాహులో రక్తదాన శిబిరం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: తూర్పు నౌకాదళ స్వర్ణోత్సవాల్లో భాగంగా నావికాదళ సిబ్బంది శుక్రవారం రక్తదానం చేశారు. సబ్‌మెరైన్ బేస్ డిపోలోని ఐఎన్ఎస్ వీర బాహులో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని తూర్పు నౌకాదళ సబ్‌మెరైన్స్ కమాండింగ్ కమాండర్ వీఆర్ పేష్వా ప్రారంభించారు. ఏఎస్ రాజా వాలంటరీ బ్లడ్ బ్యాంక్ సహకారంతో ఈ క్యాంప్ నిర్వహించారు. 160 మంది నౌకాదళ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు రక్తదానం చేశారు. నేవీ కుటుంబ సభ్యులు సైతం ఈ రక్తదాన శిబిరంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

మొక్కజొన్న సాగుపై అవగాహన

కోటబొమ్మాళి,న్యూస్‌లీడర్: పొలంలో దుక్కిలేకుండా వేసవిలో మొక్క జొన్న సాగుచేసే విధానంలో అవగాహన కల్పించంలో భాగంగా మండల వ్యవసాయాధికారి ఎస్. శ్రీనివాసరావు అధ్వర్యంలో వ్యవసాయశాఖ బృందం రైతులకు మెలుకవులు తెలిపారు. మండలంలో గల ఎత్తురాళ్ళపాడు గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రజ్ఞులు డాక్టర్ చిన్నమనాయుడు, డాక్టర్ జోగారావు, టెక్కలి ఏడీఏ ఆర్. రవిప్రకాశ్, రైతు శిక్షణ కేంద్రం నుంచి డీడీఏ శ్రీధర్, ఏఓ బాలక్రిష్ణ, అభ్యుదయ రైతు బివి. రమణమూర్తి, సర్పంచ్ ఎస్.భాస్కరరావు, ఏఈఓ మంగమ్మ, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబికరానికి విశేష స్పందన

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ మండలంలో గల చిన్నహరిశ్చంద్రపురం గ్రామంలో రాగోలు జేమ్స్ ఆసుపత్రి వారి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వాహించారు. ఈ శిబిరంలో 241 మంది వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 35 మందికి మెరుగైన చికిత్స కోసం జేమ్స్‌కు తరలించారు. రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జేమ్స్ ఆసుపత్రి డాక్టర్లు ఎస్. ఎల్ప్, పీఆర్ఓ బి. అప్పన్న, నర్సింగ్ సుబ్బలక్ష్మి, ఫార్మాసిస్ట్ జి.శ్రీదేవి, ప్రభుత్వ పాఠశాల ప్రాధానోపాధ్యాయుడు పి. జోగారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ నవమి ఉత్సవాల గోడ పత్రిక విడుదల



శ్రీరామనవమి సందర్భంగా గోడపత్రిక అవిష్కరిస్తున్న దృశ్యం

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : ఈ నెల 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్న శ్రీరామనవమి ఉత్సవాలను ఈ ఏడాది వైభవంగా నిర్వహించేందుకు మండలంలోగల చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ రామమందిరంలో జరుగు శ్రీరామనవమి ప్రచారానికి ఉపకరించే గోడ పత్రికలను ఆ గ్రామ సర్పంచ్ గొండు లక్ష్మణరావు, గ్రామపెద్దలు మెండ తిరుపతిరావు, హనుమంతు వెంకటరావు, యూత్‌లీడర్ ఇప్పిలి రమేష్‌లు అవిష్కరించారు. ఈ సందర్భంగా 25తేదీ మధ్యాహ్నం 12గంటల నుండి సుమారు 10వేలు మందికి అన్నసమారాధన ఉంటుందని భక్తులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గిరి అనురాగా హస్తం బాగుంది: పిఓ



పరిశీలిస్తున్న ఐటీడీఏ పీఓ శివశంకర్

సీతంపేట, న్యూస్‌లీడర్ .గిరిఅనురాగా హ స్తం పథకంలో భాగంగా ప్రతి నెల 9వ తేదీన గర్భిణీ స్త్రీలకి పెట్టే ఉచిత భోజనాన్ని పౌష్టికాహారంఅందించే విధంగా అమలు చేయాలని ఐటిడిఏ పిఓ యల్.శివశంకర్ కోరారు .సీతంపేట సామాజిక అసుపత్రిలో పథకం అమలు తీరును శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు .పీఓగర్భిణీ స్త్రీలతోమాట్లాడి వారికి అందుతున్న సేవలు గూర్చి ,భోజనం బాగుందా అని అడిగి తెలుసుకున్నారు . 110గర్భిణీ ఇక్కడ సేవలు ప్రైవేట్ హాస్పిటల్ తలపిస్తున్నాయని ,పిఓకివివరించారు ,దీనికి పీఓసంతృప్తి చెందారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ డియం%ఎ% హెచ్ఓ.డ్రా.నరేషకుమార్,డీఈ సింహాచలం ,ఏఈవీర్రాజు,ఐసీడీఎస్ సిబ్బందిపాల్గొన్నారు

తొలిసిరిపల్లిలో తెలుగుదేశం దళితతేజం



అంబేద్కర్ చిత్రపటానికి పులమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

టెక్కలి, న్యూస్‌లీడర్ : దళితతేజం-తెలుగుదేశం టెక్కలి మండలం,తొలిసిరిపల్లి పంచాయతీ మునసబ్ పేట గ్రామంలో దళిత వాడలో మండల ఎస్సీ సెల్ పేర.మురళీధర్ అధ్యక్షతన ఎంపీపీ.మట్టసుందరమ్మ ,జడ్పీటీసీ కర్గిక.సుప్రియ,తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్ బాగది. శేషగిరిరావు, మండల వైస్ ప్రెసిడెంట్, హనుమంతు రామకృష్ణ, జిల్లా కార్యదర్శి రెయ్యి, ప్రీతిష్ చంద్ర,మట్ట పురుషోత్తం దళితుల చేస్తు న్న అభివృద్ధికి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు వివరించడం జరిగినది ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ నిరుద్యోగులకు చిన్నతరహా పెట్టుకొనేందుకు ఉపాధి అవ కాశాలు కల్పించడం అభివృద్ధి కి దోహదపడుతుంది గ్రామాల్లో కరపత్రాలను పంచుతూ మూడున్నర తెలుగుదేశం ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు వివరించారు.ఆ గ్రామం యొక్క సమస్యలు రాష్ట్ర మంత్రి అచ్చంనాయుడు దృష్టిలో పెడతామని అన్నారు ,సూర్యం,గ్రామస్తులు హాజరయ్యారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ సీజనల్ వ్యాధుల వల్ల జిల్లాలో ఎటు వంటి మరణాలు సంభవించకుండా ఉండేందుకై పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొదించి అమలు పర్చాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ వైద్యాధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరు కల్లా కార్యాచరణ ప్రణాళికలను సిద్ధంచేసి ఏప్రిల్ నుండి అమలు చేయాలని ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, జి.వి.ఎం.సి. వైద్యాధికారులతో ఆయన సమావేశననమై సీజనల్ వ్యాధుల నియంత్రణకు వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తం కావాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నుండి ఎండలు, తదనంతరం వర్షాల వల్ల వాతావరణంలో పెను మార్పులు సంభవిస్తూ సీజనల్ వ్యాధుల ప్రభనవలే అవకాశాలు ఉన్నాయన్నారు. మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా తదితర సీజనల్ వ్యాధుల వల్ల జిల్లాలో ఎటు వంటి ఆరోగ్య సమస్యలు, మరణాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జీవీఎంసీ. పరిధిలో డెంగ్యూ, చికున్ గున్యా, ఏజన్సీ ప్రాంతాల్లో మలేరియా వ్యాధులు ఎక్కువగా ప్రబలు తున్నాయన్నారు. ఈ వ్యాధులు విస్తృతంగా ప్రబలే ప్రాంతాలను ముందుగా గుర్తించి మ్యాపింగ్ చేయాలని, ఆప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్-2 ఎ.శిరి, అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి దా.విజయలక్ష్మీ, జిల్లా మలేరియా అధికారి కుమార్, పి.హెచ్.సి.ల వైద్యాధికారులుతదితరులతో పాటు జి.వి.ఎం.సి. ప్రధాన వైద్యాధికారి, సహాయ వైద్యాధికారులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వేర్వేరు చోట్ల ఇద్దరు మృతి

విజయనగరం, న్యూస్‌లీడర్ : రైలు ఢీకొని వేరేవరు చోట్ల ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్టు జిఆర్‌పి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఎల్.కోట వద్ద 300 అడుగుల దూరంలో గుర్తు తెలియని వ్యక్తిని ఎల్.కోట ,మల్లివీడు రైల్వేస్టేషన్ మధ్యలో రైలు ఢకొని మరణించినట్లు తెలిపారు. మృతుడి 50 -70 సంవత్సరాలు మధ్య ఉంటుందన్నారు. మతుడి వద్ద 8886443096 నెంబర్ గల సెల్ ఫోన్ ఉన్నట్టు గుర్తించామన్నారు. రెండో సంఘటనలో అదే ప్రదేశంలో కొత్తసింగరాయి గ్రామానికి చెందిన నిరుజోగి తేజ అనే యువకుడు రైల్ పట్టాలు దాటున్న సమయంలో గుర్తు తెలియని రైలు ఢకొని మరణించినట్టు తెలిపారు. పూర్తి సమాచారం కోసం 9490727521 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ రెండు ఘటనలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు .

సమాజ సేవలో రైల్వే



కార్యక్రమంలో పాల్గొన్న డిఆర్‌ఎం ముకుల్ శరణ్ మాథుర్, ఏడీఆర్‌ఎం కె ధనుంజయరావు, తదితరులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సామాజిక చైతన్యంలో తాము ఉన్నామంటూ ఈస్ట్‌కోస్ట్ రైల్వే వాల్తేర్ డివిజన్ నిరూపించుకుంది. శుక్రవారం డిఆర్‌ఎం కార్యాలయం వద్ద రెడ్ ఎఫ్ఎం బాబాయ్ -అబ్బాయ్ టీం ఏర్పాటు చేసిన బుక్ ట్రక్ కార్యక్రమంలో డివిజనల్ రైల్వే మేనేజర్‌తో సహా సిబ్బంది పాల్గొన్నారు. పేద విద్యార్థుల కోసం పుస్తకాలు, పెన్నులు, స్టేషనరీ సేకరించే కార్యక్రమాన్ని రెడ్ ఎఫ్ఎం చేపట్టింది. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఎం ముకుల్ శరణ్ మాథుర్, ఏడీఆర్‌ఎం కె ధనుంజయరావు, అన్ని విభాగాలకు చెందిన రైల్వే ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని తమ వంతుగా పెన్నులు, పుస్తకాలు, పెన్సిళ్లు, స్టేషనరీ సామాగ్రి అందించారు. వీటిని స్కూల్‌కి వెళ్లే పేద విద్యార్థులకు పంచనున్నారు. ఈ సందర్భంగా డిఆర్‌ఎం మాథుర్ మాట్లాడుతూ బుక్ ట్రక్ కార్యక్రమంలో భాగమైనందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎల్ అశోక్‌రావు, వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అధికార బలంతో ప్రజల ఆస్తుల దోపిడీ



సమావేశంలో మాట్లాడుతున్న మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం, న్యూస్‌లీడర్ నిన్నటివరకు కేంద్రమంత్రిగా పనిచేసిన అశోక్‌గజపతిరాజు, రాష్ట్ర మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావులు తమకున్న అధికారాన్ని అడ్డంపెట్టుకొని ప్రజల ఆస్తులను దోపిడీ చేసుకోవడంలో సఫలమయ్యారని జిల్లా వై.యస్సార్.కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) ఆరోపించారు. స్థానిక సత్యాకార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్టేటు ఏబాలిస్ యాక్టుకి ముందు విశాఖ జాతీయ రహదారి ప్రక్కనగల చెల్లూరు పరిధిలోని లెప్రసీమి షన్ స్థలం అప్పట్లో ఇంగ్లాండ్ వారికి రాజులు లీజుకిచ్చారని, లీజు కాలపరిమి తి పూర్తయిన పిదప సదరు స్థలం లీజుదారులు కలక్టరుకి అప్పగించారని, అస్థలంలో ప్రభుత్వ రంగ సంస్థలు నిర్మాణానికి నాటి మంత్రి బొత్స సత్యనారాయణ ప్రతిపాదనలు చేస్తే ఆ స్థలం తమదని అశోక్‌గజపతిరాజు న్యాయస్థానానికి వెళ్లడం అతనిలోని స్వార్థ బుద్ధిని తెలియ జేస్తుందని మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇప్పటికీ ఆ భూమి సుమారు 100 ఎకరాలు ప్రభుత్వ ఆధీనంలో ఉందని ఆయన తేటతెల్లం చేశారు. పట్టణ మధ్యలో ఒకనాడు మహారాజా ఆసుపత్రిగా పేరొందిన ప్రస్తుత రైతుబజారు స్థలాన్ని తమకు అప్పగించాలని అశోక్‌గజపతిరాజు 2003లో ధరఖాస్తు చేస్తే పద్నాలుగేళ్ల తరువాత ఈ స్థలం వారికి అప్పగిస్తున్నట్లు ప్రభుత్వం జి.ఓ.విడుదల చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో డి.సి.సి.బి.వైస్‌చైర్మెన్ చనమల వెంకటరమణ, జిల్లా పార్టీనేతలు పిళ్ళా విజయకుమార్, అంబళ్ల శ్రీరాములునాయుడు, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి అవనాపు విజయ్, పార్వతీపురం నియోజకవర్గం సమన్వయకర్త అలజంగి జోగారావు, పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మంత్రి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా వసతుల కోసం భూములు కేటాయింపు

జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

విజయనగరం, న్యూస్‌లీడర్ జిల్లాలో తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మంజూరైన క్రీడావికాస కేంద్రాలు, జిల్లా కేంద్రంలోను, తాటిపూడి రిజర్వాయరులో మంజూరైన క్రీడా వసతుల కల్పనకు అవసరమైన భూముల కేటాయింపు త్వరగా పూర్తిచేసి వాటి పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో క్రీడా వసతుల కల్పనకు మంజూరు చేసిన పనుల పురోగతిపై కలెక్టర్ శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ శ్రీకేష్ లత్కర్‌తో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంజూరైన పనులు ఏ దశలో వున్నదీ సెట్విజ్ సి.ఇ.ఓ. మునుకోటి సత్యనారాయణను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్, విద్యా, సంక్షేమ మౌలిక వసతుల సంస్థల అధ్వర్యంలో ఈ పనులు జరుగుతున్నట్లు సి.ఇ.ఓ. వివరించారు. జిల్లాలో తొమ్మిది నియోజకవర్గాలకు ఒక్కొక్కటి రెండు కోట్లతో, గుమ్మలక్ష్మీపురంలో ఎస్.టి. సబ్‌ప్లాన్ నిధులతో మరొకటి కలసి మొత్తం పది క్రీడావికాస కేంద్రాలు మంజూరయ్యాయన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కె.వి.మురళి, తహశీల్దార్ గోవింద, డిఎస్‌డిఓ సూర్యారావు డ్వామా ఏపిడి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రెండు ఆటోల ఢీకొని ఏడుగురికి తీవ్ర గాయాలు

బొబ్బిలి, న్యూస్‌లీడర్ : మండలంలోని కోమటిపల్లి వద్ద రాత్రి సమయంలో రెండు ఆటోలు ఢీకొనడంతో ఏడుగురికి తీవ్రగాయాలయ్యాయి. బొబ్బిలి నుంచి సుభద్ర, కలవరాయిలకు చెందిన ఆటో డ్రైవర్లు ఇంటికి వెళ్లి పోతున్నారు. రెండూ పక్కనే వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో అందులో ప్రయాణిస్తున్న ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. ఎస్ఐ రాజారవీంద్ర ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను సిహెచ్‌సికి తరలించారు. జి.సింహాచలం, జి.పైడితల్లి, ఎస్.వేణు, పి.అప్పయ్య, జి.త్రినాధరావు, ఎన్.లచ్చయ్య, కె.మురళి గాయపడ్డారు. సింహాచలం, పైడితల్లి, వేణులకు తలపై బలమైన గాయాలవడంతో విజయనగరం తరలించారు. ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉప్పర కులస్తులకు సబ్సిడీ రుణాలు



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షులు ఏడుకొండలు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : ఉప్పర కులస్థులు రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన వారని, అలాంటి వారిని బి.సి. 'డి' గ్రూపు నందు చేర్చారని, దీనిని అర్థం చేసుకున్న రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు వారికోసం ప్రత్యేక ఫెడరేషన్ స్థాపించి ఆర్థికంగా ఆదుకుంటున్నారని ఉప్పర కోపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ అధ్యక్షులు ఏడుకొండలు తెలిపారు. స్థానిక ప్రభుత్వ అతిథిగృహంలో విలేకరుల తో మాట్లాడారు. ఉప్పర కులస్థులకు గత మూడేళ్లలో 130 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని, ఈ ఏడాది రూ .80 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఈ 80 కోట్లలో 40 కోట్ల రూపాయలనుం బ్యాంకు రుణాలుగా అందించడం జరుగుతుందని, 40 కోట్ల రూపాయల సబ్సిడీ వుంటుందని అన్నారు. ఉప్పర కులానికి చెందిన వారు 15 మంది గ్రూపుగా ఏర్పడి రుణాలకు దరఖాస్తు చేసుకుంటే 30 లక్షలను మంజూరు చేస్తూ, 15 లక్షల రూపాయలను సబ్సిడీగా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నుండి మరో కొత్త పథకం చంద్రన్న పెళ్లి కానుక కార్యక్రమాన్ని అమలుకు శ్రీకారం చుట్టిందని, ఈ పథకం కింద బిసీలకు వివాహం నాడే రూ.35 వేల రూపాయలను అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఉప్పర కులస్థులకు అందిస్తున్న అన్ని రకాల పథకాలను ఈ కులస్థులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ సమావేశంలో ఉప్పర కుల నాయకులు పాల్గొన్నారు.

ఏపీఈపీడీసీఎల్‌కు ఐఎస్‌జీఎఫ్ అవార్డు



అవార్డు అందుకుంటున్న విజయలలిత

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :గ్రామీణ విద్యుదీకరణ ప్రాజెక్టులను సమర్థవం తంగా అమలు పరిచినందుకు ఐఎస్‌జీఎఫ్ ఇన్నోవేషన్ అవార్డ్సు-18 డైమండ్ అవార్డును ఏపీఈపీడీసీఎల్ సొంతం చేసుకుంది. వంద శాతం విద్యుదీకరణ పనులను సాధించేందుకు గాసు యుటిలిటీ ద్వారా ఉత్తమ గ్రామీణ విద్యుదీకరణ ప్రాజెక్టుల విభాగంలో అంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఈ అవార్డును పొందింది.ఈ అవార్డును ఏపీఈపీడీసీఎల్ చైర్మన్ హెచ్‌ఎం.దొర తరఫున చీఫ్ జనరల్‌మేనేజర్ వి.విజయలలిత కేంద్ర విద్యుత్ శాఖ అడిషినల్ సెక్రటరీ బీఎన్ శర్మ చేతుల మీదుగా అందుకున్నారు.

25 నుంచి శ్రీకరకచెట్టు పోలమాంబ జాతర



పోస్టర్ అవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ నెల 25వ తేదీ నుంచి ఏప్రిల్ 24వ తేదీ వరకు శ్రీ కారకచెట్టు పోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాలు జరపనున్నట్టు ఆలయ కమిటీ తెలిపింది ఈ సందర్భంగా ఈ వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు చేతుల మీదుగా అవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పోతనరెడ్డి, కాళ్ళ శంకర్, ధర్మకర్తల సభ్యులు, ఆలయ సిబంది పాల్గొన్నారు

ఏవీఎన్‌లో ప్రాంగణం ఎంపికలు



ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్థానిక ఏవీఎన్ కళాశాల ప్రాంగణంలో పీఆర్ఓ కెమికల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎంపికలు జరిపింది. ఈ ఎంపికల్లో ఏఈజీఐఎస్, కార్వాయా, డాటా మేనేజ్‌మెంట్ సర్వీసెస్, హెచ్‌జీఎస్, పలు సంస్థలు హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్‌లు, బీపీఓలకు మౌఖిక పరీక్షలు నిర్వహించారు. ఈ ప్రాంగణ ఎంపికలో ఏవీఎన్ కళాశాలకు చెందిన 13మంది ఎంపికైనట్టు కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి కెప్టెన్ డాక్టర్ ఎస్.రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయప్రకాష్ మాట్లాడుతూ ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగాలు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఎస్.శ్రీనివాస్,కృష్ణవేణి, పద్మజారావు, చైతన్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అక్షయ పాత్ర సేవలు అభినందనీయం



క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : అక్షయ పాత్ర ఫౌండేషన్ , ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ సంయుక్తంగా నిర్వహించిన నాలెడ్జి షేరింగ్ పేరిట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్దిలపాలెం, నక్కవానిపాలెంలో మున్సిపల్ పాఠశాలల్లో పిల్లలకు ఉచితంగా భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణి, శృతి సాగర్ దాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న అక్షయ పాత్ర ఫౌండేష్ సంస్థను ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ కొనియాడింది.

డిగ్రీ ఫలితాల్లో శ్రీకాశ్యప్ విద్యార్థుల ప్రభంజనం



విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆంధ్ర విశ్వ విద్యాలయం తృతీయ సంవత్సరం ఐదవ సెమిస్టర్ డిగ్రి ఫలితాలలో రామాటాకీసు వద్ద ఉన్న శ్రీకాశ్యప్ డిగ్రి కళాశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, అధ్యాపక సిబ్బందిని కళాశాల సెక్రటరి, కరస్పాండెంట్ టి.ఎర్.యస్. వర్మ అభినందించారు.ఈ కర్యాక్రమంలో డైరెక్టర్ యస్.యన్. మూర్తి, ప్రిన్సిపాల్ డి. శ్రీనివాస రావు అకడమిక్ కో-అర్డినేటర్ కె. వెంకటేష్ అధ్యాపక సిబ్బంది ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రిన్సిపాల్ డి. శ్రీనివాస రావు మాట్లాడుతూ డిగ్రితో బాటు బ్యాంకు పీఓ స్టాఫ్ సెలెక్షన్స్ కమిషన్ , అర్.అర్.బి , క్యాంపస్ రిక్రూట్మెంట్‌లో తమ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలియజేసారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

విశాఖపట్నం ఆదివారం 11-3-2018



ఉగ్రవాదులను పోషిస్తున్న మీరా.. మాకు చెప్పేది

పాక్‌పై ధ్వజమెత్తిన భారత్

ఐక్యరాజ్య సమితి:
కశ్మీర్ విషయంలో పాకిస్థాన్ ఐక్యరాజ్యసమితిలో చేస్తున్న ఆరోపణలను భారత్ తిప్పి కొట్టింది. పాక్‌ను ఉగ్రవాద దేశంగా పరిగణిస్తూ భారత్ విమర్శలు చేసింది. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న మీరు మాకు పాఠాలు చెప్తున్నారా అని ప్రశ్నించింది. హక్కుల గురించి మీరు చెప్తే నేర్చుకోవాల్సిన పరిస్థితుల్లో భారత్ లేదని ఐరాసలో భారత కార్యదర్శి పాక్‌పై ధ్వజమెత్తారు. ఐరాసలో పాకిస్థాన్ కశ్మీర్ అంశాన్ని లేవనెత్తింది. జమ్ముకశ్మీర్‌లో ప్రజాభిప్రాయ సేకరణ విషయమై వాదించింది. అదే విషయాన్ని నిన్న మరోసారి లేవనెత్తడానికి ప్రయత్నించడంతో ఐరాసలో భారత రెండో కార్యదర్శి మిని దేవి కుమమ్ పాక్‌పై విమర్శలకు దిగారు.

'ఓ విఫలమైన దేశం నుంచి ప్రజాస్వామ్యం, మానవ హక్కులపై పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం లేదు. ఉగ్రవాదులను అరికట్టడంలో పాక్ విఫలమైన దేశం. అక్కడ ఉగ్రవాదులు స్వేచ్ఛగా తిరుగుతున్నారు.

అలాంటిది పాక్ భారత్‌లో మానవ హక్కుల పరిరక్షణ గురించి లెక్చర్లు ఇస్తోంది' అని కుమమ్ పాక్‌పై విమర్శలు చేశారు. అప్పుడు ఒసామా బిన్ లాడెన్‌ను పాక్‌లోనే దొరికాడు. తాజాగా ముంబయి దాడుల కీలక సూత్రధారి హాఫీజ్ సయీద్ అక్కడ స్వేచ్ఛగా తిరుగుతున్నాడు అని అన్నారు. 2008 ముంబయి దాడులు, 2016లో జరిగిన పఠాన్‌కోట్, ఉరి దాడుల్లో న్యాయం కోసం భారత్ ఎదురుచూస్తోందని, ఈ ఘటనలపై పాక్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సయీద్‌ను ఐరాసతో పాటు అమెరికా కూడా అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించిన సంగతి తెలిసిందే.

భారత్ సరిహద్దులో పాక్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని కుమమ్ ఆరోపించారు. పాక్ కశ్మీర్ అంశంపై మాట్లాడడానికి ముందు పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను ఖాళీ చేసి వెళ్లాలని అన్నారు. జమ్ముకశ్మీర్‌లో ఉన్న అసలైన సమస్య ఉగ్రవాదమని తెలిపారు. పాకిస్థాన్ నుంచి లేదా దాని ఆధీనంలోని ప్రాంతాల నుంచే ఉగ్రవాదులు ప్రవేశిస్తున్నారని కుమమ్ ఆరోపించారు.

అమెరికాలో తెలుగు విద్యార్థి దుర్మరణం

హైదరాబాద్ :
సరదాగా బోటింగ్ కోసం వెళ్లిన అతడిని మృత్యువు కబళించింది. తీవ్ర విషాదాన్ని మిగిల్చిన ఈ సంఘటన అమెరికాలోని నార్త్ కరోలినా క్యారీలో చోటుచేసుకుంది. ఏపీకి చెందిన దేవినేని రాహుల్ (19) తన తల్లిదండ్రులతో కలిసి అమెరికాలో నివాసం ఉంటున్నాడు. బుధవారం సాయంత్రం స్నేహితులతో కలిసి సరదాగా బోటింగ్‌కు వెళ్లాడు. అయితే ప్రమాదవశాత్తు పడవ మునిగిపోవడంతో రాహుల్, అతని స్నేహితుడు నదిలో పడిపోయారు. ఇది గమనించిన స్థానికులు వెంటనే వీరిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనలో రాహుల్ మృతి చెందగా, అతని స్నేహితుడు గాయపడ్డాడు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్‌బీఐ అధికారులకి సీబీఐ షాక్





కోల్‌కత్తా :
పంజాబ్ నేషనల్ బ్యాంకులో చోటు చేసుకున్న భారీ కుంభకోణం అనంతరం, బ్యాంకు మోసాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో అతిపెద్ద దిగ్గజమైన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ)లో రూ.4.12 కోట్ల మోసం జరిగినట్టు వెల్లడైంది. దీనికి సంబంధించి ఎస్‌బీఐ అధికారులపై, ఓ ప్రైవేట్ సంస్థకు చెందిన డైరెక్టర్లపై సీబీఐ కొరడా ఝుళిపించింది.

ఎస్‌బీఐలో రుణ మోసానికి పాల్పడిన ఎనిమిది ఎస్‌బీఐ అధికారులపై, సంస్థకు చెందిన ఐదుగురు డైరెక్టర్లపై కేసు నమోదుచేసినట్టు సీబీఐ పేర్కొంది. ఎస్‌బీఐ చేసిన ఫిర్యాదు మేరకు సీబీఐ వీరిపై కేసు నమోదు చేసింది. కంపెనీకి చెందిన డైరెక్టర్లు పశ్చిమబెంగాల్‌లోని రెండు ఎస్‌బీఐ బ్రాంచులకు చెందిన అధికారులతో కలిసి ఈ మోసానికి పాల్పడ్డారని సీబీఐ పేర్కొంది. ఫుడ్ ప్రాసెసింగ్ బిజినెస్ కోసం ఈ ప్రైవేట్ సంస్థ రూ.4.45 కోట్ల రుణం తీసుకుంది. ఈ లావాదేవీలు 2009 నుంచి 2014 మధ్యకాలంలో జరిగాయి. కానీ రుణ గ్రహీత నియమ, నిబంధనలను ఉల్లంఘించారు.

దీంతో 2014 నవంబర్‌లో ఈ అకౌంట్ స్థూల నిరర్థక ఆస్తిగా మారిపోయిందని.. ఈ మోసంతో బ్యాంకుకు రూ.4.12 కోట్ల నష్టం ఏర్పడినట్టు సీబీఐ వెల్లడించింది. ఈ నష్టాల్లో వడ్డీ చెల్లింపులను ఇంకా కలుపలేదు. ఈ మోసానికి సంబంధించి ఎస్‌బీఐ అధికారులు, ప్రైవేట్ సంస్థ డైరెక్టర్లపై సీబీఐ కేసు నమోదుచేసింది. అంతేకాక వారి నివాసాలపై సీబీఐ దాడులు కూడా నిర్వహించింది. కోల్‌కత్తా, డార్జిలింగ్, హాజిపూర్(బిహార్), పెల్లింగ్(సిక్కిం), కూచ్బెహార్(పశ్చిమ బెంగాల్) వంటి మొత్తం 12 ప్రాంతాల్లో రైడ్స్ జరిపింది.

87.89 కోట్ల బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం



ఢిల్లీ:
దాదాపు 16.65కోట్ల పాన్ కార్డులు, 87.89కోట్ల బ్యాంకు ఖాతాలు ఆధార్‌తో అనుసంధానమైనట్లు నేడు పార్లమెంటులో వెల్లడించారు. మార్చి 5వ తేదీ వరకు 16,65,82,421 పాన్ కార్డులు, మార్చి 2వ తేదీ వరకు 87.89కోట్ల బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో లింక్ చేసినట్లు ఆర్థిక శాఖ సహాయ మంత్రి శివ ప్రతాప్ శుక్లా లోక్‌సభలో రాతపూర్వక సమాధానంగా వెల్లడించారు.

మార్చి 2వ తేదీ వరకు దేశంలో దాదాపు 6,811 ఆధార్ నమోదు కేంద్రాలు, అప్‌డేషన్ కేంద్రాలు బ్యాంకు శాఖల్లో పనిచేస్తున్నాయని చెప్పారు. చట్ట ప్రకారం ఆధార్‌కు సంబంధించిన సమాచారాన్ని అధికారిక సంస్థలతో మాత్రమే పంచుకోవాలని, అనధికారిక సంస్థలకు ఆధార్ సమాచారాన్ని పంచుకుంటే శిక్షలు, జరిమానాలు ఉంటాయని తెలిపారు. ఆధార్ చట్టం ఉల్లంఘన నేరమని పేర్కొన్నారు. 2018 మార్చి 31వ తేదీలోగా ప్రతి బ్యాంకు ఖాతాను ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని ప్రభుత్వం గడువు విధించిన సంగతి తెలిసిందే. అలాగే ఆదాయపన్ను పర్మినెంట్ అకౌంట్ నంబర్ (పాన్)ను కూడా ఆధార్‌తో అనుసంధానం చేయాలని తెలిపింది.

నిరాహారదీక్ష చేస్తా: కేజ్రీవాల్ సంచలన ప్రకటన



ఢిల్లీ:
దేశ రాజధానిలో జరుగుతున్న సీలింగ్ డ్రైవ్ ను వెంటనే నిలుపుదల చేయకుంటే తాను నిరాహార దీక్ష చేస్తానని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సంచలన ప్రకటన చేశారు. మార్చి 31లోగా ఈ సమస్యను పరిష్కరించాలని కేంద్రాన్ని డిమాండ్ చేసిన ఆయన, ఆ సమయానికి కేంద్రం స్పందించకుంటే, నిరాహారదీక్షకు దిగి మరింత ఒత్తిడిని పెంచుతామని ఆయన అన్నారు. దక్షిణ ఢిల్లీలోని లజపత్ నగర్‌లో వ్యాపారులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, ఈ విషయంలో వ్యాపారుల్లో ఎంత ఆందోళన ఉందో తనకు తెలుసునని అన్నారు.

ఢిల్లీ నగర మాస్టర్ ప్లాన్ మార్పడం తప్పనిసరని, అయితే, ఇదే సమయంలో చాలా చట్టాలను మార్చాల్సి వుందని కేజ్రీవాల్ అభిప్రాయపడ్డారు.

డీడీఏ చేయాలనుకుంటున్న మార్పులను గతంలో సుప్రీంకోర్టు వ్యతిరేకించిందని గుర్తు చేసిన ఆయన, ఆర్డినెన్స్ నైనా తీసుకు వచ్చి వ్యాపారుల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేశారు. కాగా, ఈ విషయమై శనివారం నాడు ప్రధాని నరేంద్ర మోడీకి తాను లేఖను రాస్తానని, వచ్చే వారంలో కేంద్ర మంత్రి హర్ దీప్ సింగ్ పూరీని కలిసి చర్చిస్తానని తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసేలోగా సమస్యకు పరిష్కారం లభిస్తుందని భావిస్తున్నట్టు తెలిపారు.

రాష్ట్రంలో నిరంకుశ పాలన నడుస్తోంది కోదండరాం



హైదరాబాద్:
పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇన్ని నిర్బంధాలు ఉంటాయని అనుకోలేదని టిజెఎసి చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం వ్యాఖ్యానించారు. మిలియన్ మార్చ్ స్ఫూర్తి సభకు ప్రభుత్వం అనుమతినివ్వకపోవడం వారి నియంతృత్వానికి నిదర్శనంగా ఉందని ఆయన మండిపడ్డారు. ఉద్యమ సమయంలో చేసిన మిలియన్ మార్చ్ జ్ఞాపకాలు ఇంకా కళ్లముందు కదులుతున్నాయన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని విమర్శించారు.

యుద్ధ సైనికుల ఆశ్రమంలో కాల్పులు.. నలుగురు మృతి

కాలిఫోర్నియా:
అమెరికాలో మాజీ యుద్ధ సైనికులు ఉంటున్న ఆశ్రమంలో కాల్పుల ఘటన చోటుచేసుకున్నది. ఓ సాయుధుడు అక్కడ పనిచేస్తున్న ముగ్గురు మహిళలను చంపినట్లు తెలుస్తోంది. శుక్రవారం ఉదయం వెటరన్స్ హోమ్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను ఆధీనంలోకి తీసుకున్న సాయుధుడు ఆ తర్వాత వారిని హతమార్చినట్లు తెలుస్తున్నది. కాలిఫోర్నియా రాష్ట్రంలో ఉన్న నాపా కౌంటీలో ఈ ఘటన జరిగింది. వెటరన్స్ హోమ్‌లో వయసు మళ్లిన యుద్ధ సైనికులు ఉంటున్నారు. యుద్ధం తర్వాత మానసిక సమస్యలతో బాధపడేవారికి అక్కడ చికిత్సను అందిస్తుంటారు. వెటరన్స్ హోమ్‌ను ప్రస్తుతం పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. సాయుధుడు కూడా చనిపోయినట్లు పోలీసులు గుర్తించారు.



లారీ బోల్తా.. డ్రైవర్‌కు స్వల్పగాయాలు



పశ్చిమ గోదావరి :
ధాన్యం లోడుతో వెళ్తున్న ఓ లారీ అదుపు తప్పిబోల్తా పడింది. ఈ ఘటన నరసాపురం మండలంలోని పసలదీవి గ్రామంలో శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. నూతనంగా నిర్మిస్తున్న వంతెన వద్దకు రాగానే లారీ అదుపు తప్పి బోల్తా పడింది. ధాన్యం మొత్తం నేలకొరిగాయి . ఈ ప్రమాదంలో డ్రైవర్‌కి స్వల్పగాయాలయ్యాయి

దండోరా వేసిన ఎంపీ శివప్రసాద్



తిరుపతి:
ఏపీకి ప్రత్యేక హోదా కోసం వినూత్న రీతిలో నిరసన తెలు పుతున్న చిత్తూరు ఎంపీ శివ ప్రసాద్ తాజాగా డప్పు కొడుతూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. డప్పు చప్పుడుతో దండోరా కార్య క్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లను న్నారు. చంద్రగిరి క్లాక్ టవర్ దగ్గర ప్రారంభమైన ఈ కార్య క్రమం చిత్తూరు వరకు అన్ని నియోజకవర్గాల్లోకి వెళ్లనుంది. ఈ సందర్భంగా ఏబీఎన్‌తో ఎంపీ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని నమ్మించి మోసం చేసిందన్నారు. విభజన హామీలు నెరవేరుస్తామని మాటిచ్చి నాలుగేళ్లు గడిచినా ఒక్కటీ నెరవేర్చలేదని విరుచుకుపడ్డారు.

ఏపీ అభివృద్ధి అడుగంటుతోందన్నారు. ప్రజల కోసం పాటుపడే సీఎం చంద్రబాబు నిస్సహాయ స్థితిలో ఉండే పరిస్థితి వస్తోందని చెప్పుకొచ్చారు. రాజకీయాల్లో చంద్రబాబు పోటీ అవుతారని మోదీ కక్ష గట్టారని ఆరోపించారు. ప్రత్యేక హోదా సాధించడం మన హక్కు అని...ఇందుకోసం ప్రజలంతా ఏకమై సాధించుకుందామంటూ దండోరా వేస్తూ ఎంపీ శివప్రసాద్ పిలుపునిచ్చారు.

జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయింపుపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం

జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు



విశాఖపట్నం :
ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శనివారం ఉదయం కాకినాడలోని రంగరాయ మెడికల్ కళాశాల అతిథిగృహములో ప్రారంభమైంది. రెండురోజులు పాటు జరగనున్న ఈ సమావేశంలో తొలుత ఇటీవల మృతిచెందిన జర్నలిస్టులకు ఘనంగా నివాళు లర్పించారు. తదుపరి జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు, ఇండ్ల కేటాయింపు ప్రభుత్వం విషయమై ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించారు. ఇందు కోసం భారీగా కార్యక్రమాలు చేపట్టాలని ప్రణాళికలు సిద్ధం చేసారు. అక్రిడేషన్లు, విద్య, వైద్య సదుపాయాలు, హక్కులు, మరింతగా సాధించుకోవాలని నిర్ణయించారు. ఈ నెలాఖరులోగా ఫెడరేషన్ పదేళ్ళ పండుగను విజయవాడలో ఘనంగా నిర్వహించుకోవాలని, ఇందులో మూడువేలకు తక్కువ లేకుండా జర్నలిస్టులు భాగస్వాములయ్యే విధంగా చూడాలని నేతలు ఆకాంక్షించారు. ఎ.పి. వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి. పరమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఉపాధ్యక్షులు వేణుగోపాల్, కార్యదర్శి నవీన్‌రాజ్, జాతీయ కార్యదర్శి కోటేశ్వరరావు, అన్ని జిల్లాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

మనం రద్దు చేసుకునే ట్రైన్ టికెట్ మరొకరికి బదిలీ చేయవచ్చు



- 24 గంటల ముందు స్టేషన్ మాస్టర్ అనుమతితో
- కన్ఫర్మ్ అయిన టికెట్లకు మాత్రమే బదిలీ చేసుకునే వెసులుబాటు

ముంబై:
ట్రైన్ టికెట్ క్యాన్సిలేషన్ కష్టాలు తీరనున్నాయి. ట్రైన్ టికెట్ బుక్ చేసుకున్న తరువాత క్యాన్సిల్ చేసుకోవాల్సిన అవసరం లేకుండా బంధువులు లేదా తెలిసిన వారికి ఆ టికెట్‌ను బదిలీ చేసుకునే సౌకర్యాన్ని రైల్వే శాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. కన్ఫర్మ్ అయిన టికెట్లకు మాత్రమే ఈ వెసులుబాటు కల్పిస్తున్నామని స్పష్టం చేసింది. ఒకరి టికెట్‌ను మరొకరికి బదిలీ చేసేందుకు రైల్వే శాఖ అనుమతి తప్పని సరి అని పేర్కొంది.

టికెట్‌ను బదిలీ చేసే అధికారం ముఖ్యమైన స్టేషన్లలోని చీఫ్ రిజర్వేషన్ పర్యవేక్షకులకు మాత్రమే కల్పిస్తున్నట్టు రైల్వే శాఖ వెల్లడించింది. ట్రైన్ బయల్దేరేందుకు 24 గంటల ముందు లిఖిత పూర్వక అనుమతి తీసుకుని టికెట్ ను బదిలీ చేయాలని వారికి సూచించింది. విద్యార్థులకు సంబంధించిన టికెట్ ను బదిలీ చేయాలనుకుంటే వారు చదివే విద్యా సంస్థ ప్రిన్సిపల్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని తెలిపింది. ఒక టికెట్ ను ఒకసారి మత్రమే బదిలీ చేయాలని స్పష్టం చేసింది.

వన్డే సిరీస్ ఇంగ్లాండ్ వశం

క్రైస్ట్‌చర్చ్:
న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను ఇంగ్లండ్ గెలుచుకున్నది. అయిదవ వన్డేలో ఇంగ్లండ్ ఏడు వికెట్ల తేడాతో కివీస్‌పై నెగ్గింది. దీంతో వన్డే సిరీస్ 3-2 తేడాతో ఇంగ్లండ్ వశమైంది. చివరి వన్డేలోనూ ఇంగ్లండ్ ప్లేయర్ జానీ బెయిర్‌స్టో చెలరేగి ఆడాడు. బెయిర్‌స్టో సెంచరీ చేయడంతో ఆ టీమ్‌కు విక్టరీ సులువైంది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ కేవలం 223 రన్స్ మాత్రమే చేసింది. కివీస్ ప్లేయర్లు సాంట్నర్ 67, నికోల్స్ 55 రన్స్ చేశారు. అయితే తర్వాత చేజింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌కు బెయిర్‌స్టో మంచి స్టార్ట్ ఇచ్చాడు. 58 బంతుల్లో అతను సెంచరీ పూర్తి చేశాడు. 9 ఫోర్లు, 6 సిక్సర్లతో 104 రన్స్ చేశాడతను. 2019లో స్వదేశంలో జరిగే వన్డే వరల్డ్ కప్ టోర్నమెంట్‌కు ఇంగ్లండ్ గట్టి ప్రిపేరవుతున్నది. ఈ సిరీస్‌తో వరుసగా ఇంగ్లండ్ అయిదు వన్డే సిరీస్‌లను కైవసం చేసుకున్నది. స్కోరుబోర్డు.. న్యూజిలాండ్- సాంట్నర్ 66, నికోల్స్ 55, ఇంగ్లండ్- బెయిర్‌స్టో 104, హేల్స్ 61.



పోటీతత్వం వల్లే అభివృద్ధి : మోదీ



ఢిల్లీ:
రాష్ట్రాల మాదిరిగానే దేశాల మధ్య కూడా పోటీ ఉంటుందని.. ఆ పోటీ తత్వం వల్లే రాష్ట్రాలు, దేశాలు అభివృద్ధి సాధిస్తాయన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఢిల్లీ వేదికగా జాతీయ ప్రజా పతినిధుల సదస్సు శనివారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. సామాజిక న్యాయం, ప్రజాప్రతినిధుల బాధ్యతలపై ప్రసంగించారు. 'సాధారణంగా ఒక విద్యార్థి ఒక విషయంలో బాగా రాణించినా మరో విషయంలో వెనుకబడిపోవచ్చు. అలాగే రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు కూడా ఒకేలా ఉండవు. కొన్ని అభివృద్ధి చెంది ఉంటాయి. మరికొన్ని వెనుకబడిపోయి ఉంటాయి. వెనుకబడిన జిల్లాలు తమ లోపాలను సరిదిద్దుకునే ప్రయత్నం చేయాలి. దేశంలో అభివృద్ధి చెందిన జిల్లాతో పోలిస్తే మనం ఎక్కడున్నామో గమనించాలి. తదనుగుణంగా ప్రణాళిక రచించుకోవాలి. ఇందులో జిల్లా కలెక్టర్ల పాత్ర కీలకం. కలెక్టర్లు ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలతో పోల్చుకోవాలి. అక్కడ అనుసరిస్తున్న విధానాలను పరిశీలించాలి. ఇందుకు కలెక్టర్లకు నాయకులు, ప్రజల భాగస్వామ్యం అవసరం. పనితీరు ఆధారంగానే కలెక్టర్ల బదిలీలు ఉంటాయి' అని మోదీ అన్నారు. ఇక జిల్లాలో అందరు బాలబాలికలకు విద్య అందించి.. అన్ని గ్రామాలకు విద్యుత్ ఇవ్వగలిగినప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఒక గ్రామానికి విద్యుత్ ఉండి మరో గ్రామానికి లేకపోతే అది సామాజిక న్యాయం కాదన్నారు. దీనిపై అన్ని రాష్ట్రాలు చర్చలు జరపాలని ప్రధాని మోదీ సూచించారు.

హిమాలయాల్లో రజనీకాంత్!

మరోసారి ధ్యానం కోసం మంచు కొండల్లోకి



ఆధ్యాత్మికత ద్వారా రాజకీయాల్లో మార్పు తెస్తానని ఇటీవల వ్యాఖ్యానించిన దక్షిణాది సూపర్ స్టార్ రజనీకాంత్, మరోసారి హిమాలయాలకు వెళ్లిపోయారు. తన చిత్రాల షూటింగ్ పూర్తయిన తరువాత హిమాలయాలకు వెళ్లి, ఓ వారం పది రోజులు గడిపి వచ్చే ఆయన, 'కాలా', '2.0' చిత్రాల షూటింగ్ పూర్తి కావడంతో తనకు ఇష్టమైన ప్రాంతాన్ని వెతుక్కుంటూ సామాన్యునిలా బయలుదేరి వెళ్లారు. సూపర్ స్టార్ గా ఆయనకు ఎంత స్టార్ డమ్ ఉన్నా, హిమాలయాలకు ఆయన సాధారణ వ్యక్తిగా వెళతారన్న సంగతి తెలిసిందే. రాజకీయాల్లోకి పూర్తి స్థాయిలో ప్రవేశించే ముందు కొంతకాలం ధ్యానంలో గడపాలని ఆయన భావించిన మీదటే ఈ నిర్ణయం తీసుకున్నారని రజనీ సన్నిహిత వర్గాలు వెల్లడించాయి.

మీ- సేవా కేంద్రాల ద్వారా ఓటీసీ దరఖాస్తుల స్వీకరణ

జేసీ సృజన వెల్లడి




విశాఖపట్నం,న్యూస్‌లీడర్:
వ్యవసాయ భూములను వ్యవసాయేతర అవసరాలకు మార్చుకొనే వీలు కల్పిస్తూ ప్రభుత్వం తాజాగా జారీ చేసిన వన్‌టైమ్ కన్వర్షన్ (ఓటీసీ) ఉత్తర్వులు అమల్లోకి వచ్చాయని జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ జి. సృజన ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ప్రభుత్వం ఓటీసీ ధరలను సవరించిందన్నారు. దీని ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 9 శాతంగా ఉన్న ఫీజును 3 శాతానికి, పట్టణ, నగర ప్రాంతాల్లో ఐదు శాతంగా ఉన్న ఫీజును రెండు శాతానికి కుదించిందన్నారు. ఈ మేరకు నిబంధనల్లో కూడా మార్పులు చేశారని ఆమె తెలిపారు. భూముల మార్కెట్ విలువ మేరకు చెల్లిస్తే వినియోగ మార్పిడి చేస్తామన్నారు. భూ వినియోగమార్పిడి దరఖాస్తులను మీసేవా కేంద్రాల్లో అందించాలన్నారు. వాటిని తహాశీల్దార్లు, ఆర్డీవోలు పరిశీలించి ఆమోదం తెలుపుతారన్నారు. ఒకవేళ చెల్లించాల్సిన నిర్ణీత మొత్తం కన్నా తక్కువగా ఉంటే ఆర్డీవో నోటీసు ఇస్తారని, ఆ ప్రకారం మిగిలిన మొత్తం చెల్లిస్తే ఓటీసీ కింద భూ వినియోగ మార్పిడి చేస్తూ ఉత్తర్వులు ఇస్తారన్నారు. ఆర్డీవో సూచనల మేరకు తహాశీల్దార్లు భూముల పరిశీలన, మార్కెట్ విలువ తదితర అంశాలను మరోసారి పరిశీలన చేస్తారని ఆమె తెలిపారు. దరఖాస్తు దారులు తప్పనిసరిగా మీ -సేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేయాలన్నారు.

షమిపై బీసీసీఐకి ఫిర్యాదు చేస్తా



కోల్‌కతా: ఇప్పటికే బీసీసీఐ కాంట్రాక్టు పోయింది. ఐపీఎల్‌లో ఆడే దానిపై స్పష్టత లేదు. ఇది ప్రస్తుతం టీమిండియా పేసర్ మహమ్మద్ షమి పరిస్థితి. తనను చంపించడానికి ప్రయత్నించిన షమి మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడి ఓ పాకిస్థానీ అమ్మాయి నుంచి డబ్బు తీసుకున్నాడని ఆయన భార్య హసీన్ జహాన్ తెలిపింది. తాజాగా హసీన్.. త్వరలో ముంబయి వెళ్లి బీసీసీఐ ప్రతినిధులను కలుస్తానని, షమిపై ఫిర్యాదు చేస్తానని తెలిపారు.'త్వరలో బీసీసీఐ ప్రతినిధులను కలిసి.. షమిపై ఫిర్యాదు చేస్తా, తగిన చర్యలు తీసుకోమని కోరతా. ఈ రోజు నేను ఈ సమస్యను బీసీసీఐ దృష్టికి తీసుకువెళ్లకపోతే భవిష్యత్తులో ఎవరైనా ఇలాంటి ఘటనలకు పాల్పడే అవకాశం ఉంది. అందుకే బీసీసీఐని కలవాలని అనుకుంటున్నా' అని హసీన్ తెలిపింది. గత మూడు రోజుల నుంచి వరుసగా హసీన్ చేస్తున్న వ్యాఖ్యల్లో నిజం లేదని అవన్నీ తనపై బురద చల్లే ప్రయత్నంలో భాగమని షమి అంటున్నాడు.

108వ రోజుకు చేరిన జగన్ పాదయాత్ర



ప్రకాశం:
జగన్ చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర ప్రకాశం జిల్లా చీరాల నియోజకవర్గంలో కొనసాగుతుంది. శనివారం ఉదయం వేటపాలెం శివారు నుంచి జగన్ 108వ రోజు పాదయాత్రను ప్రారంభించారు. అక్కడ నుంచి అంబేద్కర్ నగర్, దేశాయిపేట, జండ్రపేటకు చేరుకుంటుంది. మధ్యాహ్నం 12 గంటలకు ఆయన భోజన విరామం తీసుకుంటారు.అనంతరం మధ్యాహ్నం 2.45 గంటలకు పాదయాత్ర ప్రారంభమవుతుంది. రామక అష్టాపురం మీదుగా చీరాల వరకు పాదయాత్ర కొనసాగుతుంది. చీరాల పట్టణంలో క్లాక్ టవర్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగం సభలో వైఎస్ జగన్ పాల్గొని ప్రసంగిస్తారు

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
ఆదివారం 11-3-2018

నాగార్జున.. వర్మ ట్రాప్‌లో పడిపోయాడా?

రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో అక్కినేని నాగార్జున సినిమా అనగానే ఆసక్తి కంటే ఆశ్చర్యమే ఎక్కువ కలిగింది జనాల్లో. గత పదేళ్లలో వర్మ ట్రాక్ రికార్డు చూసి నాగార్జున లాంటి హీరో అతడితో సినిమా చేయడానికి ముందుకు రావడం ఆశ్చర్యం కలిగించే విషయమే. చాలా మంది వారించినా నాగ్ ఈ సినిమా చేయడానికే మొగ్గు చూపినట్లుగా వార్తలొచ్చాయి. నాగ్ అంత బలంగా నమ్మాడంటే వర్మ కథలో ఏదో ప్రత్యేకత ఉండే ఉంటుందని కొందరు సమాధాన పడ్డారు. కానీ మెజారిటీ జనాల్లో 'ఆఫీసర్' సినిమాపై పెద్దగా అంచనాల్లేవు. ఐతే సినిమాకు హైప్ తేవడం కోసం ఈ చిత్ర బృందం రిలీజ్ చేస్తున్న ఆన్ లొకేషన్ పిక్స్ సినిమాకు ప్రతికూలంగానే మారుతున్నాయనే అభిప్రాయం జనాల్లో కలుగుతున్నాయి.

ఎంవిజిఆర్ ఆధ్వర్యంలో మిలతి-2కె18



విజయనగరం : ఎంవిజిఆర్ ఎంబిఎ విభాగం ఆధ్వర్యంలో శని వారం నేషనల్ ఈవెంట్ మిలతి- 2కె18ను నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వివిధ కళాశాలలకు చెం దిన 150 మంది విద్యార్థులు పాల్గొ న్నారు. ఇందులో వివిధ రకాల మార్కె టింగ్, హెచ్ఆర్ ఫైనాన్స్, ఎంటర్ ప్రెన్యూర్‌షిప్, కల్చరల్‌లలో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా విశాఖపట్నం బ్రాండిక్స్ ఇండియా సిఇఓ దొరస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థికి ఉండాల్సిన ముఖ్య మైన లక్షణాలు, జీవితంలో ఉన్నత శిఖరాలు ఎలా అధిరోహించగలరో తెలియజేశారు. సాయంత్రం ముగింపుసభలో మాన్సాస్ కరస్పాండెంట్ డా.డి. ఆర్.కె.రాజు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మేనేజ్‌మెంట్ విద్యార్థులకు గల వివిధ ఉద్యోగావకాశాలు వాటికోసం వారు ఏవిధంగా వృత్తిపరమైన విషయాలు అభివృద్ధి చేసుకోవాలో వివరించారు. ప్రిన్సిపల్ డా.కె.వి.ఎల్. రాజు మాట్లాడుతూ విద్యార్థులు వారి యొక్క లక్ష్యాలను సాధించే విషయంలో ఎలాంటి ధృక్పదం కలిగి ఉండాలో, ఎలాంటి మానసిక దృడత్వం ఉండాలో చెప్పారు. ఎంబిఎ విభాగాధిపతి డా.కె.ఎస్.ఎస్. రామరాజు పాల్గొని మాట్లాడారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఆ తర్వాత ఎంవిజిఆర్ ఎంబిఎ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

పోర్టు అభివృద్ధిలో సీఐఎస్ఎఫ్ పాత్ర కీలకం

పోర్టు చైర్మన్ కృష్ణబాబు - ఘనంగా సీఐఎస్ఎఫ్ 49వ రైజింగ్ డే వేడుకలు





విశాఖపట్నం, న్యూస్‌లీడర్: పోర్టు అభివృద్ధిలో సీఐఎస్ఎఫ్ పాత్ర కీలకమైనదని విశాఖ పోర్టు చైర్మన్ కృష్ణబాబు పేర్కొన్నారు. సీఐఎస్ఎఫ్ 49వ రైజింగ్‌డే శనివారం విశాఖలోని సీఐఎస్ఎఫ్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పోర్టు చైర్మన్ కృష్ణబాబు ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. రైజింగ్ డేను పురస్క రించుకుని వారం రోజుల నుంచి పలు కార్యక్ర మాలను సీఐఎస్ఎఫ్ నిర్వహించింది. ఇందులో గెలు పొందిన విజేతలకు విధి నిర్వహణలో ప్రతిభ చూపిన సిబ్బందికి బహుమ తులు అందజేశారు. ఈ సందర్భంగా పోర్టు చైర్మన్ కృష్ణబాబు మాట్లాడుతూ సీఐఎస్ఎఫ్ సేవలను కొనియాడారు. పోర్టుకు వచ్చే వారు మొదటిగా కలిసేది సీఐఎస్ఎఫ్ వారినేనని వారు ప్రవర్తించే తీరును బట్టి వచ్చే వారు తమ కార్యకలాపాలను సజావుగా చేసుకునే వీలు ఉంటుందని చైర్మన్ అన్నారు. దేశానికి వెన్నెముకగా నిలుస్తున్న పరిశ్రమలను అనుక్షణం కంటికి రెప్పలా కాపాడే బాధ్యతను సీఐఎస్ఎఫ్ సిబ్బంది కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారన్నారు. చాలా ప్రైవేటు పరిశ్రమలు సీఐఎస్ఎఫ్‌ను తమ కన్సల్టేంట్‌లుగా కొనసాగిస్తున్న విషయాన్ని చైర్మన్ గుర్తు చేశారు. పోర్టు చైర్మన్ కృష్ణబాబు ఎదుట సీఐఎస్ఎఫ్ సిబ్బంది పరేడ్ నిర్వహిం చారు. ఆనంతరం సిబ్బంది గౌరవవందనాన్ని చైర్మన్ స్వీకరించారు.

ఈ సందర్భంగా సీఐఎస్ఎఫ్ సిబ్బంది చేసిన సాహస కృత్యాలు అలరించాయి. సీఐఎస్ఎఫ్ ఉన్నతాధికారులు విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మెగా వాక్ అదరహో...

స్వచ్ఛసర్వేక్షన్ సక్సెస్
సిటిజన్స్ ఫీడ్ బ్యాక్‌లో మనమే ఫస్ట్
1.60 లక్షల మంది భాగస్వామ్యం
అంబాసిడర్ల కృషి అభినందనీయం
కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: స్వచ్ఛ సర్వే క్షణ్‌లో మహావిశాఖనగర పాలక సంస్థ తాము నిర్దేశించుకున్న లక్ష్యానికి చేరుకుంటోంది. శని వారంతో ముగిసిన సర్వేలో ప్రజాభాగస్వామ్యా న్ని పెద్ద ఎత్తున పెంచి రికార్డు స్థాయిలో 1.60 లక్షల మంది భాగస్వామ్యంతో సిటిజన్స్ ఫీడ్ బ్యాక్‌లో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈమేరకు హర్షం వ్యక్తం చేస్తూ స్వచ్ఛభారత్ అంబాసిడర్లు బీచ్ రోడ్‌లో శనివారం ఉదయం మెగా వాక్‌ను నిర్వహించారు. ఈకార్యక్రమానికి జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ్‌తో పాటు, పలువురు జీవీఎంసీ తదితర శాఖలకు చెందిన అధికారు లు,నగరానికి చెందిన పలువురు ప్రముఖులు, విద్యార్థులు,నివాసిత, అపార్ట్‌మెంట్ అసోసియే షన్‌లు పెద్ద ఎత్తున పాల్గొని మెగా వాక్‌ను విజయవంతం చేశారు. అంబాసిడర్ల అసోసి యేషన్ కన్వీనర్ ఆచార్య వి.బాలమో హన్‌దాస్, అంబాసిడర్లు వి.వి.రమణమూర్తి, డాక్టర్ షిరీన్ రెహమాన్,శర్మ, పి.ఎల్.కె.మూర్తి, జి.జె.వల్స రాజ్, డాక్టర్ జి.ఎస్.ఎన్.రాజు, సిఎంఓహెచ్ డాక్టర్ ఎ.హేమంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని జీవీఎంసీ కమిషనర్ హరినారా యణన్ జెండా ఊపి వాక్‌ను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం బీచ్‌రోడ్డులోని కాళీమాత ఆలయం నుంచి వైఎంసీఏ వరకు ఉత్సాహంగా,ఉల్లాసంగా ర్యాలీ సాగింది. ఈ సం దర్భంగా కమిషనర్ హరినారా యణన్ మాట్లాడుతూ అందరి సహకారంతో స్వచ్ఛ సర్వే క్షణ్‌లో జీవీఎంసీ ఆశించిన ఫలితాలను సాధిస్తోందన్నా రు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2018 లో జీవీ ఎంసీ పరిధిలోని సిటిజెన్స్ పాల్గొని ఫీడ్ బ్యాక్‌లో ప్రథ మ స్థానంలో వుండడమే ఇందుకు తార్కాణ మన్నారు. ఈ సందర్భంగా అంబాసి డర్లు చేసిన కృషిని కొనియా డారు. ఒక్క ఫీడ్ బ్యాక్‌లోనే కాకుండా అందరు స్వచ్ఛ అంబాసిడర్స్, అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యం, ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశుద్ధ్య కార్మికుల శ్రమతో రోజువారి పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వ హణలో ముందంజలో ఉన్నామని కమిషనర్ పేర్కొ న్నారు. 2017లో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మూడవ స్థానం పొందామని, 2018 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అన్ని నిబంధనలు, కార్యక్రమాల అమలుతో ప్రథమస్థానం వైపు పురోగమిస్తున్నట్లు అభిప్రా యపడ్డారు. అంబాసిడర్లు క్షేత్రస్థాయిలో ప్రజ ల్లో చైతన్యం తీసుకురా వడం మూలంగానే సర్వేలో ప్రజా స్పందన పెరిగిందన్నారు. అంత కుముందు స్వచ్ఛ అంబాసిడర్ల అసోసియేషన్ కన్వీనర్ ఆచార్య వి.బాలమో హన్‌దాస్ కార్యక్ర మానికి స్వాగతం పలుకుతూ జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, ప్రజారోగ్య అధికారులు, సిబ్బంది నగరాన్ని స్వచ్ఛ నగరంగాతీర్చిదిద్దడానికి నిర్వహిస్తున్న కార్యక్రమాలు, సిటిజన్ ఫీడ్‌బ్యాక్ వివరాలను తెలియచేశారు. ఈనెల 10 వ తేదీ శనివారం అర్ధరాత్రితో సిటిజన్ ఫీడ్ బ్యాక్ ముగుస్తుందని ఈ సందర్భంగా విశాఖవాసులకు, జీవీఎంసీకి స్వచ్ఛ సర్వేక్షన్ 2018ను విజయవంతం చేసినందుకు అభినందించడానికి " మెగా వాక్" ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్‌ను అంబాసిడర్లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీజోనల్ కమిషనర్లు పి.నల్లనయ్య, బి. చిట్టిబాబు, ఎఎంఓహెచ్‌లు డాక్టర్ సుధాకర్, డాక్టర్ లక్ష్మితులసి,ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వెలగపూడి ఉమామహే శ్వరరావు, నూతనంగా స్వచ్ఛ అంబాసిడర్‌గా నియామకమైన టి.ఎస్.ఆర్.ప్రసాద్, ఆదారి కిశోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .









మహేష్ సినిమాపై రూమర్లకు చెక్

'భరత్ అనే నేను' తర్వాత మహేష్ బాబు.. వంశీ పైడిపల్లి దర్శకత్వంలో నటించబోతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం ఏప్రిల్లో సెట్స్ మీదికి వెళ్లబోతోంది. ఈ సినిమా గురించి ఈ మధ్య ఆసక్తికర రూమర్లు హల్ చల్ చేశాయి. న్యూజిలాండ్లో ప్రసారమయ్యే ఓ క్రైమ్ టీవీ సిరీస్ స్ఫూర్తితో ఈ కథను అల్లుకున్నారని.. ఒరిజినల్ రైటర్ కు క్రెడిట్ కూడా ఇస్తూ అధికారికంగా హక్కులు తీసుకుని ఈ చిత్రాన్ని తీర్చిదిద్దనున్నారని గట్టిగా ప్రచారం జరిగింది. నిప్పు లేనిదే పొగ రాదు కదా అన్నట్లుగా.. ఇందులో వాస్తవం ఉండి ఉంటుందనే అంతా అనుకున్నారు. ఐతే ఈ విషయంలో చిత్ర దర్శకుడు వంశీ పైడిపల్లి క్లారిటీ ఇచ్చేశాడు.



తమ సినిమా గురించి జరుగుతున్న ప్రచారమంతాఅబద్ధమని అన్నాడు. ట్విటర్లో ఒక వ్యక్తి ఈ సినిమాకు న్యూజిలాండ్ క్రైమ్ సిరీస్ స్ఫూర్తి కదా అని వంశీని ట్యాగ్ చేసి అడిగాడు. దీనికి వంశీ బదులిస్తూ.. తమ సినిమాకు ఏ క్రైమ్ సిరీస్ కానీ.. ఇంకే సినిమా కానీ స్ఫూర్తి కాదని తేల్చి చెప్పాడు. తన సొంత కథతోనే ఈ సినిమా తెరకెక్కబోతోందని వంశీ చెప్పకనే చెప్పాడు. సొంత కథ కానపుడు దాదాపు రెండేళ్లుగా ఈ సినిమాపై పని చేయాల్సిన అవసరం వంశీకి ఉండదనే చెప్పాలి. తన డబ్బులతో.. తన కాంపౌండ్లో ఈ స్క్రిప్టు తయారైందని.. వేరే నిర్మాతలతో ఈ సినిమా చేయడం ఏం న్యాయమని అడుగుతూ పొట్లూరి వరప్రసాద్ వంశీ పైడిపల్లిపై కోర్టుకు కూడా ఎక్కిన సంగతి తెలిసిందే.

తొలి ప్రేమ డైరెక్టర్ తో సిసింద్రీ

అక్కినేని రెండవ వారసుడిగా అఖిల్ మనం ముందుకు వచ్చాడు. ఎన్నో ఆశలతో 'అఖిల్: ది పవర్ ఆఫ్ జువా' అంటూ అరంగేట్రం చేశాడు కానీ ఆ సినమా అట్టర్ ఫ్లాప్ అయ్యింది. రెండేళ్ల బ్రేక్ తర్వాత మళ్ళీ రీ-లాంచ్ అయిన మన సిసింద్రీ 'హలో' అంటూ పలకరించాడు. ప్రమోషన్లు ఒక రేంజ్ లో చేశారు.. సినిమా కూడా మంచి టాకే తెచ్చుకుంది కానీ కలెక్షన్ల పరంగా వచ్చింది ఏమి లేదు. మరి అఖిల్ ఇప్పుడు ఎం చేస్తున్నాడు.

రెండో సినిమాకి కూడా బాగా జాగ్రత్తలు చేపట్టినా సినిమా ఫ్లాప్ అయ్యేసరికి తండ్రి నాగార్జున ఈసారి ఎట్టి పరిస్థితుల్లో కొడుక్కి హిట్ అందించాల్సిందే అని డిసైడ్ అయిపోయాడు. అందుకే మళ్ళీ ఒక స్టార్ డైరెక్టర్ కి ఈ బాధ్యత అప్పగిద్దాం అనుకున్నాడు. కానీ కొరటాల శివ తో సహా అందరూ వేరే కమిట్మెంట్లతో బిజీగా ఉన్నారు. అందుకే తొలి ప్రేమ తీసిన వెంకీ అట్లూరి కి ఈ ఛాన్స్ ఇచ్చినట్టు అంతకు ముందు టాక్ వచ్చింది. ఇప్పుడు అది దాదాపు కంఫర్మ్ అయిపోయింది. బాగా ఆలోచించి తొలి ప్రేమ తీసిన విధానం బాగా నచ్చేసి నాగ్ అఖిల్ ను వెంకీ అట్లూరి తో సినిమా చేయిద్దాం అని ఫిక్స్ అయ్యాడు.



కొత్త డైరెక్టర్ అయినప్పటికీ తొలి ప్రేమ సినిమాతో ఇండస్ట్రీ మొత్తానికి తానేంటో నిరూపించేసుకున్నాడు. ఇది ఇతని రెండో సినిమా కాగా అఖిల్ కు మూడో సినిమా. ఒకరకంగా ఇద్దరూ కెరీర్ లో మొదట్లోనే ఉన్నారు. మరి వీరిద్దరూ కలిసి హిట్ అందుకోగలరు అంటారా? చూద్దాం.

వైఎస్ బయోపిక్ పై క్లారిటీ

తెలుగులో బయోపిక్స్ చాలా చాలా తక్కువ. గతంలో కొన్ని బయో పిక్స్ తీసినా అవి నామమాత్రంగా లాగించేసినవే. పేరున్న ఫిలిం మేకర్స్.. అథెంటిక్ బయోపిక్స్ తీసిన దాఖలాలు మన దగ్గర అరుదు. ఐతే ప్రస్తుతం తెలుగులో ఇద్దరు రాజకీయ ఉద్దండుల జీవిత కథలు వెండితెరకు ఎక్కుతు న్నాయి. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రులు ఎన్టీఆర్.. వైఎస్ రాజశేఖర్ రెడ్డిల బయోపిక్స్ కోసం జోరుగా సన్నాహాలు జరు గుతు న్నాయి. ఎన్టీఆర్ బయోపిక్ ను తేజ రూపొందించ నుండగా.. వైఎస్ బయోపిక్ ను 'ఆనందో బ్రహ్మ' ఫేమ్ మహి వి.రాఘవ్ తీయబోతు న్నాడు.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 EMAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖ రూరల్
విశాఖపట్నం
ఆదివారం 11-3-2018

పాఠశాల స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

రావికమతం, న్యూస్‌లీడర్:
జెడ్.కొత్తపట్నం ఉన్నత పాఠశాల స్థల ఆక్రమణపై హెచ్ఎం ప్రసన్న తహసీల్దార్ సిద్ధయ్యకు, గ్రామ సర్పంచ్‌కి ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన గాలి మల్లిబాబు పాఠశాల స్థలాన్ని ఆక్రమించి ఇంటి పనులు చేపడుతున్నారని చెప్పారు. అడిగినా పట్టించుకోవడం లేదన్నారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ సిద్ధయ్య తక్షణమే అక్రమ కట్టడాలను నిలిపివేయించాలని వీఆర్ఓను ఆదేశించారు.

నత్తనడకన ఆసుపత్రి అభివృద్ధి పనులు


అభివృద్ధి పనులు చేస్తున్న దృశ్యం

మాడుగుల, న్యూస్‌లీడర్:
మాడుగుల ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతుండడంతో వివిధ సమస్యలతో వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రిలో మూడు వార్డులుండగా రెండు వార్డులలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఒక వార్డు మాత్రమే వాడుకలో ఉన్న కారణంగా తీవ్ర ఇబ్బందిపడే పరిస్థితి ఏర్పడింది. ప్రతీ రోజు ఆసుపత్రికి వంద నుంచి 150 మంది వరకు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు వస్తుంటారు. గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక గది ఏర్పాటు చేయాల్సి ఉండగా పనులు జరుగుతున్న కారణంగా వారికి అసౌకర్యం కలుగుతుందని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై కాంట్రాక్టర్‌ను వివరణ కోరగా అభివృద్ధి పనులు చురుకుగానే సాగుతున్నాయని, ప్రస్తుతం ఫ్లోరింగు పనులు వలన ఆలస్యం అవుతుందని, ఈ నెల ఆఖరికి పని పూర్తి అవుతుందని చెప్పారు. ఈ పరిస్థితి గమనించి వైద్య ఉన్నత అధికారులు వెంటనే స్పందించి పనులు తొందరగా అయ్యే విధంగా చూడాలని ఆసుపత్రికి వచ్చేవారు కోరుతున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో చిరంజీల కొరత...

కేజేపురం ప్రభుత్వ ఆసుపత్రిలో నెల రోజుల నుంచి చిరంజీల కొరత ఏర్పడడంతో బయట కొనుగోలు చేసే పరిస్థితి ఏర్పడిందని ఆసుపత్రి వచ్చేవారు శనివారం ఉదయం విలేకరులకు తెలిపారు. ఈ విషయంపై వైద్య సిబ్బందిని అడిగితే నెల రోజులుగా చిరంజీలు లేవని, పది రోజుల్లో చిరంజీలు వచ్చే అవకాశం ఉందని సిబ్బంది తెలిపారు. ఏది ఏమైనా ప్రభుత్వ ఆసుపత్రిలో చిరంజీలు లేకపోవడంపై కేజేపురం గ్రామస్తులు, చుట్టు ప్రక్కల గ్రామాలవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైద్య అధికారులు స్పందించి వెంటనే చిరంజీలు వచ్చే ఏర్పాట్లు చేయాలని రోగులు కోరుతున్నారు.



కేజేపురం పీహెచ్‌సీ

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

రావికమతం, న్యూస్‌లీడర్:
మండలంలోని మర్రివలస, చినపాచిల తదితర గ్రామాల్లో చిన్న పిల్లలు చదువుకునే పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లతో విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉంది. ఇటీవల చినపాచిలలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆనుకొని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర విద్యుత్ సాంకేతిక లోపాన్ని సరి చేస్తూ విద్యుత్‌ఘాతానికి గురై పంచాయతీ విద్యుత్ సహాయకుడు సూరిబాబు తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. దీంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో మరింత ఆందోళన మొదలైంది. మర్రివలస ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో తరగతి గది భవనాన్ని ఆనుకొని చినపాచిల అంగన్వాడీ కేంద్రం ఆవరణలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. వీటి వల్ల అక్కడ చదివే విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉంది. మర్రివలసలో దీని చుట్టూనే ఖాళీ స్థలంలో విద్యార్థుల ఆటలు ఆడుకుంటున్నారు. అనుకోని విధంగా విద్యార్థులు ట్రాన్స్‌ఫార్మర్ వైపు వెళ్లినా దానికి తగిలినా జరగరానిది ఏమైనా జరిగితే పరిస్థితి ఏంటని, తమ పిల్లల ప్రాణాలకు భద్రత లేనట్టేనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాల, అంగన్వాడీ కేంద్రం ఆవరణలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ని తొలగించాలని పలుమార్లు ఆ శాఖ అధికారులను కోరినప్పటికీ పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా స్పందించి వాటిని అక్కడ నుంచి మార్చాలని కోరుతున్నారు.


చినపాచిల అంగన్వాడీ కేంద్రం ఆవరణలో
మర్రివలసలో ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో విద్యార్థుల ఆటలు

ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా వీవీ రమణ



మాకవరపాలెం, న్యూస్‌లీడర్:
మాకవరపాలెం మండల ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా వీవీ రమణ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడ కొంత కాలంగా భూమి ఆన్‌లైన్ నమోదు కాక పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని, అలాగే విద్యార్థులకు కుల, నివాస ధృవపత్రం కూడా ఇస్తామని, మండలంలో అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా చూస్తామని తహశీల్దార్ అన్నారు.

12 నుంచి లేటరైట్ లారీలను అడ్డుకుంటాం


నాతవరం, న్యూస్‌లీడర్:
డిఎంఎఫ్ నిధులు చెల్లించిన తర్వాత మైన్స్ తవ్వకాలు జరపాలని కోరినప్పటికీ చేసినప్పటికీ ఇప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో ఈ నెల 12 నుంచి నాతవరం మండల కేంద్రంలో లేటరైట్ లారీలను అడ్డగిస్తామని నర్సీపట్నం నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ పెట్ల ఉమాశంకరగణేష్ అన్నారు. సరుగుడు గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డులో సుమారుగా 20 టన్నుల పైగా బరువుతో వాహనాలను వెళు తున్నాయన్నారు. నాతవరం మండలం సరుగుడు పంచాయతీలో గత కొంత కాలంగా మైనింగ్ తవ్వకాలు జరుగుతున్నాయన్నారు. మైనింగ్ తవ్వకాలు జరిపే ముందు ఒక టన్నుకు రూ.43 చొప్పున డిఎంఎఫ్‌ను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉందన్నారు. అయితే ఇప్పటికి సుమారుగా 5లక్షల మైన్స్ తరలించుకుపోయారన్నారు. అంటే సుమారు 2కోట్ల 15లక్షల రూపాయలు ప్రభుత్వానికి చెల్లించి ఉన్నట్లయితే అందులో సరుగుడు గ్రామ పంచాయతీకు 50శాతం అనగా సుమారు రూ.కోటికి పైగా ప్రభుత్వం ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ ఒక్క రూపాయి కూడా సరుగుడు పంచాయతీకి రాలేదన్నారు. ఇప్పటికే ఎన్నో సార్లు నర్సీపట్నం ఆర్డీవోకు విన్నవించుకున్న పట్టించుకోలేదన్నారు. కొత్తగా లేటరైట్ తవ్వుకోవడానికి జె.రామకృష్ణ అనే వ్యక్తి దరఖాస్తు చేయడంతో వెంటనే ఆర్డీవో వచ్చి స్థలాన్ని పరిశీలించడం శోచనీయమన్నారు. తరచూ గ్రామంలోని లారీలు వెళ్లడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దుమ్ముధూళితో అవస్థలు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా పై సమస్యలను పరిష్కరించకపోతే సోమవారం నుంచి లారీలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు, పైల పోతురాజు, మండల వైసిపి అధ్యక్షులు శెట్టి సూకరాజు, సరుగుడు సర్పంచ్ సాగిన లక్ష్మణమూర్తి, గిరిమిత్ర సంస్థ అధ్యక్షులు బండి గంగరాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.


గ్రామస్థులతో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

నిరుపేద ముస్లింలకు రూ.లక్ష ఆర్థిక సాయం

మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, న్యూస్‌లీడర్:



నిరుపేద ముస్లింలకు ఆర్థిక స్వావలంబన కలిగించేందుకు కుటుంబానికి లక్ష రూపాయలు పూర్తి సబ్సిడితో ప్రభుత్వం మంజూరు చేస్తుందని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒంటరిగా జీవిస్తున్న స్త్రీలకు పింఛనును మంజూరు చేస్తారని, హిజ్రాలకు కూడా పింఛను ఇవ్వనున్నట్లు వెల్లడించారు. దాసరి, జంగమ, గంగిరెద్దువారు, బుడబుక్కల మొదలైన 32 రకాల కులాల వారికి ఆర్థిక భరోసా కలిగించేందుకు పూర్తి సబ్సిడితో లోన్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. పేద ముస్లిం కుటుంబాలు, ఒంటరి మహిళలు, హిజ్రాలు, పైన తెలిపిన కులాలవారు నియోజకవర్గ పరిధిలోని మండలాలలో నివసిస్తున్న వారిని గుర్తించాలని నాయకులకు, సభ్యులకు ఆదేశాలిచ్చారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. నాలుగు మండలాల యువకులకు మంత్రి వాలీబాల్ కిట్‌లను అందజేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, జెడ్పిటిసీ కె.సత్యనారాయణ, ఎంపిటిసి శింగంపల్లి సన్యాసిదేవుడు, మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, మార్కెటింగ్ కమిటీ మాజీ ఛైర్మన్ పోతల అప్పలనాయుడు, లాలం శ్రీరంగస్వామి విజయకుమార్, చినరమణ తదితరులు పాల్గొన్నారు.


సిండికేట్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి శ్రీనూకాంబిక అమ్మవారి మాలధారణ భక్తులు ఘనంగా అంబలం పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి బుద్ధ నాగజగదీశ్వరరావును అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కర్రి మల్లేశ్వరరావు, బొడ్డేడ మురళీ, తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.
-న్యూస్‌లీడర్, అనకాపల్లి టౌన్.

వినియోగదారుల హక్కుల రక్షణకు చేయూతనివ్వాలి

- సలహా కమిటీలను తక్షణం నియమించాలి
- కలెక్టర్, జేసీలకు వినియోగదారుల సంఘాల వినతి

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
వినియోగదారుల హక్కుల రక్షణ, ఉద్యమం బలోపేతానికి చేయూతనివ్వాలి ... ఆహార భద్రత చట్టం అమలులో భాగంగా విజిలెన్స్, ధరల నియంత్రణ కమిటీలు, వినియోగదారుల పరిరక్షణ మండలి సభ్యుల నియామకాలను తక్షణం చేయాలంటూ జిల్లాలోని వినియోగదారుల సంఘాలన్నీ కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ జె.సృజనలను కోరాయి. ఈ మేరకు జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ, ఫెడరేషన్ ఆఫ్ డిస్ట్రిక్ట్ కన్స్యూమర్స్ ఆర్గనైజేషన్స్ అధ్యక్షుడు డాక్టర్ పి.రామారావుల ఆధ్వర్యంలో వినియోగదారుల వ్యవహారాలకు సంబంధించిన పలు అంశాలపై వినియోగదదారుల సంఘాల సభ్యుల బృందం కలసి వారికి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో అయిదు మోడల్ స్కూల్స్‌లో కన్స్యూమర్ క్లబ్‌ల ఏర్పాటు కోసం నిధులు మంజూరై 3 నెలలు గడచినా జిల్లా విద్యా శాఖ నిర్లక్ష్యం కారణంగా నేటికీ వినియోగించలేదని వారు ఆరోపించారు. మూతబడిన విశాఖపట్నం, నర్సీపట్నం వినియోగదారుల సమాచార కేంద్రం (డీసీఐసీ) పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. సాంకేతిక సదుపాయం కల్పనలో భాగంగా ఈ కేంద్రాలకు ప్రభుత్వం మంజూరు చేసిన కంప్యూటర్లు, ప్రింటర్లు జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో మూలన పడిఉన్నాయన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వినియోగదారుల హక్కుల రక్షణ, అవగాహన కల్పించు ధ్యేయంతో మండలాలలో మండల వినియోగదారుల సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయాలని, నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ ప్రాజెక్ట్ గురించి విస్తృత ప్రచారం చేయాలని అందులో భాగంగా వినియోగదారుల హక్కుల రక్షణకు సంబంధించి హోర్డింగ్‌లు ఏర్పాటు, సినీ థియేటర్లలో స్లైడ్స్ ప్రదర్శన, వాల్ పెయింటింగ్స్ వ్రాయించాలని, వినియోగదారుల సంఘాల సహకారంతో వినియోగదారుల హక్కుల రక్షణ, ఆహార భద్రత చట్టాలపై అవగాహన కల్పించడం కోసం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను సద్వినియోగం చేయాలని, వినియోగదారుల క్లబ్‌లను పటిష్ఠం చేయాలని, వినియోగదారుల సంఘాలతో సమీక్ష చేయాలని వినియోగదారుల సంఘాల సభ్యులు అందజేసిన వినతిపత్రంలో కోరారు. ఈ బృందంలో వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పి.కె.లింగేశ్వరావు, బోగి నరసింహమూర్తి (విశాఖపట్నం), వి.ధర్మయ్య (అరుకువేలీ), కొర్రా సీతారాం (డుంబ్రిగుడ), కె.సూర్యనారాయణ (రావికమతం), ఎం.ఆనందరావు (భీమిలి), కె.విలియమ్స్ (పాడేరు), బి.జగ్గఅప్పారావు (మునగపాక), కె.చంద్రరావు (చోడవరం), పి.చిట్టిబాబు (చింతపల్లి), ఇంకా జిల్లా నలుమూలల నుంచి వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


కలెక్టర్, జేసీలకు వినతిపత్రం అందజేస్తున్న వినియోగదారుల సంఘాల ప్రతినిధులు

భక్తి శ్రద్ధలతో చందనం ఊరేగింపు



చందనాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
కశింకోట మండలం బయ్యవరంలో గల 66వ ఉరుసు చందనోత్సవంలో భాగంగా కొత్తూరు పంచాయతీ ఇస్లాంపేట నుంచి చందనాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. శుక్రవారం రాత్రి ఇస్లాంపేట నుంచి ర్యాలీగా బయలుదేరి వెళ్లి పట్టణంలో నెహ్రూచౌక్ జంక్షన్ నుంచి రింగురోడ్డు మీదుగా హజరత్ అన్సర్ మద్ని జెలియా దర్గాకు ఊరేగింపుతో ఎంతో భక్తి శ్రద్ధలతో ముస్లిం పెద్దలందరూ చందనాన్ని తీసుకెళ్లి దర్గాకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఈసీఎస్ విశ్రాంత ఎండీ దావుద్ అలీ, ఇబ్రహీం, సర్దార్, ఆలీ పాల్గొన్నారు.

బెల్ట్‌షాపు నిర్వాహకుడు అరెస్టు

మాడుగుల, న్యూస్‌లీడర్:
మాడుగుల గ్రామంలో లైసెన్సు లేకుండా అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్న జి.కొండలరావు అనే వ్యక్తిని శనివారం అరెస్టు చేసి 18 బాటిళ్ల మద్యాన్ని పట్టుకున్నామని మాడుగుల ఎస్ఐ రాజాన ధనుంజయ్ తెలిపారు. అక్రమంగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తే వారిపై కఠిన తీసుకుంటామని ఆయన తెలిపారు.

మెట్టుమర్రిరోడ్డుకు మహర్దశ


రోడ్డు నిర్మాణం జరిగినట్లు దృశ్యం

నాతవరం, న్యూస్‌లీడర్:
బ్రిటిష్ కాలం నాటి మెట్టుమర్రి రోడ్డుకు మహర్దశ పట్టింది. నాతవరం వాసులు శరభవరం వరకూ కాలినడకన వెళ్లి అక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు ఈ మార్గాన వెళ్లేవారు. తర్వాత కాలంలో ఈ రోడ్డును కొంత వరకూ బాగు చేసి వదిలేశారు. తాజాగా మంత్రి అయ్యన్నపాత్రుడు ఈ రోడ్డు నిర్మాణంపై దృష్టిసారించి పంచాయతీరాజ్‌శాఖ ద్వారా రూ.185 లక్షలు మంజూరు చేయించారు. గత ఏడాది మార్చిలో రోడ్డు నిర్మాణం ప్రారంభించి తాజాగా పూర్తి చేశారు. తుని రోడ్డుకు వెళ్లేందుకు అత్యంత దగ్గర మార్గం ఇది. నాతవరం నుంచి కేవలం ఆరు కిలో మీటర్ల శరభవరం వద్ద ప్రధాన రోడ్డు సౌకర్యం నుంచి అందుబాటులోకి తెచ్చారు. ప్రస్తుతం ద్విచక్ర వాహనాలు మాత్రమే వెళ్లేందుకు అనుమతిస్తున్నారు. ఈ రోడ్డు మార్గంలో రెండు చోట్ల కల్వర్టుల నిర్మాణం జరగడంతో నాలుగురోజుల తర్వాత భారీ వాహనాలు కూడా తిరగొచ్చని ఏఈ సత్యనారాయణ తెలిపారు.

వేలంపాటతో పెరిగిన జీవీఎంసీ ఆదాయం

కమిషనర్ సుభానీ


మాట్లాడుతున్న సుభానీ

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
పట్టణంలో గాంధీ కూరగాయల మార్కెట్ అభివృద్ధితో పాటు ఆశీలు ద్వారా జీవీఎంసీకి వచ్చే ఆదాయం కూడా పెరిగిందని జీవీఎంసీ జోనల్ కమిషనర్ షేక్ సుభానీ అన్నారు. జీవీఎంసీ కార్యాలయంలో గాంధీ హోల్‌సేల్, రిటైల్ మార్కెట్‌కు జరిగిన వేలం పాటను గవరపాలెంకు చెందిన పీఆర్‌పీ సత్యనారాయణ 46లక్షల రూపాయలకు దక్కించుకున్నారన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ సుభానీ మాట్లాడుతూ 2015 - 16 సంవత్సరాల్లో 35లక్షల 40వేలు, 2016 - 17 సంవత్సరంలో 35లక్షల 60వేలు, 2017 -18 సంవత్సరంలో 40లక్షల 41వేలు, 2018-19 సంవత్సరంలో 46లక్షల రూపాయలు ఆదాయం వచ్చిందన్నారు. తాను చేపట్టిన తరువాత హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు సుమారుగా 15లక్షల రూపాయల ఆదాయాన్ని పెంచడం జరిగిందన్నారు. అంతే కాకుండా హోల్‌సేల్ వర్తకులు, చిల్లర వర్తకులు, కొనుగోలుదార్ల సౌకర్యార్థం కాయకూరల మార్కెట్‌ను ఒకటి కోటి ఐదు లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అదే విధంగా చిల్లర వర్తకులకు షెడ్లను నిర్మించడం జరిగిందన్నారు. చిల్లర వర్తకుల సౌకర్యార్థం షెడ్ల కింద అరుగులు, మార్కెట్ నాలుగు వైపుల గేట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మార్కెట్‌లో చెత్తా చెదారాలను ఎక్కడిబడితే అక్కడ వేయకుండా స్వచ్ఛ మిషన్‌లో భాగంగా పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరిచామని సుభానీ అన్నారు. చేపలు, మాంసం మార్కెట్, భీశెట్టి కళ్యాణ మండపం, గవరపాలెం గర్ల్స్ హైస్కూలు వద్ద షాపు నంబరు 4కు, చెట్ల ఫలసాయంకు 12వ తేదీ సోమవారం వేలంపాట నిర్వహించబడునని సుభానీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ అప్పలరాజు, ఆర్ఐలు అప్పలనాయుడు, బంగారునాయుడు, దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

పైపులైన్‌కు మరమ్మత్తులు

గొలుగొండ, న్యూస్‌లీడర్:
రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి పైపులైన్‌లకు ముందస్తుగా అవసరమైన చోట ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది మరమ్మతులు చేపడుతున్నారు. మండలంలో చోద్యం, ఏఎల్‌పురం, కొత్తమల్లంపేట, అమ్మపేట గ్రామాల్లో మరమ్మత్తులు గురైన పైపులైన్లను బాగు చేయడం జరిగింది. మండలంలో ఏ గ్రామం లోనైనా తాగు నీటి వనరులకు మరమ్మతు ఏర్పడినట్లయితే తమ కు వెంటనే ఆయా గ్రామాల సర్పంచ్‌ల ద్వారా సమాచారం అందించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఇ శ్రీనివా స్ తెలిపారు. లింగంపేట తాగు నీటి పథకం ద్వారా 11 పంచాయతీలకు సరఫరా చేస్తున్న మంచినీటి పథకాలన్నింటికీ స్కాడా పథకం ద్వారా నియంత్రణ జరుగుతుందని, దీని వల్ల నిరంతర తాగునీటి సరఫరా జరుగుతుందని ఆయన తెలిపారు పైప్ లైన్ల మరమ్మత్తులను సిబ్బంది శ్రీనివాసు రాములు తెలిపారు.

కార్శి చెరకు తోటల పరిశీలన

రోలుగుంట, న్యూస్‌లీడర్: మండలంలో రోలుగుంటలో సాగు చేస్తున్న కార్శి చెరకు తోటలను అనకాపల్లి వ్యవసాయ పరిశోధన ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డా.ప్రదీప్‌కుమార్ పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ప్రస్తుత తరుణంలో కార్శితోటల్లో కొరడా తెగులు ఎక్కువగా వ్యాపిస్తుందని సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు. చెరకు నరికిన తర్వాత కొరడా తెగులు నివారణకు ప్రొపికొనజోల్ లీటరుకి 10మి.లి స్ప్రే చేస్తే నివారణ ఉంటుందన్నారు. అలాగే చెత్త కాల్చడం ద్వారా తేమ, కాండం తొలుచు పురుగు ఉధృతి తక్కువగా ఉంటుందన్నారు. కార్శి తర్వాత కలుపు నివారణకు ఎకరాకు 2కేజీల చొప్పున అట్రజిన్‌ను కట్ చేసిన తర్వాత స్ప్రే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఒ విజేత, ఏఇఒ చిరంజీవి, ఎంపిఒ శ్రావణి, కళ్యాణి పాల్గొన్నారు.

విశాలాంధ్ర బుక్ హౌస్ ప్రారంభం

నర్సీపట్నం, న్యూస్‌లీడర్:
విశాలాంధ్ర బుక్ హౌస్‌ను శనివారం నర్సీపట్నం టౌన్ ఎస్సై జి.అప్పన్న ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన పుస్తకశాలను పరిశీలించారు. ఆయన స్వయంగా ఆయన పుస్తకాలు కొనుగోలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం ఎంతో మంచి అలవాటు అన్నారు. అందరికి అవసరమైన విలువైన పుస్తకాలు ఇక్కడ లభ్యం అవుతున్నాయన్నారు. కావున అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బుక్‌హౌస్ సిబ్బంది పాల్గొన్నారు.


విశాలాంధ్ర బుక్ హౌస్‌ను ప్రారంభిస్తున్న ఎస్సై అప్పన్న

ఘనంగా ఉరుసు చందనోత్సవం



కశింకోట, న్యూస్‌లీడర్:
మండలంలోని బయ్యవరం హజరత్ అన్సర్ మద్ని జెలియా 66వ ఉరుసు చందనోత్సవం శనివారం తెల్లవారు నాలుగు గంటల నుంచి గుసుల్ షరీఫ్ చందనం పూయుట వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవానికి రాష్ట్రం నలుమూలల నుంచి, తెలంగాణా రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి తెల్లవారు వరకు జరిగే కవాలిని అలరించి గుసుల్ షరీఫ్ ఆశీర్వదం తీసుకుంటారు. ఇక్కడే ముస్లిం పేద విద్యార్థులు సుమారు 30 మంది వార్డెన్ ఖురాన్ క్లాస్‌లలో నలుగురు ప్రతిభావంతులయ్యారని హఫ్జి మహ్మద్ కమల్ మదీని చేతుల మీదుగా సర్టిఫికేట్లు ఇచ్చారు. విశాఖపట్నం అల్లిపురానికి చెందిన తన్వీర్ అహ్మద్, తునికి చెందిన మేరాజ్, భీమవరానికి చెందిన ఇఫ్తిఖార్ అహ్మద్, బెంగాల్‌కు చెందిన మునాజిర్ విద్యార్థులు ప్రతిభకనబరిచారు.